

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from, Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

30-4-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 88 పేజీలు: 16 వెల: 6.50


కెనడా ఎన్నికల్లో లిబరల్స్‌కే విజయం

5లో

అయోధ్యలో 42 అడుగుల ఎత్తయిన ధ్వజస్తంభం



మంగళవారం బ్యాంకర్ల సమావేశంలో వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు, మంత్రులు, బ్యాంకుల ఉన్నతాధికారులు

## రూ. 6.60 లక్షల కోట్లతో రుణ ప్రణాళిక

### ప్రాజెక్టులకు బ్యాంకర్లు అండగా నిలవాలి

### ఎంఎస్‌ఎంఇలకు చేయూత: సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఏప్రిల్ 29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంపద సృష్టి, పేదరిక నిర్మూలన లక్ష్యంగా పెద్దఎత్తున కార్యక్రమాలు వచ్చే నాలుగేళ్లలో చేపడుతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఓవైపు స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు అనుగుణంగా పనిచేస్తూనే మరోవైపు 2029 కల్లా పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులు, లక్ష్యాలపై ప్రధానంగా దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దీనికి బ్యాంకులు సంపూర్ణ మద్దతివ్వాలన్నారు. 2025-26లో నిర్దేశించుకున్న క్రెడిట్ ప్లాన్ లక్ష్యాలను అధిగమించేలా కృషి చేయాలన్నారు. మంగళవారం సచివాలయంలో జరిగిన 231వ స్టేట్ లెవెల్ బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి సూచించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఫలితాలపై బ్యాంకింగ్ అధికారులతో చర్చించిన ముఖ్యమంత్రి, 2025-26 లక్ష్యాలను నిర్దేశించారు. నూరు శాతం టార్గెట్లు అధిగమించి దక్షిణ భారతదేశంలోనే మేటిగా ఉన్నందుకు ముఖ్యమంత్రి బ్యాంకర్లను అభినందించారు. సమావేశంలో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ఏపీ యాన్యువల్ క్రెడిట్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ద్వాక్రా మహిళలు, కౌలు రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఎదుగుదలకు ప్రత్యేకంగా ఏం చేయగలం అనేది బ్యాంకర్లు ఆలోచించాలని చెప్పారు.

**ఆర్థిక మద్దతుకే ఎస్‌ఎల్‌బిసి సమావేశాలు**

ముఖ్యమంత్రిగా తాను ఎప్పుడున్నా తరచూ ఎస్‌ఎల్‌బిసి సమావేశాలు నిర్వహించడానికి ప్రధాన కారణమన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు బ్యాంకుల మద్దతు కూడగట్టేందుకేనని అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో సేవలు, పరిశ్రమల రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని... కానీ రాష్ట్ర విభజన తర్వాత ప్రాధాన్యతలు మారాయని... ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగ ఆధారిత రాష్ట్రం కావడం, దీనిపై ఎక్కువమంది ఆధారపడి జీవిస్తుండటంతో వ్యవసాయరంగానికి అండగా నిలిచామన్నారు. వ్యవసాయ అనుబంధరంగాలను సైతం బలోపేతం చేసేలా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.

**బ్యాంకుల సహకారంతోనే పురోగతి**

డిమాండ్‌కు తగ్గట్టుగా ఏ రంగం పురోగతి సాధించాలన్నా బ్యాంకుల మద్దతు తప్పనిసరి అని చెప్పారు. వివిధ రంగాల్లో భారీగా ప్రాజెక్టులు వస్తున్నాయని, వాటికి అవసరమైన ఆర్థిక మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇంటికో ఎంట్రప్రెన్యూర్ లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్‌ఎంఈలు, అలాగే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. 2029 కల్లా పేదరికం నిర్మూలించేలా జీరోపావర్టీపీ4 అమలు చేసి అసమానతలు తొలిగించేలా కృషి చేస్తున్నామని

>>2



## ఉగ్రవాదులను, పెంచిపోషించేవారిని అణిచివేస్తాం

### ఊహాకందని రీతిలో జవాబివాల్సిందే!

### భద్రతా కమిటీ సమావేశంలో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:** ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలించివేయాలన్నదే భారత్ సంకల్పమని ప్రధానిమోడీ స్పష్టంచేసారు. భారత సాయుధ దళాల సామర్థ్యంపై తమకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఉగ్రదాడిపై ప్రతిస్పందించే విషయంలో అనుసరించాల్సిన పద్ధతులు లక్ష్యాలు, సమయాన్ని నిర్ణయించే విషయంలో సైన్యానికి పూరినత స్వేఛ్ఛ ఉందన్నారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ సహా త్రివిధ దళాల అధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం సందర్భంగా ప్రధాని మోడీ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకు

>>2

## 'పోలవరం' పనుల్లో వేగం పెంచాలి

### మంత్రి నిమ్మల రామానాయుడు



**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** జూన్ 2025కి హంద్రీనీవా, పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. 2026 జూన్‌కి వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసేలా, చంద్రబాబు లక్ష్యాన్ని మనం అందుకోవాలి అని అన్నారు.. మంగళవారం అమరావతి సచివాలయంలో పోలవరం, వెలిగొండ, హంద్రీనీవా, పోలవరం ఎడమ కాలువ పనులపై ఆయా ప్రాజెక్టుల సిఇలు, ఎస్ఇలు, ఇఇలు మరియు ఏజెన్సీల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్‌ను మంత్రి నిమ్మల నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవలే హంద్రీనీవా, పోలవరం ఎడమ కాలువ పనులను ప్రత్యక్షంగా పరిశీలించనప్పుడు పనులు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా జరుగడంలేదని అన్నారు. సీజన్ మొదలయ్యే నాటికి హంద్రీనీవా ప్రధాన కాలువ మొదటి దశ పనులు పూర్తవ్వాలని అధికారులు, ఏజెన్సీలకు దిశా నిర్దేశం చేశారు. త్వరలోనే హంద్రీనీవా ప్రాజెక్టు పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు క్షేత్రస్థాయిలో పర్యటించి, పనులపై సమీక్ష చేస్తారని అందుకు తగ్గట్టుగా పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు.

పోలవరం ఎడమ కాలువ పనులైతే నత్తనడకన సాగుతున్నాయని, అనుకున్న సమయానికి పనులు పూర్తిచేసేలా, మెషినరీ, డంపర్లు, ఎక్స్‌కవేటర్లు, బ్యాచింగ్ ప్లాంట్లు, రోలర్లు ఏర్పాటు చేసుకోవాలని ఏజెన్సీలను ఆదేశించారు. ఇచ్చిన గడువు లోగా పనులు పూర్తికాకపోతే ఏజెన్సీలు, సంబందిత అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

పోలవరం ప్రాజెక్టును మే నెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు, ప్యానల్ ఆఫ్ ఎక్స్పర్ట్స్ కమిటీ సందర్శించనుందని, ఈలోగా ఇసిఆర్‌ఎఫ్ డ్యాంకు సంబంధించిన డిజైన్స్ తీసుకోవాలని పోలవరం సిఇకు సూచించారు మంత్రి నిమ్మల. ముందుగా గ్యాప్1 లో ఇసిఆర్‌ఎఫ్ డ్యాం నిర్మాణ పనులు పూర్తిచేసేలా డిజైన్స్ తీసుకోవాలని, వెంటనే గ్యాప్2 పనులు కూడా మొదలుపెట్టేలా నిపుణుల కమిటీ నుండి అనుమతులు పొందాలని సూచించారు. ప్రస్తుతం గ్యాప్2లో డయాఫ్రంవాల్ నిర్మాణ పనులు చురుకుగానే జరుగుతున్నాయని, ఇప్పటికి రెండు కట్టర్లు, రెండు గ్రాబర్ల సాయంతో 217 మీటర్లు నిర్మాణం పూర్తయిందని, మే మొదటివారంలో మూడో కట్టర్‌తో పనులు మొదలుపెడతామని ప్రాజెక్టుఅధికారులు మంత్రి కితెలిపారు. అదేవిధంగా వర్షాకాలం మొదలయ్యేలోపు ఎగువ కాఫర్ డ్యాంను బలోపేతం చేసేలా నిర్మిస్తున్న బట్రస్ డ్యాంపనులను మే చివరినాటికి పూర్తి చేయాలని అధికారులకు,

>>2

## ఎబివికి హైకోర్టులో ఊరట

**విజయవాడ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త ప్రతినిధి:** విశ్రాంత ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావుకు హైకోర్టులో ఊరటలభించింది. వైఎస్సార్సీ హయాంలో భద్రతా పరికరాల కొనుగోలు టెండర్లలో అక్రమాలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలతో నమోదైన కేసులో హైకోర్టు తీర్పు వెల్లడించే వరకు విజయవాడ ఎసిబి కోర్టులో విచారణపై స్టే ఇచ్చింది. తనపై కేసును కొట్టివేయాలంటూ వెంకటేశ్వరరావు దాఖలు చేసిన క్వాష్ పిటీషన్‌పై తీర్పును రిజర్వ్ చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ సోమవారం ఈ ఉత్తర్వులిచ్చారు. నిఘా విభాగాధిపతిగా పనిచేసిన సమయంలో భద్రతా పరికరాల కొనుగోలు టెండర్ వ్యవహారంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో 2021 మార్చిలో ఎసిబి తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ సీనియర్ ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు 2022లో హైకోర్టులో వ్యాజ్యం వేసిన విషయం తెలిసిందే. సోమవారం జరిగిన విచారణలో పిటీషనర్ తరపు సీనియర్ న్యాయవాది బి.ఆదినారాయణరావు వాదనలు వినిపించారు. భద్రతా పరికరాల కొనుగోలు ప్రక్రియను ప్రారంభించింది అప్పటి డిజిపి కొనుగోలు కమిటీ,సాంకేతిక కమిటీలను ఏర్పాటు చేసింది కూడ డిజిపియే.ఆయన

>>2

## మే 6న ఎపి ఇసెట్

### - విసి సుదర్శన్‌రావు

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** ఏపి ఇ సెట్ 2025ను మే 6న నిర్వహించనున్నట్లు ఎపి ఇ సెట్ చైర్మన్, జెఎన్‌టియుఎ విసి సుదర్శన్‌రావు పేర్కొన్నారు. జెఎన్‌టియుఎ సమావేశ మందిరంలో మంగళవారం ఎపి ఇసెట్ నిర్వహణపై చైర్మన్ సుదర్శన్‌రావు, కన్వీనర్ దుర్గా ప్రసాద్, కో కన్వీనర్ బానుమూర్తి,రిజిస్ట్రార్ కృష్ణయ్య, విఆర్ఓ ఓం ప్రకాష్‌తో కలిసి విలేకర్ల

>>2






## ఐపిఎస్ పిఎస్సార్‌కు మరో షాక్

### నిధుల దుర్వినియోగంపై కేసు



**విజయవాడ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త ప్రతినిధి:** సీనియర్ ఐపిఎస్ అధికారి పిఎస్సార్ ఆంజనేయులుకు మళ్లీ షాక్... పిఎస్సార్‌పై మరో కేసు నమోదు చేశారు పోలీసులు. ఇప్పటికే ముంబయినటి కాదంబరి జత్వాని కేసులో ఈ సీనియర్ ఐఎఎస్ అధికారి అరెస్ట్ అయిన విషయం విదితమే కాగా ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తులో భాగంగా సిఐడి అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. అయితే, తాజాగా పిఎస్సార్‌పై మరోకేసు కూడ నమోదైంది. ఎపిపిఎస్సీ గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకనంలో అవకతవకలు,నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేశారు. ఎపిపిఎస్సీ ప్రధాన కార్యదర్శిగా పిఎస్సార్ ఆంజనేయులు పనిచేసిన సమయంలో ఈ అవకతవకలు, నిధుల దుర్వినియోగం జరిగిందంటూ ఫిర్యాదులొచ్చాయి. దీంతో

>>2



## లక్ష ఎకరాల్లో అరకు కాఫీ సాగు

### రూ. 1000 కోట్లతో గిరికోనల్లో రోడ్లు

### 1600 గిరిజన గ్రామాలకు రక్షిత మంచినీరు

### రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**సచివాలయం,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చాక ఇప్పటివరకు గిరిజన ప్రాంతాల్లో రూ.1300కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అరకు కాఫీని లక్ష ఎకరాల్లో సాగుచేసేందుకు తగిన చర్యలు తీసుకోవడంతోపాటు అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు కృషి జరుగుతోందన్నారు. ఇప్పటికే పార్లమెంట్ భవనంలో రాష్ట్ర అసెంబ్లీ భవనంలోను అరకు కాఫీ ప్రత్యేక స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా విస్తృత ప్రచారం కావించడం జరిగిందన్నారు.గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలను పూర్తిగా నివారించేందుకు రూ.1000కోట్లతో మారుమూల ప్రాంతాలన్నింటికి మెరుగైన రహదార్లను అందుబాటులోనికి తేనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 1600 గిరిజన గ్రామాల్లో తాగునీటి సౌకర్యాన్ని కల్పించడంతోపాటు రూ.156కోట్లతో పలు మౌలికసదుపాయాలను అందుబాటులోనికి తేనున్నట్లు చెప్పారు. గిరిజనప్రాంతాల సమగ్రాభివృద్ధికి దోహదపడే తాగు, సాగునీరు, రహదార్లు, విద్య,

>>2



మంగళవారం మంగినపూడి బీచ్‌ను పరిశీలిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

## పర్యాటక కేంద్రంగా మంగినపూడి బీచ్

### -మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** ఘనమైన బందరు చరిత్ర, సంస్కృతి ప్రతిబింబించే విధంగా మంగినపూడి బీచ్ ఉత్సవాలను ఎంతో గొప్పగా నిర్వహిస్తామని,రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగన పూడి బీచ్‌ను అన్ని విధాల అభివృద్ధి పరిచి ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. మంగళవారం ఉదయం మంత్రి సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి మంగినపూడి బీచ్‌ను సందర్శించారు. వచ్చే మే

>>2

30-4pg2exHMNWJQE.qxd:30-4pg2exHMNWJQE.qxd 1/1/02 6:27 AM Page 1





## భారత గగనతలంపై పాక్ విమానాలకు నో!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29**: పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాయాది దేశంపై భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇండియాపై పాక్ ఆంక్షలకు దిగింది. ఈ క్రమంలో తమ గగనతలంపై మన దేశ విమానాల రాకపోకలను బ్యాన్ చేసింది. ఇదేక్రమంలో కేంద్రం కూడా ప్రతీకార చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం. పాక్ ఎయిర్‌లైన్లకు మన గగనతలాన్ని మూసివేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలన దశలో ఉంది. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు అని కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఓ అధికారి వెల్లడించారు. ఒకవేళ భారత ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటే అది పాక్ ఎయిర్‌లైన్లపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. పాకిస్థాన్ ఫ్లైట్స్ సింగపూర్, థాయ్‌లాండ్, మలేసియా తదితర దేశాలకు వెళ్లాలంటే మన గగనతలాన్ని దాటాల్సిందే. ఇప్పుడు ఇండియా బ్యాన్ చేస్తే... దక్షిణాసియా ప్రాంతాలకు వెళ్లేందుకు చైనా లేదా శ్రీలంక మీదుగా విమానాలను మళ్లించాల్సి ఉంటుంది. అప్పుడు ప్రయాణ సమయంలో పెరగడంతో పాటు నిర్వహణ వ్యయం కూడా తడిసి మొపెడవుతోంది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పాక్ విమానయాన సంస్థలకు ఇది మరింత భారంగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక, భారతమానాలపై తమ గగనతలంలో ప్రవేశించకుండా నిషేధం విధించిన పాక్ ఇప్పటికే భారీగా నష్టపోతున్న విషయం తెలిసిందే. ఈ నిర్ణయం వల్ల మనకంటే కూడా దాయాది దేశానికే ఎక్కువ ఆర్థిక నష్టమని నిపుణులు అంటున్నారు. ఇప్పటివరకు భారత్ నుంచి పాక్ గగనతలం మీదుగా వారానికి 800కి పైగా అంతర్జాతీయ విమానాలు రాకపోకలు కొనసాగించేవి. ఇందుకోసం ఓవర్‌ఫ్లైట్ ఫీజు కింద పాక్ రోజుకు 1లక్ష 20వేల డాలర్లు వసూలు చేసేది. ఇప్పుడు ఆ మొత్తాన్ని పాక్ నష్టపోవాల్సిందే. ఇపుడు భారత్ నిషేధం వల్ల దక్షిణాసియా ప్రాంతాలకు వెళ్లేందుకు చైనా లేదా శ్రీలంక మీదుగా విమానాలు మళ్లించాలి. అప్పుడు ప్రయాణసమయం పెరగడంతోపాటునిర్వహణ అదనపుభారం అవుతుంది. ఇటీవలి ఉద్రిక్తతల్లో పాక్‌గగనతలాన్ని మూసివేసింది. భారత ఎయిర్‌లైన్స్ ప్రత్యామ్నాయ మార్గాల్లో విమాన సర్వీసులు నడుపుతున్నాయి. భారత్‌నుంచి పాక్‌గగనతలం మీదుగా వారానికి 800కిపైగా అంతర్జాతీయ విమానాలు రాకపోకలుసాగించేవి. ఇందుకోసం ఓవర్‌ఫ్లైట్ ఫీజుకింద పాక్ రోజుకు 1.20 లక్షలడాలర్లు వసూలుచేసింది. ఇపుడు పాకిస్తాన్ ఆ మొత్తం నష్టపోతున్నది. పుల్వామా ఉగ్రదాడి తర్వాత పరిణామాల్లోకూడా ఐదునెలలపాటు పాక్ గగనతలంలో భారత విమానాలపై ఆంక్షలు విధించింది. అప్పట్లో ఆదేశం 10 కోట్ల డాలర్లపైగా నష్టపోయింది.

## రుణ ప్రణాళిక

>> తెలిపారు. సంపద సృష్టికి, మౌలిక సదుపాయాల కల్పనకు పీపీపీ విధానాన్ని రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేస్తున్నామన్నారు.

**అన్ని ప్రాంతాల అభివృద్ధి మా విధానం**

విశాఖ ఆర్థికాభివృద్ధిలో అనూహ్య పురోగతి సాధిస్తోందని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. అలాగే అమరావతి భవిష్యత్ అవకాశాలకు వేదికగా చేస్తున్నామని, అటు రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. పెట్రో కారిడార్‌పై బ్యాంకర్లు దృష్టి పెట్టాలని, మత్స్యకారులు మధ్యవర్తుల ప్రమేయంతో నష్టపోతున్నారని... వారికి నేరుగా రుణాలు ఇవ్వాలని సూచించారు. సముద్ర ఆర్థిక వ్యవస్థలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటే అద్భుతాలు చేయొచ్చని దీనికి బ్యాంకర్ల మద్దతు అవసరమన్నారు.

**అన్నివర్గాలకు విరివిగా రుణాలు**

ఇంటికో ఎంట్రప్రెన్యూర్‌ను తీసుకురావాలన్న సిఎం ఆశయం మేరకు క్రెడిట్ ప్లాన్ అమలు చేస్తున్నామని... ఈఆర్థిక సంవత్సరంలో కచ్చితంగా లక్ష్యాన్నిఅధిగమిస్తామని ముఖ్యమంత్రికి బ్యాంకర్ల తెలిపారు. ప్రత్యేకంగా మహిళా ఎంట్రప్రెన్యూర్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. స్వయం సహాయక బృందాలకు రుణాలు విరివిగా అందిస్తున్నామని చెప్పారు. అలాగే ఎడ్యుకేషన్, హౌసింగ్ విషయంలోనూ ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు.

**టార్గెట్లుకు మించి క్రెడిట్ ప్లాన్ అమలు**

2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం క్రెడిట్‌ప్లాన్ రూ.5,40,000 కోట్లు లక్ష్యం పెట్టుకోగా, లక్ష్యాన్ని అధిగమించి రూ.6,83,672 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగింది. ఇది లక్ష్యంలో 127 శాతం వృద్ధి. ఇందులో ప్రయారిటీ సెక్టార్‌కు రూ.4,14,824 కోట్లు, నాన్ ప్రయారిటీ సెక్టార్‌కు రూ.2,68,848 కోట్లు అందించాయి. గడిచిన ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగం వరకు చూస్తే క్రెడిట్ ప్లాన్ రూ.2,64,000 కోట్లు లక్ష్యం కాగా, అంతకు మించి రూ.3,07,089 కోట్లు బ్యాంకులు అందించాయి. ఇది లక్ష్యంలో 116 శాతం వృద్ధి. ఇందులో ఖరీఫ్‌లో రూ.1,69,797 కోట్లు, రబీలో రూ.1,37,291 కోట్లు అందించాయి.

**2025- 2026 క్రెడిట్ ప్లాన్ ఇలా**

2024- 25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం ఏపీ యాన్యువల్ క్రెడిట్ ప్లాన్ రూ.5,40,000 కోట్లు ఉండగా, 202526 ఆర్థిక సంవత్సరానికి 22 శాతం అధికంగా రూ.6,60,000 కోట్లకు లక్ష్యాన్ని పెంచారు. ఇందులో వ్యవసాయ రంగం లక్ష్యం రూ.3.06,000 కోట్లు, ఎంఎస్‌ఎంఇ రూ.1,28,000 కోట్లు ఉంది. మొత్తం ప్రాధాన్యరంగానికి రూ.4,58,000 కోట్లు, ప్రాధాన్యేతర రంగానికి రూ.2,02,000 కోట్లు లక్ష్యం నిర్దేశించారు.

**ఎంఎస్ఎంఇలకు ప్రాధాన్యత**

అలాగే రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న ఎంఎస్‌ఎంఈ రంగాలకు ఈసారి భారీఎత్తున్న క్రెడిట్ ప్లాన్ అమలు చేశారు. గత ఆర్థిక సంవత్సరం మొత్తం రూ.87,000 కోట్ల లక్ష్యానికి గాను... రూ.95,620 కోట్లు ఇచ్చాయి. ఇది లక్ష్యంలో 110 శాతం వృద్ధి. ఇందులో మైక్రో ఎంటర్‌ప్రైజెస్‌కు రూ.49,552 కోట్లు, స్మాల్ ఎంటర్‌ప్రైజెస్‌కు రూ.27,632 కోట్లు, మీడియం ఎంటర్‌ప్రైజెస్‌కు రూ.18,138 కోట్లు, ఇతర వాటికి రూ.298 కోట్లు అందించాయి. ఇక సమావేశంలో రాష్ట్రంలో వృద్ధి శాతం తగ్గడంపై అధికారులను ఆర్థిక మంత్రి ప్రశ్నించారు. మరోవైపు క్రెడిట్ ప్లాన్ అమలులో ప్రతీ ఏటా వృద్ధి రేటు పడిపోవడంపై బ్యాంకర్లను ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. 2021-22 సంవత్సరం లక్ష్యంలో వృద్ధి 133 శాతం, 2022-23లో 163 శాతం, 2023-24లో 138 శాతం ఉండగా... 2024-25లో లక్ష్యంలో వృద్ధి 127 శాతమే ఉండటంపై వివరణ అడిగారు.



మంగళవారం రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న పాకా వెంకటసత్యనారాయణ

## రాజ్యసభకు సత్యన్నారాయణ నామినేషన్

**విజయవాడ, ఏప్రిల్ 29,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజ్యసభ అభ్యర్థిగా కూటమికి చెందిన బిజెపి అభ్యర్థి వెంకట సత్యనారాయణ పాకా నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. మంగళవారం రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలో రిటర్నింగ్ అధికారి వనితారాణికి ఆయన తమ నామినేషన్ పత్రాన్ని అందజేశారు. నామినేషన్ పత్రాల దాఖలు కార్యక్రమంలో కేంద్ర పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, శాసనసభ్యులు ధర్మరాజు, కామినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. రాజ్యసభకు నామినేషన్ దాఖలు సందర్భంగా బిజెపి అభ్యర్థి వెంకట సత్యనారాయణ సిఎం చంద్రబాబును కలిసి తన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ఎంపీగా సత్యనారాయణ పార్లమెంటులో గట్టిగా మన వాణి విన్పించాలని సిఎం చంద్రబాబు ఆయనకు సూచించారు. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రానికి నిధులు తీసుకుని రావాలన్నారు.

## పోషించేవారిని అణిచివేస్తాం

>> న్నాయి. పహల్గాం ఉగ్రదాడి అనంతరం దేశంలో అంతర్గత భద్రత, సరిహద్దుల్లో నెలకొన్ని పరిస్థితులపై ప్రధానిమోడీ తన నివాసంలో కీలక సమావేశం ఏర్పాటుచేసారు. సుమారు గంటన్నరపాటు సాగిన ఈ భేటీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోబాల్, సిడిఎస్ అనిల్‌చౌహాన్, ఆర్మీచీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది,నేవి చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె త్రిపాఠి, ఎయిర్‌చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్‌సింగ్‌లుపాల్గొన్నారు. సమావేశంలో పాక్‌ను ప్రస్తావించిన మోడీ ఉగ్రవాదులు, వారిని పెంచి పోషిస్తున్న వారిని పాతాళంలోకి తొక్కేసానతమని స్పష్టంచేసినట్లు తెలుస్తోంది. వారికి ఊహకందని రీతిలో చర్యలు ఉండాలని చెప్పినట్లు సమాచారం. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార దాడులు తప్పవని ఊహాగానాలు వ్యక్తం అవుతున్నవేళప్రధానిమోడీ మాటలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మరోసారి భద్రతా రంగ కేబినెట్‌కమిటీ బుధవారం సమావేశం అవుతోంది. వారంరోజుల వ్యవధిలోనే రెండోసారి కేబినెట్ భేటీ అవుతోంది. తర్వాత మోడీ అధ్యక్షతన రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీసమావేశం కానున్నది. వీటిలో సిసిఎస్‌లోని ఐదుగురుసభ్యులతోపాటు రవాణా, ఆరోగ్య, వ్యవసాయ రైల్వేమంత్రులు కూడా ఉన్నారు. కీలకభేటీలుజరిగే ఒకరోజు ముందే త్రివిధ దళాల అధిపతులతో ప్రధానిమోడీ సమావేశం ఏర్పాటుచేయడం ఉత్కంఠకు దారితీస్తోంది. 2016లో ఊరిలో ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వెంబడిభారత సైన్యం మెరుపుదాడులుచేసింది. తర్వాత 2019లో సిఆర్‌పీఎఫ్ బలగాలే లక్ష్యంగా పుల్వామాలోజరిగిన దాడి అనంతరం భారత సైన్యం మెరుపుదాడులుచేసిన సంగతి తెలిసిందే.

**సరిహద్దు ఉద్రిక్తతలపై హోంశాఖ ఉన్నతస్థాయి సమావేశం**

పహల్గాం ఉగ్రవాది దాడి తర్వాత దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో భద్రతపై ఆందోళన పెరిగింది. రోజురోజుకూ ప్రధానిమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌లు ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తున్నారు. అంతేకాకుండా కేంద్ర హోంమంత్రిత్వశాఖకూడా మంగళవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షత వహించారు. బీఎస్‌ఎఫ్, ఎన్ఎస్‌జీ, అసోం రైఫిల్స్ చీఫ్‌లు, ఎస్ఎస్‌బీ, సీఐఎస్ఎఫ్ సీనియర్ అధికారులు సైతం సమావేశానికి హాజరయ్యారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన దాడి తర్వాత భద్రతా ఏర్పాట్లను సమీక్షించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. సరిహద్దు భద్రతా దళం డైరెక్టర్ జనరల్ దల్జిత్ సింగ్ చౌదరి, నేషనల్ సెక్యూరిటీ గార్డ్ ఛీఫ్ శ్రీనివాసన్, అసోం రైఫిల్స్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ వికాస్ లఖేరా, ఎస్ఎస్‌బీ అదనపు డైరెక్టర్ జనరల్ అనుపమ నీలేకర్ చంద్ర సమావేశంలో పాల్గొన్నారు. జమ్మూ కశ్మీర్ పోలీసులు దోడా జిల్లాలో 13 ప్రదేశాల్లో దాడులు నిర్వహించి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారు. ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొంటున్న వ్యక్తులపై చర్యలు చేపట్టారు. మరో వైపు శ్రీనగర్‌లో పోలీసులు అనేక ప్రదేశాల్లో ఓవర్ గ్రౌండ్ వర్కర్స్ (వీబిజ్యూ), నిషేధిత ఉగ్రవాద సంస్థలో పని చేస్తున్న వారి ఇండ్లపై విస్తృత దాడులు నిర్వహించారు. శ్రీనగర్‌లో పోలీసులు ఇప్పటి వరకు 63 మంది వ్యక్తులకు సంబంధించిన ఇండ్లను సోదా చేసినట్లు పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. చట్ట ప్రకారం జమ్మూ కశ్మీర్ పోలీస్ అధికారుల పర్యవేక్షణలో ఆయుధాలు, పత్రాలు, డిజిటల్ పరికరాలు మొదలైన వాటిని సేకరించి.. ఏదైనా ఉగ్రవాద కార్యకలాపాలను నిరోధించేందుకు ఆధారాలను సేకరించారు. ఈ నెల 22న మంగళవారం పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. పహల్గాంలోని బైసరన్ లోయలో ఆర్మీ యూనిఫాంలో వచ్చిన ఉగ్రవాదులు మొదట ఎవరి మతం ఏంటో తెలుసుకొని గుర్తింపు కార్డులను పరిశీలించారు. హిందువులను కాల్చి చంపారు. మొత్తం 26 మంది పర్యాటకులు చనిపోగా.. ఇందులో ఇద్దరు విదేశీయులు, మరో ఇద్దరు స్థానిక పౌరులు ఉన్నారు. ఈ దాడికి టీఆర్‌ఎఫ్ బాధ్యత వహించింది.

## ఎబివికి హైకోర్టులో ఊరట

>> కోరిక మేరకు...ఆయా కమిటీల్లో సీనియర్ అధికారుల పేర్లను మాత్రమే పిటీషనర్ సూచించారు. అధికార హోదాను అడ్డుపెట్టుకొని ఆ కమిటీల నిర్ణయాలను ప్రభావితం చేశారనడానికి ఎలాంటి ఆధారాలు లేవు. భద్రతా పరికరాల కొనుగోలుకు ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. అలాంటప్పుడు అనుచిత లబ్ధి పొందారన్న ప్రశ్నే ఉత్పన్నం కాదు. టెండర్ కార్యకలాపాల సేవలు అందించినందుకు స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎస్‌టీసీఐఎల్)కు ప్రభుత్వం చెల్లించిన రూ.10 లక్షలను సైతం ఆ సంస్థ వెనక్కి ఇచ్చింది. టెండర్ కోసం ఖర్చు చేసిన ప్రతి పైసాను రాబట్టారు. అంతిమంగా ఆ టెండర్‌ను అప్పటి డిజిపి రద్దు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో అనుబంధ సంస్థల్లేవని చెప్పిందిభద్రతా పరికరాల కొనుగోలు టెండర్‌ను దక్కించుకున్న ఇజ్రాయిల్ సంస్థకు పిటీషనర్ కుమారునికి చెందిన ఆకాశం అడ్వాన్స్‌డ్ సిస్టం లిమిటెడ్ సంస్థ అనుబంధంగా పనిచేస్తోందన్న ఎసిబి ఆరోపణల్లో వాస్తవం లేదు. తెలంగాణ,ఏపీల్లో తమకు ఎలాంటి అనుబంధ సంస్థలు లేవని ఇజ్రాయెల్ కంపెనీ స్పష్టత ఇచ్చింది. అలాంటప్పుడు పిటీషనర్ కుమారుడి సంస్థకు లబ్ధి చేకూర్చేందుకు యత్నించారనే ఆరోపణ సరికాదు. పిటీషనర్ చర్యల వల్ల ప్రభుత్వ ఆస్థికి నష్టం జరగలేదు అలాంటప్పుడు నేరపూర్వక దుష్ప్రవర్తన,ఏసిబీ చట్టం ప్రకారం నమోదు చేసిన సెక్షన్లు చెల్లవు. ఐపీసీ 120బి సెక్షన్ నమోదు చేసింది. ప్రస్తుత కేసు విషయంలో ఎవరితో కలిసి పిటీషనర్ నేరపూర్వక కుట్ర చేశారో ఏసీబీ వెల్లడించలేక పోయింది. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకొని ఎసిబి నమోదు చేసిన ఎఫ్ఐఆర్,తదనంతరం దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను కొట్టేయండి అని కోరారు.

## వంశీ బెయిల్‌పై ముగిసిన వాదనలు

**విజయవాడ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త ప్రతినిధి:** గన్నవరం టిడిపి కార్యాలయంపై మూకదాడి వ్యవహారంలో మాజీ ఎంఎల్‌ఏ వల్లభనేని వంశీ,ఆయన అనుచరులు మరికొందరు దాఖలు చేసిన బెయిలు పిటీషన్లపై సోమవారం హైకోర్టులో వాదనలు ముగిసాయి. దీంతో పిటీషన్లపై వచ్చే నెల 2న నిర్ణయం వెల్లడిస్తామని న్యాయస్థానం ప్రకటించింది.

ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లిఖార్జునరావు సమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రాసిక్యూషన్ తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నీలోత్పల్ వాదనలు వినిపించారు. కేసుకు సంబంధించి మే 2న ప్రాథమిక ఛార్జిషీటు దాఖలు చేస్తామన్నారు. ఛార్జిషీట్ దాఖలుకు 90 రోజుల గడువు ఉందన్నారు. వంశీ,ఇతర నిందితులు ఫిర్యాదుదారుడిని కిడ్నాప్ చేసి,బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. పిటీషనర్ల తరపున సీనియర్ న్యాయవాది ఎస్.శ్రీరాం, న్యాయవాది సత్యశ్రీ వాదనలు వినిపించారు. వంశీని అరెస్ట్ చేసి ఇప్పటికే 60 రోజులు గడిచాయని, పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేయలేదని చెప్పారు. బెయిల్ మంజూరు చేయాలని కోరారు.

## మంగినపూడి బీచ్

>> నెలలో నిర్వహించనున్న బీచ్ ఉత్సవాల నేపథ్యంలో రేఖా చిత్రపటం పరిశీలించి అక్కడ చేపట్టవలసిన పనులు, ఏర్పాట్ల గురించి మంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మన రాష్ట్రానికి 980 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతం ఉందని, మంగినపూడి బీచ్ పర్యాటకంగా అభివృద్ధి చెందేందుకు ఎంతో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతికి ముఖద్వారంగా, తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యంగా హైదరాబాదుకు మంగినపూడి బీచ్ చాలా దగ్గరలో ఉందన్నారు. బీచ్‌ను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాల కృషి చేస్తామన్నారు. ఇందుకోసం బీచ్‌లో 150 ఎకరాలను గుర్తించామని, మరో 200 నుంచి 300 ఎకరాలుకూడా గుర్తించే పనులు జరుగుతున్నాయని, అక్కడ కేంద్ర ప్రభుత్వం స్వదేశీ దర్శన్ నిధులతో రిసార్టు, హోటళ్ల కోసం స్థలాలు కూడా కేటాయిస్తామన్నారు. తద్వారా 1000 నుంచి 1500 కోట్ల రూపాయల పెట్టుబడులు రానున్నాయన్నారు.

తమ ప్రభుత్వం 2018లో మంగినపూడి బీచ్ ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించిందని, సాంస్కృతిక కార్యక్రమాలు క్రీడలు ప్రదర్శనశాలలు బ్రహ్మాండంగా ఏర్పాటు చేశామన్నారు. బీచ్‌కు పూర్వవైభవం తీసుకొచ్చి ఈసారి ఉత్సవాలను అందరినీ ఆకట్టుకునే విధంగా మరింత ఘనంగా నిర్వహించి ప్రజలకు కొత్త అనుభూతిని కల్పిస్తామన్నారు.

ఈసారి ఉత్సవాలలో జాతీయ క్రీడలు కయాకింగ్, బీచ్ కబడి పోటీలు నిర్వహించేందుకు అనుమతి వచ్చిందన్నారు. ఈ వేసవికాలంలో వచ్చే మే నెల 15వ తేదీ నుండి3 రోజుల పాటు విద్యార్థులకు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఈ ఉత్సవాలను రాష్ట్ర ఉత్సవాలుగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నామన్నారు.

ఈ పర్యటనలో మంత్రి వెంట మెప్మా పిడి సాయిబాబా, రహదారులు భవనాల డి ఈ సంగీత, తహసిల్దారు నాగభూషణం , మెరైన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జగదీష్ చంద్రబోస్, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

**మచిలీపట్టణం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి అభివృద్ధి చేస్తాం**

మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రినీ అన్ని విధాల అభివృద్ధి చేసి తీర ప్రాంతంలో ప్రముఖ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఉదయం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి( జి జి హెచ్)లో ఏర్పాటుచేసిన క్లినికల్ లెక్చరు గ్యాలరీని మంత్రివర్యులు, ఎపిఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి ప్రారంభించారు. ఆసుపత్రి ఇంజనీరింగ్ విభాగపు ఉద్యోగి తలపురెడ్డి శ్రీనివాసరెడ్డి తన మనవరాలు పుట్టినరోజు సందర్భంగా రోగులకు బల్లలు, స్ట్రెచర్ ట్రాలీలు, మెడిసిన్ ట్రాలీలు మంత్రివర్యులు చేతుల మీదుగా ఆసుపత్రికి అందజేశారు. అనంతరం ఆసుపత్రిలో అతను ఏర్పాటు చేసిన ఫ్లోరెన్స్ నైటింగేల్ విగ్రహం మంత్రి ఆవిష్కరించి, ఉద్యానవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆసుపత్రి సానిటరీ వర్కర్ రవితేజ దాతగా మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని మంత్రివర్యులు ప్రారంభించారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంత్రి చేతుల మీదుగా బల్లలు ఆసుపత్రికి అందజేశారు. నైటింగేల్ విగ్రహం, రోగులకు బల్లలు ట్రాలీలు అందజేసిన దాత శ్రీనివాసులు రెడ్డిని ఈ సందర్భంగా మంత్రివర్యులు ఘనంగా సత్కరించారు. తదనంతరం మంత్రి మాట్లాడుతూ వైద్యం అంటేనే సేవ అని ఫ్లోరెన్స్ నైటింగేల్ తన జీవితాన్ని వైద్య సేవలకు అంకితం చేశారని, అనేక మందికి సేవలు చేసి స్ఫూర్తినిచ్చిన మానవతా మూర్తి అని కొనియాడారు. జిల్లా ఆసుపత్రికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని బ్రిటిష్ కాలం నుండి మంచి పేరు పొందిన ఆసుపత్రి అన్నారు. నర్సింగ్ కళాశాల కూడా ఇందులో ఉందని 200 మంది దాకా నర్సింగ్ విద్యార్థులు ఉన్నారని వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నర్సింగ్ కళాశాలకు నిధులు సమకూర్చి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు. మొన్న ఆరోగ్య శాఖ కార్యదర్శితో మాట్లాడానని త్వరలో సమావేశం నిర్వహించి పురోగతి సాధిస్తామన్నారు. ఈ జిల్లా ఆస్పత్రి మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఉందన్నారు. మరిన్ని నిధులు సమకూర్చి అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి పరిచి తీర ప్రాంతంలో ప్రముఖ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దామన్నారు. ప్రస్తుతం క్యాజువాలిటీలో కొందరు డాక్టర్ల కొరత ఉందని ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరిస్తామన్నారు

ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి ఆశాలత, నర్సింగ్ సూపరింటెండెంట్ డా. ఆశా సజన, ఆర్ ఎం ఓ డాక్టర్ నిరంజన్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రోజా రమణి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, కార్పొరేటర్ అనిత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, పలువురు నర్సులు, నర్సింగ్ విద్యార్థులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వేగం పెంచాలి

>> ఏజెన్సీ ప్రతినిధులకు సూచించారు. ఇంక వెలిగొండ ప్రాజెక్ట్‌లో టన్నెల్2లో బెంచింగ్, లైనింగ్ పనులు ఏప్రియల్ నెలలో నిర్దేశించిన లక్ష్యానికి చేరుకోకపోవడం పై అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి నిమ్మల రామానాయుడు.

### వారం - వర్జ్యం

తేది : 30-04-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
శు.తదియ మ.2.17
రోహిణి సా.4.22
వర్జ్యం రా.9.31-10.59
దు.ఉ.11.40-మ.12.31
శుభసమయం:ఉ.9.05-9.55, సా.4.30-5.15
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. ఆరోగ్యం పట్ల మెలుకువ చాలా అవసరం. వస్తు సేకరణ.

**వృషభం :** ఉద్యోగాలలో ఒడిదుడుకులు ఎదురైన అధిగమిస్తారు. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**మిథునం:** గృహనిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఉద్యోగయత్నాలు నత్తనడకన సాగుతాయి. ప్రయాణాలు.

**కర్కాటకం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. సోదరుల కలయిక.

**సింహం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. వస్తుసేకరణ.

**కన్య :**వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు పదోన్నతులు, హోదాలు పొందుతారు. వాహనసౌఖ్యం.

**తుల :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. బంధువుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి. వస్తువులు కొనుగోలు.

**వృశ్చికం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులను కలుసుకొని కష్టసుఖాలను పంచుకుంటారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు.

**మకరం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. సన్నిహితుల నుండి సాయం అందుకుంటారు.

**కుంభం:** కుటుంబంలో ఎదురైన సమస్యలు పరిష్కారించుకుంటారు. ఉద్యోగాలలో మరింత అనుకూలత.

**మీనం :**అనుకోని అతిథుల నుండి శుభ వార్తలు అందుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి. వస్తు, వస్త్ర లాభాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## మే 6న ఎపి ఇసెట్

>> సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపి ఇసెట్-2025 కన్వీనర్ అయిన జెఎన్‌టియు విసి సుదర్శన్‌రావు విలేకర్లతో మాట్లాడుతూ.. ఏపి ఇసెట్‌కి 35,187 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. అత్యధికంగా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి 11,029 మంది అత్యల్పంగా బయోటెక్నాలజీకి ఒక్కరు, దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. మే 6న రెండు సెషన్స్‌లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు ఒక సెషన్, మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు ఒక సెషన్‌కు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షల నిర్వహణకు 110 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 109 కేంద్రాలు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలతో పాటు 46 పట్టణాల్లోనూ హైదరాబాద్‌లో ఒక కేంద్రంలోనూ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాదాపుగా విద్యార్థులు కోరుకున్న కేంద్రాల్లోనే పరీక్ష కేంద్రాలను కేటాయించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలలోకి ఒకటిన్నర గంట ముందే అనుమతించడం జరుగుతుందని, నిర్దేశిత సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాలలోకి అనుమతించే ప్రసక్తి లేదని అభ్యర్థులు ఈ విషయాన్ని స్పష్టంగా గమనించాలని ఆయన సూచించారు. ఎలక్ట్రికల్ ఉపకరణాలను పరీక్ష కేంద్రాలలోకి అనుమతించే ప్రసక్తి లేదన్నారు. ప్రతి విద్యార్థి హాల్ టికెట్‌తోపాటు బ్లూ ఆర్ బ్లాక్ పెన్నులను, ఐడి కార్డులను తీసుకురావాలని సూచించారు. మే 1 నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు.



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న విసి సుదర్శన్ రావు

## లక్ష ఎకరాల్లో అరకు కాఫీ సాగు

>> వైద్య, సౌకర్యాలపై అధికదృష్టి సారించడం జరిగిందని మంత్రి సంధ్యారాణి వెల్లడించారు. గత ప్రభుత్వం సకాలంలో యుసిలను కేంద్రానికి పంపక పోవడంతో కేంద్రం నుండి నిధులు మంజూరు కాక ఆయా పనులన్నీ పెండింగ్‌లో ఉండేవని ఈ కూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చాక కేంద్రంతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవడం ద్వారా రాష్ట్రానికి పెద్దఎత్తున నిధులను తెచ్చుకోగలుగుతున్నామన్నారు. ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అరకు, పాడేరులకు రూ.550 కోట్లతో కేంద్ర నిధులను మంజూరు చేయించారని ఆయా నిధులతో ఆ నియోజకవర్గాల్లో పెద్దఎత్తున మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి జరుగుతోందన్నారు. వివిధ రకాల గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించే లక్ష్యంలో భాగంగా ఐటిడిఏల పరిధిలో ఒక్కొక్కటి రూ.కోటి వ్యయంతో సంచార గిరి బజారులను ఏర్పాటు చేయడం జరుగుతోందని మంత్రి సంధ్యారాణి వెల్లడించారు. అదే విధంగా గిరిజన మారుమూల ప్రాంతాల్లో నివసించే గిరిజన ప్రజల వైద్యసేవలకై ప్రతి గిరిజన అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక కంటైయినర్ ఆస్పత్రిని అందుబాటులోనికి తెస్తున్నట్లు చెప్పారు. 65రకాల మందులతో కూడిన ఈ కంటైయినర్ ఆస్పత్రుల ద్వారా ఆస్పత్రులు అందుబాటులోని గిరిజన ప్రాంతాల్లో వీటి ద్వారా వైద్యసేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని మంత్రి స్పష్టంచేశారు.

**రాష్ట్రంలో మహిళా శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత : మంత్రి సంధ్యారాణి**

రాష్ట్రంలో మహిళా శిశు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని గత 10నెలల్లో 1100అంగన్వాడీ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని మహిళా శిశు సంక్షేమం,గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు. అదే విధంగా రాష్ట్రంలో 1100 అంగన్వాడీ కేంద్రాల్లో రూ.53కోట్లు విడుదల చేయడమైందని తెలిపారు. 422 అంగనా వ్వాడి కార్యకర్తలు మరియు 1130అంగన్వాడీ ఆయాల పోస్టులు భర్తీ చేయడం జరిగిందన చెప్పారు. అంతేకాక గిరిజన గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందించేందుకు గిరిజన గర్భిణీ వసతి గృహాలను కూడా అందుబాటులోనికి తెస్తున్నట్లు తెలిపారు. రూ.10.5కోట్ల వ్యయంతో 35బర్త్ వెయిటింగ్ హాల్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇప్పటికే మదర్ అండ్ చైల్డ్ ఆస్పత్రులను పున:ప్రారంభించడం జరిగిందన్నారు. వేధింపులకు గురయ్యే మహిళలకు పూర్తిగా అండగా నిలిచేందుకు జిల్లాకు ఒకటి వంతున 26వన్‌స్టాప్ సెంటర్లను అందుబాటులోనికి తెచ్చామని మంత్రి సంధ్యారాణి వివరించారు.

## ఐపిఎస్ పిఎస్సార్‌కు మరో షాక్

>> పిఎస్సార్‌పై 409,420 సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. ఇప్పటికే పిఎస్సార్‌పై సినీనటి జత్వానీ వేధింపుల కేసు, రఘురామకృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసు నమోదు అయిన విషయం విదితమే. తాజాగా మూడో కేసు ఎపిపిఎస్సీ అక్రమాలపై నమోదు చేశారు పోలీసులు, ఇలా వరుసగా సీనియర్ ఐపిఎస్ అధికారి పిఎస్సార్ ఆంజనేయులు కేసులు ఎదుర్కోకావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**ముగిసిన పిఎస్ఆర్ ఆంజనేయులు సిఐడి విచారణ**

ముంబయి నటి కాదంబరి జత్వానీ,ఆమె తల్లిదండ్రులను అక్రమంగా నిర్బంధించిన కేసులో అరెస్ట్ అయి రిమాండులో ఉన్న సీనియర్ ఐపిఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు సిఐడి విచారణ ముగిసింది. మంగళవారం సిఐడి అధికారులు మూడో రోజు కస్టడీకి తీసుకున్నారు. అంతకుముందు విజయవాడ జిజిహెచ్‌లో వైద్య పరీక్షలను నిర్వహించారు. సిఐడి ఎస్పీ ప్రసాద్ అధ్వర్యంలో ఆంజనేయులును విచారిస్తున్నారు. సోమవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంల వరకు సుమారు ఆరు గంటలపాటు సిఐడి అధికారులు ఆయనను ప్రశ్నించారు. 80కి పైగా ప్రశ్నలు అడిగారు. వాటిలో ఏ ఒక్కదానికి పిఎస్ఆర్ ఆంజనేయులు సూటిగా సమాధానం చెప్పలేదు. అన్నింటికీ దాటవేత ధోరణిలో తప్పించుకునే రీతిలో జవాబులిచ్చారు. దర్యాప్తు అధికారులు వారి వద్ద నున్న ఆధారాలను చూపించి ప్రశ్నించడంతో వాటికి సంబంధం లేని విధంగా సమాధానాలిచ్చారు. సిఐడి అధికారులు మధ్యాహ్నం భోజనం పెట్టినా ఆయన తినలేదు. మీరిచ్చిన ఆహారం తినను. నాకు అవసరంలేదు అని చెప్పారు. విచారణ ముగియడంతో విజయవాడ కోర్టుకు ఆంజనుయులును అధికారులు తరలిస్తున్నారు. ఆంజనేయులును సిఐడి కోర్టులో హాజరుపర్చనున్నారు. కోర్టు ఆదేశాల అనంతరం ఆయన్ను విజయవాడ జిల్లా జైలుకు తరలించి అధికారులకు అప్పగించారు.

# ప్రభుత్వ భూములా? ప్రైవేట్ ఎస్టేట్‌లా?

## ఆకేపాడులో వందల ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జా

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త** ఒక పేదవాడు ఒక ఎకరా ప్రభుత్వ భూమి కావాలంటే నేతలు చుట్టూ తిరగాలి. ప్రభుత్వం అసైన్మెంట్ సమావేశం నిర్వహించినప్పుడు నేతలు ఎస్ అంటేనే అసైన్మెంట్లు భూమి కేటాయిస్తారు. ఆ భూమికి అధికారుల పట్టా ఇవ్వాలంటే గ్రామ సభలు పెట్టాలి. నిజమైన లబ్ధిదారుడా కాదా నిర్ధారించాలి. ముందు నేతకు నచ్చాలి.ఆ తర్వాతే అధికారులు పట్టాయిస్తారు. ఇదంతా ప్రభుత్వం పంపిణీ చేసే అసైన్మెంట్ ప్రక్రియ. అయితే ఈ చట్టం పేదలకు మాత్రమే. పెద్దలకు వర్తించదు. ముఖ్యంగా అధికారంలో ఉన్న నాయకులకు ఏమాత్రం పనిచేయదు. అధికారుల దృష్టిలో నేతలు రాజ్యాంగ ఇతర శక్తులు .వారి ఇంటికి వెళ్లి మరీ ప్రభుత్వము ఉన్న ఆన్లైన్ చేస్తారు. వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమించి కంచేవేసి సాగు చేసుకున్నా వారికి రక్షణ కల్పిస్తారు. ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకుపోరు. ఇంకా రెవిన్యూ చట్టంలోని లోసుగులను చెవిలో చెప్పి అక్రమాలను సక్రమంగా చేసుకునేందుకు మార్గాలు చెబుతారు. ఇవన్నీ అక్షర సత్యాలు. ఉమ్మడి కడప జిల్లా రాజంపేట మండలంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఆకిపాడు సోదరులు కబ్జా చేశారని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి ఫిర్యాదు చేశారు. సీఎం ప్రజా దర్బార్ లో వందల ఎకరాల భూకబ్జాపై వివరాలను అందజేశారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ కు పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ విచారణ ఆదేశించారు. ఆకేపాడు ప్రాంతంలో వందల ఎకరాల భూకబ్జాపై సీఎం విచారణకు ఫిర్యాదు చేసిన, కలెక్టర్కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఖివార్తఖి భూకబ్జాపై క్షేత్ర స్థాయిలో పరిశీలించింది. రికార్డులను శోధించింది .రెవిన్యూ అధికారులు నేతల ఆదేశాలకు అనుగుణంగా ఆన్లైన్ చేశారు. ప్రభుత్వ భూములు ఆన్లైన్ చేయడంలో చేతివాటం ప్రదర్శించారు. డబుల్ ఎంట్రీలు నమోదు చేశారు. ఒక భూమిని రెండుసార్లు అడంగల్ లో చేర్చి నేతలకు జీ హుజూర్ అన్నారు. అసైన్మెంట్ చట్టం ప్రకారం ప్రభుత్వ భూములు ఒక కుటుంబంలో ఒకే వ్యక్తికే దక్కే అవకాశం ఉంది.అయితే ఒక కుటుంబంలోని ప్రతి కుటుంబ సభ్యునికి ఎకరాల కొద్దీ భూములు దక్కి ఉన్నాయి. రెవిన్యూ రికార్డుల్లో కుప్పలు తెప్పలుగా కుటుంబంలో 100 ఎకరాలు కూడా కనిపిస్తున్నాయి. కనీసం 100 ఎకరాలు ప్రభుత్వ భూములు డబుల్ ఎంట్రీ కనిపించడం వెనుక పెద్ద కుట్రనే అని తెలుస్తోంది. సహకార సంఘాల రుణాల కోసం ఈ విధంగా డబుల్ ఎంట్రీలు వేశారా లేక ఎందుకు అనే విషయం అంతుచిక్కడం లేదు.



రాజంపేట మండలంలోని ఆకేపాడు, మందపల్లి శ్రీరంగరాజపురం రెవెన్యూ గ్రామాల పరిధిలో కనీసం 500 ఎకరాల భూములు ప్రత్యక్షం కబ్జా జరిగినట్లు తెలుస్తోంది. ఏకంగా ఖికొండలకే ఖిఆకేపాడు సోదరులు కంచె వేశారు. రాయచోటి రోడ్డు నుంచి ఆకేపాడుకు వెళ్లే దారిలో తమ్ముడు కుడివైపు ఆక్రమిస్తే అన్న ఎడమవైపు అటవీ స్థలాన్ని కొండలను ఆక్రమించి ఫెన్సింగ్ వేశారు. అన్నమయ్య ప్రధాన కాలువ సమీపంలో రాజులయ్య కొండ చుట్టూ రాజంపేట నియోజకవర్గ ముఖ్యనేత కనీసం వంద ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించే కంచే వేశారు. సీఎంకు, అన్నమయ్య జిల్లా కలెక్టర్కు ఈ భూమి ఆక్రమణలపై గూగుల్ మ్యాప్ లతో సహా ఫోటోలను ఫిర్యాదుకు జత చేశారు. కొంతవరకు బినామీ పేర్లతో కూడా భూములు కాజేశారని ఆరోపణలు ఉన్నాయి. అలాగే గుర్రాల కొండలో 50 ఎకరాల భూమి కబ్జా చేసి ముఖ్యనేతకు వరుసకు సోదరుడు ఎస్టేట్ కడుతున్నారు. అదేవిధంగా ఆయనే బోదా గుట్టలో అన్నమయ్య ప్రాజెక్టు ప్రధాన కాలువ, గాలేరు నగరి ప్రధాన కాలువ సమీపంలో 100 ఎకరాలు ప్రభుత్వ ఆక్రమించినట్లు సమాచారం. అంతేకాదు శ్రీరంగరాజపురం 30 ఎకరాలు ఈ అక్రమార్కుడే కబ్జా చేశాడు. ఇవ్వమని రెండు దశాబ్దాల క్రితం రాజంపేట మండలం ధనాసుపల్లె దళితవాడ పేదలకు కేటాయించారు. అయితే వారు అక్కడి నుంచి దీంతో ఆ భూమి ఆక్రమించి అరటి తోటలు , టేకు తోటలు సాగు చేస్తున్నాడు. సమీపంలోని అటవీ భూమి కూడా ఆక్రమించి ఉన్నట్లు సమాచారం. ఇక ముఖ్య నేత సోదరుడు గుర్రాల కొండ సమీపంలో 50 ఎకరాలు ఆక్రమించి ఫామ్ హౌస్ నిర్మించినట్లు తెలుస్తోంది. చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూములు ఆక్రమించి నిమ్మ , చీనీ తోటలు సమీపంలోని కొండ కింది భాగం వరకు సాగు చేసి ఫెన్సింగ్ వేశారు. ఇకపోతే శ్రీరంగరాజు పురం, ఆకేపాడు చెరువులు 100 ఎకరాల పైబడి కబ్జా చేసి పంటలు సాగు చేస్తున్నా అటువైపు వెళ్లే అధికారులు లేరు. ముఖ్యమంత్రికి ఒంటిమిట్టకు వచ్చిన సందర్భం గా ప్రజా దర్బార్లో ఫిర్యాదు చేసినా విచారణకు రెవిన్యూ అధికారులు వెళ్లేందుకు మీనమేషాకు లెక్కిస్తున్నా రంటే ఆ అక్రమా ర్కులను చూసి ఎంత భయపడుతున్నారో అర్థం చేసుకోవచ్చు.

## రాష్ట్రంలో వాయిస్ ఆఫ్ వాయిస్‌లెస్‌గా వైయస్సార్‌సిపి పని చేయాలి : మాజీ సిఎం వైఎస్ జగన్

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వాయిస్ ఆఫ్ వాయిస్‌లెస్ గా వైయస్సార్‌సీపీ పని చేయాలని ఆ పార్టీ అధ్యక్షుడు మాజీ సీఎం వైయస్ జగన్ నిర్దేశించారు. మంగళవారం తాడేపల్లిలోని వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుల సమావేశంలో జగన్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలన్నారు.. క్షేత్రస్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ, ప్రజాసమస్యలపై ఉద్యమించేందుకు సిద్దంగా ఉండేలా పార్టీని సమాయత్తం చేయాలని ఆయన ఆదేశించారు. కూటమి ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమై, ప్రజల గోడు పట్టించుకోని నిర్లక్ష్యం తాండవిస్తోందని, దీనిపై ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత పార్టీపై ఉందని జగన్‌గారు గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వారికి వైయస్ఆర్‌సీపీ అండగా ఉండాలనే కోణంలో పలు అంశాలు నిర్దేశించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుంటూ, కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలను సమాయత్తం చేయడంతో పాటు, పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. నియోజకవర్గ సమన్వయకర్త నుంచి మండల స్థాయి వరకు పార్టీ శ్రేణులు పూర్తి సమన్వయంతో పని చేయాలని కోరారు రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైంది. అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయి. బాధితులకు అన్యాయం జరుగుతున్న ప్రతిచోటా వైయస్ఆర్‌సీపీ ఉండాలని వైయస్ జగన్ సూచించారు. ప్రజలకు కూటమి పార్టీలు 143 వాగ్దానాలను ఇచ్చాయి. సూపర్ సిక్స్ కాస్తా గాలికి వదిలేశారు. గత వైయస్ఆర్‌సీపీ హయాంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, వాటి అమలు, ప్రజల జీవన ప్రమాణాల్లో తీసుకువచ్చిన మార్పులను మరోసారి గుర్తు చేసుకోవాలి. ఇప్పుడు వాగ్దానాల అమలు అనేది ఎక్కడా లేదు. రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు జరుగుతోంది. సంక్షేమ పథకాలు పేదలకు చేరువ కావడం లేదు. విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు.

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
**PUBLIC NOTICE**
ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.05.2025 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లో నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం # Door No. 12-60-6, First Floor, Upstair Manikanta Jewellers, B.C Road, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh - 530026. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తను బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
**VIZAG Arvog Branch : VIZA-97128, VIZA-86754, VIZA-65939, VIZA-66925, VIZA-38253, VIZA-29873, VIZA-05595, VIZA-36942, VIZA-12435.**
For More Details, Please Contact: VEERA BHADRARAO, Mobile : 8106610946
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
**PUBLIC NOTICE**
ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.05.2025 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లో నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం #24-29, Opp. Masid, Above Jio Office, Narasannapeta, Srikakulam Dist - 532421. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
**NARASANNAPETA VIZAG ARVOG BRANCH : NARA-70934, NARA-03859.**
For More Details, Please Contact : Veera Bhararao, Mob. : 8106610946
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
**PUBLIC NOTICE**
ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.05.2025 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లో నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం Kapileswarapuram Road, Ground Floor, 19-1-13, Ravulapalem Road, Mandapeta, Konaseema, Andhra Pradesh - 533308. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
**MANDATPETA ARVOG F : MAND-86610, MAND-59264, MAND-49409, MAND-34607, MAND-85207, MAND-62008, MAND-73095, MAND-15976, MAND-12147.**
For More Details, Please Contact : JOGESWARARAO NAVARA, Mobile : 7416735560
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

## పక్కా ప్రణాళికతో ప్రాథమిక విద్య అభివృద్ధికి చర్యలు

**చిత్తూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** ప్రాథమిక పాఠశాలలు అభివృద్ధి చెందితేనే ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ బలోపేతం అవుతుందని, ప్రభుత్వ పాఠశాలలు బలోపేతంకు రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళిక రచించి అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర యుటిఎఫ్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లా యుటిఎఫ్ కార్యాలయంలో మంగళవారం బదిలీల చట్టంపై జరిగిన అవగాహన సదస్సులో రాష్ట్ర యుటిఎఫ్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ ప్రాథమిక పాఠశాల వ్యవస్థను ఫౌండేషన్ పాఠశాల, బేసిక్ ప్రాథమిక పాఠశాల, మోడల్ ప్రాథమిక పాఠశాలగా మార్పు చేసిందన్నారు. ఫౌండేషన్ పాఠశాలలో ఒక రకంగా, బేసిక్ ప్రాథమిక పాఠశాలలో వేరువేరుగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకే కేటాయించడం పద్ధతికాదన్నారు. ఫౌండేషన్ పాఠశాలలో సైతం 1:2గా సెకండరీ గ్రేడ్ టీచర్లను విభజించాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో మిగులు ఉపాధ్యాయులను ఉన్నత పాఠశాలలో సమాంతర మీడియంను అమలు చేయడం ద్వారా సర్దుబాటు చేయాలని కోరారు. అలాగే అదనంగా ఉన్నత పాఠశాలలో డిసెండింగ్ అర్డర్‌లోనైనా సబ్జెక్టు టీచర్‌ని అలాట్ చేయాలన్నారు. అలాగే మోడల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో సంబంధం లేకుండా ఐదు మంది ఉపాధ్యాయులు, ఐదు తరగతి గదులు, ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బదిలీల చట్టం తీసుకురావడం యుటిఎఫ్ స్వాగతిస్తోందని, ఈ చట్టంతో బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా జరిగే అవకాశం వుంటుందన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. బదిలీలు, పదోన్నతులు, రేషనలైజేషన్ పారదర్శకంగా జరిగేలా యుటిఎఫ్ కృషి చేస్తోందని, ఏ ఒక్క ఉపాధ్యాయుడికి అన్యాయం జరుగకుండా పిల్లలకు నాణ్యమైన విద్య అందించే విధంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలన్నారు.

## శ్రీశైలం డ్యాం భద్రతపై డ్యామ్ సేఫ్టీ బృందం పరిశీలన

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్29,ప్రభాతవార్త** ఉభయ తెలుగు రాష్ట్రాలకు త్రాగు,సాగునీటికి భహుళార్ద సాదక ప్రాజెక్టుగా పేరుగాంచిన శ్రీశైలం జలాశయంను మంగళవారంనాడు నేషనల్ డ్యాం సేఫ్టి ఆధారిటి బృందం క్షేత్రస్థాయిలో పరిశిలించారు.వీరికి శ్రీశైలం డ్యాం చీఫ్ఇంజనీరు కబిర్‌బాషా ఘనస్వాగతం పలికారు.జలశయం స్థితిగతులపై ఎన్.డి.ఎస్.ఏ చైర్మన్ అనిల్ జైన్(న్యూడిల్లి)డ్యాం వ్యూ పాయింటు వద్ద డ్యాం ఎస్.ఈ శ్రీరామచంద్రమూర్తి,అధికారులతో సమావేశం అయి వివరాలను అడిగితెలుసుకున్నారు.2009 వ ఏడాదిలో జలాశయంకు సామర్థ్యంకు మించి అత్యాదిక క్యూసెక్కుల నీరు వచ్చిన సందర్భంగా డ్యాం రెడియల్ క్రస్ట్‌గేట్లకు ముందు ఉన్న ప్లంజుపూల్ వద్ద 100 అడుగుల మేర గోయ్యి పడడంతో జలాశయాలకు సంబందించి 2014వ సంవత్సరంలో సి.డబ్ల్యుసి నిపుణులు,పలు బృందాలు సందర్శించి పలు సూచనలు చేయడం జరిగింది.అదే విధంగా 2019వ సంవత్సరంలో గోవా ఎన్ఓసి(నేషనల్ ఇనిస్టిట్ ఆఫ్ ఓషనోగ్రఫీ నిపుణుల బృందం ప్లంజుపూల్ లోతుపై ఆండర్



డ్యాం స్థితిగతులను పరిశీలించిన ఎన్.డి.ఎస్.ఎ బృందం

వాటర్ సర్వే కూడా నిర్వహించడం జరిగింది.ఈక్రమంలోనే ప్లంజుపూల్ దగ్గర ఏర్పడ గోయ్యి వల్ల డ్యాం భద్రతకు ఇబ్బందులు ఏర్పాడుతునా ్నయని నిపుణుల బృందాలు ప్రభుత్వాలకు నివేదికలు

ఇవ్వడం కూడా జరిగింది.ఈ నేపధ్యాంలోనే నీటిపారుదలశాఖ అధికారులతో కలసి బృందం డ్యాం ముందుబాగాన ప్లంజుపూల్ వద్ద ఏర్పడిన గుంతను పరిశీలించారు.ప్రతి ఏడాది డ్యాం గేట్లను తేరిచి దిగువకు నీటిని వదులుతుండడంతో గోయ్యి మరింత పెరుగుతుంది.

## అమరావతిలో ప్రధాని పర్యటనకు ఏర్పాట్లు పూర్తి మంత్రి నారాయణ

**విజయవాడ ఏప్రిల్29 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాని మోదీ అమరావతి పర్యటన ఏర్పాట్లు దాదాపు 90 శాతం పూర్తయ్యాయని మంత్రి నారాయణ తెలిపారు. మిగిలిన పనులను రేపటికి పూర్తిచేస్తామని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. రూ.43 వేల కోట్ల పనులను ప్రధాని చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుంది. రాజధాని కోసం కేవలం 50 రోజుల్లో ఒక్క సమస్య కూడా లేకుండా రైతులు భూములు ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో రాజధాని కట్టాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సింగపూర్ సహకారంతో మాస్టర్ ప్లాన్ రూపొందించాం. 365 కి.మీ ట్రంక్ రోడ్లు, 1500 కి.మీ లే ఔట్ రోడ్లు నిర్మించేలా ప్లాన్ ఉంది. గతంలోనే రూ.41 వేలకోట్లకు పనులు ప్రారంభమయ్యాయి. 2019కు ముందు రూ.5 వేల కోట్ల బిల్లులు కూడా చెల్లించాం. గత ప్రభుత్వం రాజధానిపై మూడు ముక్కలాట ఆడింది. న్యాయపరమైన సమస్యలు లేకుండా ముందుకెళ్లేందుకు ఇంత సమయం పట్టింది. మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి చేస్తాం. సోమవారం అమరావతి ప్రాంత రైతులతో సీఎం రెండుగంటలపాటు మాట్లాడారు. 29 గ్రామాల రైతులను ప్రధాని సభకు రావాలని సీఎం స్వయంగా ఆహ్వానించారు. అమరావతిపై పార్లమెంట్‌లో చట్టం చేయాలని రైతులు కోరారు. ఈ అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారు అని నారాయణ తెలిపారు.

## కానిస్టేబుల్ నుంచి ఐపిఎస్ వరకు ఉదయ్ ప్రయాణం స్ఫూర్తిదాయకం

### - సిఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

**విజయవాడ ఏప్రిల్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం జిల్లాకు చెందిన ఉదయ్‌కృష్ణారెడ్డి కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ వరకు చేసిన ప్రయాణం అభినందనీయమని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ధైర్యం, అవిశ్రాంత కృషి ఉంటే ఏ కల కూడా పెద్దది కాదని ఉదయ్ రుజువు చేశారని సీఎం పేర్కొన్నారు. కష్టపడేవారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ అధికారిగా ఉదయ్ ఎదిగారని లోకేశ్ కొనియాడారు. ఆయన ప్రయాణంలో ధైర్యసాహసాలు, త్యాగం, అవిశ్రాంత సంకల్పం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా ఉల్లపాలేనికి చెందిన ఉదయ్‌కృష్ణారెడ్డి ఇటీవల వెల్లడైన సివిల్స్ ఫలితాల్లో 350వ ర్యాంక్ సాధించారు.



## కాణిపాకం సన్నిధిలో శ్రీలంక మాజీ ప్రధాని

**కాణిపాకం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త: శ్రీలంక** దేశ మాజీ ప్రధాని మహీందా రాజపక్సే మంగళవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.వారి వెంట ఆలయ సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## నేటి నుండి రామానుజుల అవతార మహోత్సవాలు

**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నేటి నుండి మేనెల 2వతేదీ వరకు భగవద్ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు జరగనున్నాయి. తిరుపతి అన్నమాచార్యకళామందిరంలో మూడురోజులపాటు సాయంత్రం 6గంటల నుండి రాత్రి 8.30గంటల వరకు భగవద్ రామానుజాచార్యులపై సాహితీ సదస్సు ,సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు. నేటి సాయంత్రం 5.30గంటలకు పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి మంగళశాసనాలతో రామానుజాచార్యుల అవతారోత్సవాలు ప్రారంభమవుతాయి. అనంతరం తిరుపతికి చెందిన ఆచార్య చక్రవర్తి రంగనాధన్ రామానుజాచార్ల వైభవంపై అనుగ్రహభాషణం చేస్తారు. భక్తిసంగీత కార్యక్రమాలు ఉంటాయి.

## మే 2నుండి మొగలిచెర్ల దత్తాత్రేయ ఆరాధన మహోత్సవాలు



**తిరుపతి,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** వైశాఖమాసంలో నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్లలో కొలువైన దత్తాత్రేయస్వామి ఆరాధన మహోత్సవాలు మూడురోజులు వేడుకగా జరగనున్నాయని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవనినాగేంద్రప్రసాద్ తెలిపారు.ఈ ఆరాధన మహోత్సవాల్లో మేనెల 2వతేదీ శుక్రవారం సాయంత్రం గ్రామోత్సవం, 3వతేదీ శనివారం కలశోత్సవం, స్వామివారి అభిషేకాలు, 4న ఆదివారం దత్తదీక్షాపరులచే పండరీ భజనలు, దత్త ఆరాధన ఉంటుందన్నారు.ఆరాధన మహోత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తులకు ఉచిత భోజన వసతి ఏర్పాటుచేయబడుతుందని తెలిపారు. భక్తులు దత్తాత్రేయస్వామి బృందావనం దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆరాధన మహోత్సవాలకు సంబంధించి 9908973699,91

### తిరుమలలో అధునాతన క్లీనింగ్ యంత్రం

**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతి నిధి:** పుణ్యక్షేత్రం తిరుమల ఆలయం పరిసరాలను ఎప్పటిక‌ప్పుడు శుభ్రంగా ఉంచడమేగాక ఈగలు,దోమలు కూడా వాలకుండా టిటిడి జాగ్రత్తలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేసే ఈ జర్మన్ టెక్నాలజీ యంత్రంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నేలభాగంపై పనిచేస్తూ శుభ్రత పాటిస్తోంది. ఇందులో 150లీటర్ల సామర్థ్యం నీటిని నిల్వచేసుకుని ముందుగా నీటిని వెదజల్లి ఆ తరువాత చిన్నపాటి ఇసుకరేణువులు ఉన్నా, గులకరాళ్ళు వంటి ధుమ్ము ఉన్నా పూర్తిగా శుభ్రం చేస్తుంది. వేసవికాలంలో భక్తులకు పూర్తి ఆరోగ్యపరిరక్షణకు కూడా టిటిడి చర్యలు తీసుకుంది. ఈ అధునాతన యంత్రం విరాళంగా అందించారని, దీని పనితీరు బావుందని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. మంగళవారం ఉదయం ఆలయం ముందు ప్రయోగాత్మకంగా పనితీరును పరిశీలించారు. ఇప్పటికే తిరుమలలో ధుమ్ము, మట్టి, చెత్త తొలగించే యంత్రాలు ఉన్నా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇదీ తయారైందని తెలిపారు. రాష్ట్ర సిఐడీ విభాగంలో 28 హోంగార్డుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఆసక్తి కల్గిన అభ్యర్థులు మే 1 నుండి 15 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**పంచాయతీరాజ్ విభాగం**
ఇ-ప్రాక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం.1/EE/PRI/NRPM/2025-26, తేది: 24.04.2025
పని పేరు: S రాయవరం మండలం యొక్క JV పాలెం GP యొక్క అంగులూరులో R&B రోడ్ నుండి సిగిరెడ్డి అప్పారావు (H) వరకు CC రోడ్ యొక్క నిర్మాణం. అంచనా ధర: రూ.10.00 లక్షలు. బిడ్ డౌన్‌లోడ్ 03.05.2025 తర్వాత. తదుపరి వివరాలకు http://www.apeprocurement.gov.in వీక్షించండి. ఫోన్ నెం: 9573245801.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PRI డివిజన్, నర్సీపట్నం
DIPR.No.16237/CL/Advt/1/1/2022-23, తేది: 29.04.2025

**VIJAYAWADA MUNICIPAL CORPORATION**
'E' Procurement Notice No. E6-105802/2025, Dt.29-04-2025
Construction Strom Water Drain in Iron Yard 43rd Division (Total 1 Work)-Est. Amount Rs.700.00 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen @ www.tender.apeprocurement.gov.in.
Sd/- For COMMISSIONER

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
**PUBLIC NOTICE**
ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.05.2025 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లో నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం 22-10-18/3, 1st Floor, Thalavarthy Vari Street, Opp. IDBI Bank, Bhimavaram - 534201. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
**BHIMAVARAM ARVOG BRANCH: BHIM-47975.**
For More Details, Call : VEERA BHADRARAO, Mob. : 8106610946
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
**PUBLIC NOTICE**
ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 05.05.2025 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లో నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం #13-1-190, Pappula Kondayya street, First floor, Balaram Complex, Opp. Venkatasai book Stal, Jangareddygudem, Eluru District AP - 534447. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
**Jangareddygudem Arvog :**
**JANG-09033, JANG-84334, JANG-55492, JANG-40267, JANG-92763, JANG-38716, JANG-82894, JANG-42485, JANG-84101, JANG-78671, JANG-80181, JANG-57414, JANG-78781, JANG-39880, JANG-13503, JANG-77716, JANG-57301, JANG-73936, JANG-54207.**
For More Details, Please Contact : Katepalli Mohan Pavan Sai Kishor, Mob. : 9550365550
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

ఇండియన్ బ్యాంక్ — **ఎం.వి.పి. కాలనీ శాఖ**
ప్లాట్ నెం.11, ఎం.ఐ.జి-1, సెక్టార్-2, ఎం.వి.పి.కాలనీ, విశాఖపట్నం-530017, ఫోన్: 0891-2520222
**స్వాధీనత ప్రకటన** రూలు 8(1) ప్రకారం
APPENDIX - IV (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ పెచ్చేటి రమేష్ నాయుడు (దరఖాస్తుదారు), తండ్రి : శ్రీ పి. పెద సత్తిబాబు మరియు శ్రీ పెచ్చేటి పెద సత్తిబాబు, తండ్రి : శ్రీ పి. అప్పల కొండ** వారు మా యొక్క **ఎమ్‌వీపి కాలనీ బ్రాంచ్‌కు** చెల్లించవలసిన **హోమ్ లోన్** యొక్క బకాయి మొత్తం **రూ. 18,04,784/-** (అక్షరాల పద్దెనిమిది లక్షల నాలుగు వేల ఏడు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.04-02-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.
ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది. 25-04-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది: 25-04-2025 నాటికి రూ. 17,90,274/-** (అక్షరాల పదిహేడు లక్షల తొంభై వేల రెండు వందల డెబ్భై నాలుగు రూపాయలు మాత్రమే) **తేది: 26-04-2025** నుండి + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.
**స్థిరాస్తి వివరములు**
**యజమాని పేరు: శ్రీ పెచ్చేటి పెద సత్తిబాబు:** విశాఖపట్నం జిల్లా, సబ్బవరం సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలో, విశాఖపట్నం డిస్ట్రిక్ట్, సబ్బవరం మండలం, పైడివాడ అగ్రహారం గ్రామం వద్ద అసైన్మెంట్ నెం.19, సర్వే నెం.74-12 లోని 146.66 చ॥గ॥ల నిర్మాణ స్థలం యావత్తు ఆస్తి విశాఖపట్నం (ఆర్.ఓ), సబ్బవరం ఎస్ఆర్ఓ వద్ద తేది.18.08.2016న రిజిస్టర్డు కాబడిన డాక్యుమెంట్ నెం.3530/2016 ప్రకారం కలదు. **స్థలం హద్దులు: తూర్పు:** పెచ్చేటి రమణమ్మ గారికి చెందిన ఇల్లు, **దక్షిణం:** ఎస్. సాయి గారికి చెందిన ఖాళీ భూమి, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** మీకు చెందిన ఖాళీ భూమి.
ప్రదేశం : ఎమ్‌విపి కాలనీ — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్
తేది : 25-04-2025

30-4Pg6exHMNWJQE.qxd:30-4Pg6exHMNWJQE.qxd 1/1/02 6:57 AM Page 1



# సిఎం చంద్రబాబు నేతృత్వంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి: మంత్రి సవిత

**విజయవాడ.ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటనను విజయవంతం చేద్దామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో కూటమి నాయకులతో మంగళవారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, ఆయితాబత్తుల ఆనందరావుతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మే రెండో తేదీన లక్ష కోట్ల రూపాయలతో చేపట్టనున్న అమరావతి రాజధాని పనులకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా శ్రీకారం చుడుతున్నామన్నారు. రాష్ట్రానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్రమోదీకి ఘన స్వాగత పలుకుదామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. మైలవరం నియోజక వర్గంలోని టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ప్రధాని పర్యటనను విజయం చేయాలన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏపీలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఏపీ అభివృద్ధికి ప్రధాని నరేంద్రమోదీ అండదండలు అందిస్తున్నారన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం అమరావతి రాజధాని అని అన్నారు. రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారమందిస్తోందన్నారు. 2014 రాష్ట్ర విభజన తరవాత ఏపీ రాజధాని లేకుండా అయిపోయిందన్నారు. అమరావతి ప్రాంత రైతులు ల్యాండ్ పూలింగ్ ద్వారా 34 వేల ఎకరాలు రాజధాని కోసం ఇచ్చారని, వారి త్యాగం మరువలేనిదని ధన్యవాదాలు తెలిపారు. ఆనాడు అమరావతి నిర్మాణానికి అసెంబ్లీ సాక్షిగా అంగీకరించిన జగన్... తరవాత పనులను అడ్డుకున్నారన్నారు. జగన్ అయిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించాడన్నారు. ఆయన అసమర్థ పాలనతో విసిగివేసారిన ప్రజలు...సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి జై కొట్టారన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు వరుసగా పెట్టుబడులు తెస్తున్నారన్నారు. ఏపీపై ప్రధాని నరేంద్రమోదీ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఆయన సహకారంతో అమరావతి రాజధాని పనులకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టనున్నారు. ఈ నెల రెండో తేదీన అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభానికి పీఎం నరేంద్రమోదీ రాష్ట్రానికి వస్తున్నారన్నారు. ఆయనకు కూటమి నాయకులు ఘన స్వాగతం పలకాలన్నారు. ఇందుకోసం మైలవరం నియోజక వర్గం నుంచి అధిక సంఖ్యలో కూటమి నాయకులు, ప్రజలు తరలిరావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రధాని నరేంద్రమోడి రాక ఆంధ్రప్రదేశ్ ప్రజలకు పండగలాంటిదని ఎంపీ కేశినేని చిన్ని అన్నారు.



ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతగానో సహకరిస్తోందన్నారు. పోలవరం, రాజధాని అమరావతి, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు, విశాఖ పరిశ్రమకు ఆర్థిక సాయం, రైల్వే జోన్ ఇలా ఎన్నో అభివృద్ధి పనులకు పీఎం నరేంద్రమోడీ పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. అమరావతి అభివృద్ధి చెందితే, మైలవరం నియోజక వర్గానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఏపీకి ఎంతో మేలు చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. టీడీపీకి మైలవరం కంచుకోటగా నిలిచిందని, నియోజక వర్గం నుంచి మోదీ పర్యటనకు 25 వేల మంది తరలిరావడం ఖాయమని ఎంపీ తెలిపారు. రాజధాని అభివృద్ధితోనే మైలవరం కూడా ప్రగతిపథం దూసుకుపోతుందని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తెలిపారు.

# పాక్‌కు అనుకూలరీతిలో మాట్లాడితే అక్కడికే వెళ్ళిపోండి : పవన్‌కళ్యాణ్

**విజయవాడ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త ప్రతినిధి:**మత ప్రాతిపదికన 26 మందిని చంపిన పాకిస్తాన్‌కు అనుకూలరీతిలో మాట్లాడటం సరికాదని,అలా మాట్లాడాలనుకుంటే ఆ దేశానికే వెళ్ళిపోవాలని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అన్నారు. మత ప్రాతిపదికన చంపడం సరికాదన్నారు. ఇటీవల జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి మంగళగిరి సికె కన్వెన్షన్ హాలులో నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదం,హింసపై అందరూ ఒకేలా స్పందించాలన్నారు. కాశ్మీర్,భారత్‌లో భాగమని, ఇలాంటి విషయాలపై ఓట్లు,సీట్లు కోసం మాట్లాడకూడదని చెప్పారు.కాశ్మీర్ భారత్‌లో భాగమని, ఇలాంటి విషయాలపై ఓట్లు, సీట్ల కోసం మాట్లాడకూడదని చెప్పారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలికి చెందిన మధుసూదనరావు కుటుంబానికి పార్టీ తరఫున రూ.50 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు. ఉగ్రఘటనలో జనసేన ఓ కార్యకర్తను కోల్పోయిందని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. సత్యం మాట్లాడాలంటే చాలా ధైర్యం కావాలని చెప్పారు. చనిపోయిన మధుసూదన్‌రావు ఎవరికి హాని చేశారని కుటుంబాన్ని తీసుకుని కశ్మీర్‌కు వెళ్తే చంపేశారని పవన్ అన్నారు. కశ్మీర్ మనది కాబట్టే అక్కడికి వెళ్లామని అలాంటే ఉగ్రవాదులు గుర్తింపుకార్డు అడిగి కాల్చి చంపారు మధు భార్య చెప్పారని పవన్ తెలిపారు. హిందువులకు ఉన్న దేశం ఇదొక్కటేనని పవన్ తెలిపారు. ఇక్కడ కూడా ఉండొద్దంటే ఎక్కడికి పోవాలని అన్నారు. యుద్ధ పరిస్థితులు వచ్చినా సిద్ధంగా ఉండాలని మత కలహాలు సృష్టించే వారిపై అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలని పవన్ కళ్యాణ్ అన్నారు. కశ్మీర్‌లో జరిగిందే ఆ ప్రకంపనలు మనకు తగిలాయని సరిహద్దు నియంత్రణ వద్ద విధులు చాలా కష్టమని అన్నారు. ఉగ్రవాదులను ఎలాంటి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం



కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. ఉగ్రవాదుల ఏరివేతలో ప్రతి ఒక్కరూ ఎన్డీయేకు మద్దతుగా నిలవాలి. దేశంలో సహనం ఎక్కువైంది అతి సహనం మంచిది కాదు. కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉండాలి. ఇప్పటికైనా ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి. తప్పు జరిగినప్పుడు తప్పు అని చెప్పాలి. ముస్లింలపై వివక్ష చూపిస్తే ఇంతమంది ఇక్కడ ఎలా ఉంటారు. శరణార్థులు దేశానికి అదనపు భారం.

# తిరుపతిలో భవనం నిర్మాణ కార్మికులు దుర్మరణం

**తిరుపతి,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరం శివార్లలోని మంగళం తుడ క్వార్టర్స్ లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఐదంతస్థుల భవనంపై నండి జారిపడి ముగ్గురు కూలీలు దుర్మరణం చెందారు. మరో కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఐదవఅంతస్థులో క్రకు కట్టిన తాడు తెగిపోవడంతోనే ప్రమాదశాత్తు ఈ విషాదసంఘటన మంగళవారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం మేరకు....తిరుపతి మంగళం క్వార్టర్స్ లో విశ్రాంత ఉపాధ్యాయుడు ఆండాళయ్య మూడంతస్థుల భవన నిర్మాణం కోసం తుడ అనుమతి పొందాడు. ఈ భవనం నిర్మాణం కోసం ఓ కాంట్రాక్టర్‌తో నిర్మాణ పనులు చేయిస్తున్నాడు. నిబంధనలకు విరుద్ధంగా ఐదంతస్థుల భవనం నిర్మాణం చేపట్టాడు. ప్రతిరోజూలాగే మంగళవారం ఉదయం కూడా నెల్లూరుజిల్లా పెళ్ళకూరు మండలంకు చెందిన భవన కార్మికులు బడితోట శ్రీనివాస్(39), ఒంగోలుకు చెందిన శ్రీకాళహస్తిలో ఉంటున్న కె.శ్రీనివాసులు(37),కె.వసంత్(35)తో బాటు మరో ముగ్గురు కార్మికులు ఐవ అంతస్థులో భవనం స్లాబ్ నిర్మిస్తున్నారు. ఈ పనులకోసం క్రసాయంతో తాడును కట్టుకుని ఉన్నారు. పనులు చేస్తుండగా ఉన్నఫళంగా క్రజారిపోవడంతో క్రిందపడ్డారు. ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఈ విషాద సంఘటనకు అక్రమనిర్మాణమే కారణంగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ గుర్తించారు. దీనికి కారణమైన కార్యదర్శిని సస్పెన్షన్ చేశారు. ఈఒపిఆర్‌డికి నోటీసులు ఇచ్చారు. సమాచారంఅందుకున్న అదనపు ఎస్పీ రవిమనోహరచారి, తిరుచానూరు సిఐ సునీల్‌కుమార్,పోలీసులు అక్కడకు చేరుకున్నారు. మృతదేహాలను తిరుపతి ఎస్వీ వైద్యకళాశాలకు తరలించారు.

# ఇండస్ట్రియల్ కారిడార్ల అభివృద్ధికి సహకరించండి

## -కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఇండస్ట్రియల్ కారిడార్ల అభివృద్ధి వేగంగా జరిగేందుకు పూర్తిగా సహకరించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై టి.జి భరత్ చర్చించారు. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నోడ్స్ హైదరాబాద్ బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద ఓర్వకల్ నోడ్, చెన్నై బెంగుళూర్ ఇండస్ట్రియల్ కారిడార్ కింద కృష్ణపట్నం నోడ్‌ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ నోడ్‌లకు రైల్



కనెక్టివిటీ కోసం అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో చర్చించి వినతిపత్రం అందజేశారు ఓర్వకల్ నోడ్ కింద దూపాడు రైల్వే స్టేషన్ నుండి ఓర్వకల్ మీదుగా బేతంచర్ల వరకు కొత్త కార్డ్ రైల్వే లైన్ అభివృద్ధి, ఓర్వకల్ పారిశ్రామిక నోడ్ వరకు రైల్వే సైడింగ్ 53 కిలో మీటర్లు అభివృద్ధి చేయాలని కోరారు. దీంతో పాటు కృష్ణపట్నం రైల్వే స్టేషన్ నుండి ఓబులవారిపల్లె కృష్ణపట్నం సెక్షన్ నుండి కృష్ణపట్నం పారిశ్రామిక నోడ్ వరకు రైల్వే సైడింగ్ 12 కిలోమీటర్లు అభివృద్ధి చేయాలన్నారు. ఓర్వకల్ మరియు కృష్ణపట్నం నోడ్‌లను ఆధునిక మౌలిక సదుపాయాలతో పాటు ఇంటిగ్రేటెడ్ మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులతో స్థిరమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థలుగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇవి అభివృద్ధి చెందితే 4 లక్షలకుపైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయనని చెప్పారు. అంతేకాకుండా విదేశీ పెట్టుబడులతో సహా సుమారు రూ. 55,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు.

# తూట్రాళ్లపల్లి వద్ద మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని అడ్డుకున్న పోలీసులు

**అనంతపురం, ఏప్రిల్ 29 (ప్రభాత వార్తా బ్యూరో)** అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి (వైసీపీ ), జేసీ ప్రభాకర్ రెడ్డి (టిడిపి) వర్గాల మధ్య మళ్ళీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. పెద్దవడుగూరు మండలం మండలం కండ్ల గూడూరు లో ఒక వైసీపీ నాయకుడు ఏర్పాటుచేసిన విందుకు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి వెళుతుండగా పోలీస్ అడ్డుకున్నారు. అదే ప్రాంతంలో మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి వస్తున్నాడని పోలీసులు చెబుతూ మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి అడ్డుకోవడం, డిన్నర్ కి వెళ్ళకుండా వెనక్కి పంపడం వివాదమైంది. పోలీసులతో మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి వాగ్వివాదానికి దిగి నిరసన చేయాల్సి వచ్చింది. ఈ సమయంలో అనంతపురం లో ఆర్డిటికీ మద్దతుగా అనంతపురంలో మాజీ ఎమ్మెల్యే, తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి ఒక కార్యక్రమంలో పాల్గొని పెద్దవడుగూరు మండలానికి వచ్చాడు. జేసీ గూడ తిరుగు ప్రయాణంలో కండ్ల గూడూరు కు రావడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి . పెద్దవడుగురు మండలం దిమ్మగుడిలో జెసి వాహనాలు వెళ్లకుండా పోలీసులు కట్టెలు అడ్డంపెట్టినట్లు సమాచారం. తూట్రాళ్ల పల్లె వద్ద నుంచి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని పోలీసులు వెనక్కి పంపడంలో ఆయన చివరకు ఎల్లనూరు మండలం మండలం తిమ్మంపల్లికి వెళ్లినట్లు తెలిసింది.. ఆ తర్వాత పెద్దవడూరు మండలం దిమ్మ గుడి నుంచి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని పెద్దపప్పూరు మండలం మీదుగా తాడపత్రి పట్టణానికి వెళ్లినట్లు సమాచారం. తాడపత్రి నియోజకవర్గంలో గత రెండు వారాలుగా ప్రశాంతంగా ఉన్న వాతావరణం మళ్లీ తీవ్ర రూపం దాల్చింది. దీంతో వైసిపి ,టిడిపి వర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మంగళవారం నియోజకవర్గంలోని యాడికి మండలంలో పర్యటించారు. నగరూరు గ్రామంలో వైసీపీ నాయకుడు బ్రహ్మానందరెడ్డి ఇంటిలో కొద్దిసేపు గడిపారు.

అక్కడ నుంచి వైసిపి నాయకుడు ఏర్పాటు చేసే విందుకు ఆ గ్రామస్తులు ఆహ్వానం మేరకు కండ్ల గూడూరు గ్రామానికి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి వెళ్తుండగా దారి మధ్యలో తూట్రాళ్లపల్లి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. కండ్ల గూడూరుకు వెళ్ళవద్దు


అని పోలీస్ అధికారులు హుకుం జారీ చేశారు. దీంతో ఆయన నిరసన వ్యక్తం చేస్తూ అక్కడే ఉన్న వంతెన మీద సుమారు ఎక్కువసేపు వైసిపి కార్యకర్తలతో కలిపి బైఠాయించారు.

# వివేకానంద హత్యకేసులో నిందితుల బెయిల్ పిటిషన్‌ను వాయిదా వేసిన సుప్రీం కోర్టు

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డికి మంజూరైన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో ఈరోజు విచారణ విచారణ జరిగింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన అదనపు అఫిడవిట్‌కు కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావాలని అవినాశ్ రెడ్డి తరపు న్యాయవాదులు సర్వోన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. ఈ అభ్యర్థనపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నాతో కూడిన ధర్మాసనం సానుకూలంగా స్పందించింది. కౌంటర్ దాఖలుకు సమయం ఇస్తూ, తదుపరి విచారణను జులై చివరి వారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. అయితే, అప్పటికి తన పదవీకాలం ముగియనున్నందున, ఈ కేసు విచారణను వేరొక ధర్మాసనానికి బదిలీ చేసే అవకాశం ఉందని జస్టిస్ ఖన్నా సూచనప్రాయంగా తెలిపారు. విచారణ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన తాజా దర్యాప్తు నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించింది. సీబీఐ అధికారి రాంసింగ్‌తో పాటు వివేకా కుమార్తె సునీతారెడ్డి, ఆమె భర్తపై గతంలో నమోదైన కేసు పూర్తిగా కక్షసాధింపు చర్య అని ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. ఇద్దరు పోలీసు అధికారులను అడ్డం పెట్టుకుని ఎంపీ అవినాశ్ రెడ్డే ఈ కేసును బనాయించారని ఆరోపించింది. అవినాశ్ రెడ్డి బెయిల్‌పై బయట ఉంటే సాక్ష్యాలను తారుమారు చేయడం, సాక్షులను ప్రభావితం చేయడం లేదా బెదిరించడం వంటివి చేస్తారనడానికి ఈ ఘటనే నిదర్శనమని ప్రభుత్వం తరపు న్యాయవాదితో పాటు, సునీత తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదించారు. అందువల్ల అవినాశ్ రెడ్డి బెయిల్‌ను తక్షణమే రద్దు చేయాలని వారు కోర్టును అభ్యర్థించారు. ఇరుపక్షాల వాదనలను నమోదు చేసుకున్న ధర్మాసనం, విచారణను వాయిదా వేసింది.

# ఆర్డీటీకి అండగా మేమున్నాం..

## - ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్‌ను కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి



మాంఛో ఫెర్రర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తదితరులు

**అనంతపురం అర్బన్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త** ఆర్డీటీ సంస్థకు విదేశీ నిధులు ఆగిపోయిన అంశం నేపథ్యంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆ సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్‌ను కలిశారు. అర్బన్ నియోజకవర్గ టీడీపీ నాయకులతో కలిసి ఆయన ఆర్డీటీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ మాంఛో ఫెర్రర్‌ను కలిసి ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్.సి.ఆర్.ఏ) రెన్యూవల్ కాకపోవడంపై చర్చించారు. గత 3 సంవత్సరాలుగా జరుగుతున్న పరిణామాలన్నింటిని తెలుసుకున్నారు. ఆర్డీటీలో ఇప్పటి వరకు నిధులు లేని కారణంగా ఆగుతున్న సేవా కార్యక్రమాలు గురించి ఆరా తీశారు. ఆర్డీటీ సంస్థ జిల్లాకు ఒక వరం లాంటిందని ఈ విషయంలో సంస్థకు మేము అండగా ఉంటామని మాంచోతో దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇప్పటికే జిల్లా ఎమ్మెల్యేలంతా చర్చించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబుని కలుస్తున్నట్టు వివరించారు. మే 2న ప్రధాని మోదీ రాష్టానికి వస్తున్న నేపథ్యంలో ఆయన దృష్టికి ఆర్డీటీ అంశాన్ని తీసుకెళ్తామని దగ్గుపాటి అన్నారు. ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అయి ఆ సంస్థ నిధులు యధావిధిగా వచ్చే వరకు తాము విశ్రమించమని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.

ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సరిపూటి రమణ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మినరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జె.ఎం. బాషా టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జత్వానీ కేసులో ఐపీఎస్‌ల పిటిషన్ల విచారణ మే 1కి వాయిదా

## -హైకోర్టులో పీఎస్ఆర్ పిటీషన్

**విజయవాడ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త ప్రతినిధి:** సినీనటి కాదంబరి జత్వానీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు తమపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఐపీఎస్ అధికారులు కాంతిరాణా తాతా,విశాల్‌గున్ని,అప్పటి ఏసిపి కె.హనుమంతరావు దర్యాప్తు అధికారి(ఐవో) ఎం.సత్యన్నారాయణ హైకోర్టులో దాఖలు చేసిన క్వాష్ పిటీషన్లపై విచారణ మే 1వ తేదీకి వాయిదా పడింది. సీఐడి తరపున పీపీ లక్ష్మీనారాయణ సమయం కోరడంతో విచారణను వాయిదా వేస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ ఉత్తర్వులు జారీ చేశారు.పిటీషనర్ల తరపున సీనియర్ న్యాయవాది శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ ఈ కేసులో నిందితునిగా ఉన్న ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులును తాజాగా అరెస్ట్ చేసి రిమాండుకు పంపారన్నారు. పిటీషనర్లవిషయంలో తొందరపాటు చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. తదుపరి విచారణ వరకు స్టే విధించాలన్నారు. హైకోర్టుకు ఇటీవల ఏజీ ఇచ్చిన హామీకి భిన్నంగా సిఐడీ వ్యవహరిస్తోందన్నారు. దీనిని న్యాయమూర్తి స్పందిస్తూ,ఏజీ గతంలో ఇచ్చిన హామీ పిటీషనర్లకు మాత్రమే వర్తిస్తుందన్నారు. హైకోర్టులో తదుపరి విచారణలోపు దర్యాప్తు నిమిత్తం పిటీషనర్లను విచారణకు పిలవబోమని, దర్యాప్తు పూర్తి చేసి అభియోగపత్రం దాఖలు చేయడానికి కొంత సమయంలో పడుతుందని మాత్రమే ఏజీ గతంలో కోర్టుకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆ హామీని మే 1 వరకు పొడిగిస్తున్నట్లు పేర్కొంటూ విచారణను వాయిదా వేశారు. మరో వైపు తనపై ఇదే కేసును కొట్టేయాలని కోరుతూ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు హైకోర్టులో పిటీషన్ వేశారు.

# సిబిఐ వలలో రైల్వే డిఓఎం

## - సోలాపూర్,హైదరాబాద్,గుంతకల్లులలో సోదాలు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 29,ప్రభాతవార్త** అవినీతి ఆరోపణలపై దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్‌లో డిఓఎంగా పనిచేస్తున్న ఓ అధికారిని మంగళవారం సిబిఐ అరెస్టు చేసింది. వివరాల్లోకి వెళితే : దక్షిణ మధ్య రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, చీఫ్ కంట్రోలర్‌ల నియామకాలకు సంబంధించి భారీఎత్తున లంచం డిమాండ్ చేసినట్లు సిబిఐకి ఫిర్యాదులు వెళ్లడంతో సదరు అధికారిపై నిఘా ఉంచినా సిబిఐ బృందం మంగళవారం సదరు అధికారి నుండి రూ.40వేలు నగదు, యుపిఐ రూపంలో మరో 1.25లక్ష లరూపాయలు కలిపి మొత్తం రూ.1.65లక్షలను సదరు అధికారి నలుగురు అభ్యర్థుల నుండి తన కుమారుడి బ్యాంకు ఖాతాలో బదలాయించినట్లు సిబిఐ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

ఇదిలా ఉండగా సదరు అధికారి కుమారుని బ్యాంకు ఖాతాలో రూ.31,62,500లు నగదు ట్రాన్‌సెక్షన్ జరిగినట్లు సిబిఐ గుర్తించింది. ఇందులో భాగంగా సోలాపూర్,హైదరాబాద్, గుంతకల్లులలో సోదాలు నిర్వహిస్తుంది. ఇందుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సిబిఐ వివరించింది.

# రాజధాని అమరావతి పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలి -బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలని, మే 2న ప్రధాని నరేంద్రమోడి సభను విజయవంతం చేసేందుకు ప్రతి నియోజకవర్గం నుండి వేలాదిగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు, కూటమి కార్యకర్తలు, నేతలు తరలిరావాలని రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మం త్రి సవిత పిలుపునిచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్ఎల్ఎస్ కళ్యాణ మండపంలో మంగళవారం సాయంత్రం స్థానిక ఎంఎల్ఏ, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ ఏర్పాటుచేసిన పార్టీ సమావేశానికి మంత్రి సవిత ముఖ్యఅతిధిగా విచ్చేశారు. జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే-మాదిగ కార్పొరేషన్ చైర్ మన్, ఉండవల్లి శ్రీదేవి, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అతిథులుగా పాల్గొన్నారు. గత ఐదేండ్లుగా ప్రజలు పడిన కష్టాలను గుర్తుచేసుకుని సిఎం చంద్రబాబునాయుడు కసిగా అమరావతి పునర్నిర్మాణ పనులు చేపడుతున్న సందర్భంలో నియోజకవర్గం నుండి టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు 20 వేల మందికి తగ్గకుండా హాజరుకావాలని విజ్ఞప్తిచేశారు. నేతలు నెట్టెం రఘురామ్, శ్రీరాం రాజగోపాల్, ఉండవల్లి శ్రీదేవి కూడా ప్రసంగిస్తూ ప్రధాని సభను జయప్రదం చేయాలని ఆకాంక్షించారు. ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్‌ను కృష్ణా జిల్లా కేంద్ర సహకార పరపతి బ్యాంక్ చైర్మన్‌గా సిఎం చంద్రబాబునాయుడు నియమించటం పట్ల కూటమి నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తంచేస్తూ మంగళవారం ఆయన నివాసంలో కలుసుకుని ఘనంగా సన్మానించారు. అతి త్వరలో ఆప్కాబ్ చైర్మన్ స్థానాన్ని సిఎం చంద్రబాబు కల్పిస్తారని నాయకులు, కార్యకర్తలు ఆశాభావం వ్యక్తంచేస్తూ రఘురామ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, నాయకులు శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం ధనుంజయ, నూకల కుమారరాజ, సాయిప్రసాదు, కట్టా వెంకటనరసింహారావు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, ఆచంట సునీత, కన్నెబోయిన రామలక్ష్మి, మేకా వెంకటేశ్వర్లు, వడ్లమూడి రాంబాబు, సీతరామయ్య, పలువురు బిజెపి, జనసేన నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# బొబ్బిలి మున్సిపల్ ్వచెర్మన్ ఖాతా టీడీపీ వశం

**బొబ్బిలి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త** నెలరోజులుగా బొబ్బిలి మున్సిపల్ ్వచెర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు సొంతగూటి కౌన్సిలర్లే జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎక్స్ అఫీషియో సభ్యులు ఆర్‌విఎస్‌కే రంగారావుతో పాటు పదిమంది వైసిపి కౌన్సిలర్లు పదిమంది టిడిపి కౌన్సిలర్లు కలిసి ప్రొసైడిరగ్ ఆఫీసర్ ఆర్డీవో రామ్మోహన్ రావు అధ్యక్షతన చేతులెత్తే కార్యక్రమం నిర్వహించారు వీరందరినీ లిఖితపూర్వకంగా సంతకాలు తీసుకొని ఆర్డిఓ అవిశ్వాస తీర్మానం ప్రకటించారు. మాజీ ్వచెర్మన్‌తో కలిసి 9మంది వైసీపీ కౌన్సిలర్లు హాజరై ఆర్డీవో ప్రకటించిన వెంటనే వెనుతిరిగి వెళ్లిపోయారు. నెల రోజులుగా జరుగుతున్న ఉత్కంఠ ముగిసింది. చక్రం తిప్పిన బేబీ నాయన టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నిక ఎప్పుడు జరుగుతుందో గెజిట్ వచ్చిన తర్వాత తెలుస్తుందని ఆర్డిఓ తెలిపారు.

# 'ద సిబిఎన్ వే ప్రిన్సిపిల్స్ ఆఫ్ విజనరీ లీడర్షిప్ 'పుస్తకాన్ని ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు'




**విజయవాడ ఏప్రిల29,ప్రభాతవార్త ప్రతినిధి:** "ద సీబీఎన్ వే ప్రిన్సిపిల్స్ ఆఫ్ విజనరీ లీడర్షిప్ "పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఇన్ఫోలోబ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ పసలపూడి సత్యేంద్ర రచించిన ఈ పుస్తకాన్ని సీఎం చంద్రబాబు సచివాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. చంద్రబాబు 75 ఏళ్ల ప్రయాణాన్ని పురస్కరించుకుని ఆయన విద్యాభ్యాసం, రాజకీయ నేపథ్యం, చేపట్టిన ప్రాజెక్టులు, ఐటీ పాలసీ, ఈగవర్నెన్స్, విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణలు, వృద్ధిరేటు పెరుగుదలకు తీసుకున్న చర్యలు, పీపీపీ విధానం, వ్యవసాయంలో సాంకేతికతను తెచ్చి రైతుల ఆదాయం పెంపుదల, బుడమేరు వరదల సమయంలో టెక్నాలజీ వినియోగించి బాధితులను ఆదుకున్న ఘటనలు, విజన్ 2020, విజన్ 2047 వంటి వాటి గురించి పుస్తకంలో సత్యేంద్ర వివరించారు. మొత్తం 3 విభాగాలుగా 15 అధ్యాయాల్లో పుస్తకాన్ని రచించారు. చంద్రబాబు తీసుకొచ్చిన ఐటీ కంపెనీల కారణంగా కాకినాడకు చెందినతాను హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగం పొందినట్లు సత్యేంద్ర వివరించారు. అవకాశాలను అందిపుచ్చుకుని తాను మేనేజింగ్ డైరెక్టర్ స్థాయికి ఎదిగినట్లు సత్యేంద్ర తెలిపారు.

# ప్రధాని పర్యటనకు ఏర్పాట్లు పూర్తి.

**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:**అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించేందుకు వచ్చే నెల 2వ తేదీన ప్రధాని మోదీ హాజరయ్యే సభకు భారీగా తరలివచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా వేదిక వద్దకు చేరుకునేలా 11 మార్గాలను సిద్ధం చేశామని మంత్రి నారాయణ తెలిపారు. 11 చోట్ల వాహనాల పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేస్తున్నామని ప్రయాణానికి ఇబ్బంది లేకుండా రూట్‌మ్యాప్‌ను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. అలాగే ట్రాఫిక్ జామ్ కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు అధికారులకు సీఎం ఆదేశాలిచ్చారని వివరించారు. ప్రధాని మోదీ సభ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు ఆదివారం ఉండవల్లిలోని నివాసంలో అధికారులు, మంత్రుల ఉన్నత స్థాయి కమిటీతో సమీక్షించారు. సమావేశ వివరాలను మంత్రి నారాయణ వివరించారు షెడ్యూల్‌లో స్వల్పమార్పులు: ప్రధాని రాకకు సంబంధించి షెడ్యూల్‌లో స్వల్పమార్పులు చోటు చేసుకున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 26 జిల్లాల ప్రజలూ తరలి రానున్నారని సుమారు 5 లక్షల మంది సభకు హాజరవుతారని తెలిపారు. అందుకు తగ్గట్టు అన్ని ఏర్పాట్లు చేయాలని, సభకు వచ్చే వారెవరికీ ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులను సీఎం ఆదేశించారని తెలిపారు. సభ జరిగే రోజు సాయంత్రం వాతావరణంలో స్వల్పంగా మార్పులు ఉండొచ్చనే సమాచారం ఉందని ఒకవేళ జల్లులు పడితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా సీఎం చంద్రబాబు సూచనలు చేశారని మంత్రి వివరించారు. 2వ తేదీ మధ్యాహ్నం 3:25 గంటలకు సచివాలయం హెలిప్యాడ్ వద్దకు ప్రధాని చేరుకుంటారు.

# కెనడా ఎన్నికల్లో లిబరల్స్‌కే విజయం

## మళ్లీ పిఎంగా మార్క్ కార్నీ

**టొరంటో, ఏప్రిల్ 29:** కెనడాలో సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో అధికార లిబరల్ పార్టీ విజయం దిశగా దూసుకెళ్తోంది. వరుసగా నాలుగోసారి అధికారం చేపట్టడం దాదాపు ఖాయంగానే కన్పిస్తోంది. దీంతో నూతన ప్రధానిగా మార్క్ కార్నీ మరోసారి బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల ప్రకారం లిబరల్ పార్టీ 145 స్థానాల్లో గెలుపొందగా మరో 20 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఇక, కన్జర్వేటివ్ పార్టీ 134 స్థానాలు దక్కించుకొని మరో 13 చోట్ల ముందంజలో కొనసాగుతోంది. ఫ్రాంకోయిస్ బ్లాంకెట్ నేతృత్వంలోని బ్లాక్ క్యూబికాయిస్ పార్టీ 22 సీట్లలో గెలిచి, మరో స్థానంలో ఆధిక్యంలో ఉంది. ఖలిస్థానీ అనుకూలుడైన జగ్మీత్‌సింగ్ ఈ ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. ఆయన నేతృత్వంలోని న్యూ డెమోక్రటిక్ పార్టీ నాలుగు స్థానాలు గెలిచి మరో 3 చోట్ల ఆధిక్యంలో ఉంది. దీంతో ఆయన పార్టీ అధ్యక్ష పదవి నుంచి దిగిపోయారు.

కెనడా పార్లమెంట్‌లోని హౌస్ ఆఫ్ కామన్స్‌లో మొత్తం 343 స్థానాలున్నాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 172 మంది సభ్యులు అవసరం. అయితే, లిబరల్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాకపోయినప్పటికీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. దీంతో మిత్రపక్షాలతో కలిసి మార్క్ కార్నీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇప్పటికే కన్జర్వేటివ్ పార్టీ నేత పియరీ పొయిలివ్రా ఓటమిని అంగీకరించారు. అమెరికాతో సుంకాల యుద్ధం, కెనడా యుఎస్‌లో 51వ రాష్ట్రంగా చేరాలంటూ ట్రంప్ బెదరింపుల వేళ ఈ ఎన్నికలు అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అటు భారత్‌తోనూ కెనడాకు దౌత్య విభేదాలు కొనసాగుతున్నాయి. దీంతో కొత్తప్రభుత్వం ఏర్పాటుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ యేడాది జనవరిలో జస్టిన్ ట్రూడో ప్రధాని పదవికి రాజీనామా చేయడంతో లిబరల్ పార్టీ సభ్యులు తదుపరి ప్రధానిగా మార్క్ కార్నీని ఎన్నుకున్నారు. ప్రధాని బాధ్యతలు చేపట్టిన కార్నీ ముంద స్తు ఎన్నికలకు వెళ్లారు. కెనడా కాలమానం ప్రకారం ఏప్రిల్ 28న పోలింగ్ జరగగా, ఆ వెంటనే ఓట్ల లెక్కింపు చేపట్టారు. ప్రస్తుతం ఫలితాలు వెలువడుతున్నాయి.




# సమితిలో మరోసారి పాక్‌ను ఏకిపారేసిన భారత్



**న్యూయార్క్, ఏప్రిల్ 29:** అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్‌కు భారత్ గట్టి షాక్ ఇచ్చింది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత్‌లో హింసకు పాల్ప డుతున్న పాకిస్థాన్‌పై ఐక్యరాజ్యసమితిలో విరుచుకుపడింది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నామని పాకిస్థాన్ మంత్రి బహిరంగంగా చెప్పారని ఎద్దేవా చేసింది. న్యూయార్క్‌లో ఉగ్రవాద అనుబంధ నెట్‌వర్క్ బాధితుల కార్యక్రమంలో ఐక్యరాజ్యసమితికి భారత డిప్యూటీ శాశ్వత ప్రతినిధిగా ఉన్న యోజన పటేల్ పాల్గొన్నారు. పహల్గాం దాడి ఘటనను ఆమె ప్రస్తావిస్తూ పాకిస్థాన్‌పై మండిపడ్డారు. 2008లో జరిగిన 26/11 ముంబయి దాడుల తర్వాత పహ ల్గాం ఉగ్రవాద దాడి అత్యధిక సంఖ్యలో ప్రాణ నష్టం జరిగింది. ఈ సీమాంతర ఉగ్రవాదానికి కొన్ని దశాబ్దాలుగా మేం బాధితులుగా ఉన్నాం. ఉగ్ర చర్యలతో బాధితులపై, సమాజంపై ఎలాంటి ప్రభావం ఉంటుందో మాకు తెలుసు. ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నామని, ఉగ్ర సంస్థలకు నిధులు సమీకరిస్తున్నామని ఇటీవల పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్వయంగా చెప్పిన మాటలను ప్రపంచం మొత్తం విన్నది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నామని వారు బహిరంగంగా పాకిస్థాన్ అంగకరించినా, ఎవరూ ఆశ్చర్యపోలేదు. పాకిస్థాన్ ఎలాంటి మోసపూరిత దేశమో మరోసారి స్పష్టమైంది. ఆ దేశం అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోంది. ఇకపై ప్రపంచం కళ్లు మూసుకుని కూర్చోదు. భారత్‌పై నిరాధార నిందలు వేయడానికి అంతర్జాతీయ వేదికలను పాక్ తరచూ దుర్వినియోగం చేస్తోంది. పహల్గాం ఉగ్రదాడిని ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో ఖండించారు. ఉగ్రవాదాన్ని అంతర్జాతీయ సమాజం ఎన్నటికీ అంగీకరించదుఖి అని యోజన పటేల్ హెచ్చరించారు. మరోవైపు భారత్ పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించడం కోసం శాంతియుతంగా మాట్లాడుకోవాలని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ అన్నారు. అందుకోసం ఎలాంటి మద్దతు ఇవ్వడానికైనా యుఎన్ సిద్ధంగా ఉందని సోమవారం గుటెర్రెస్ ప్రతినిధి కార్యాలయం తెలిపింది. భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న పరిస్థి తులపై తీవ్ర ఆందోళన చెందుతున్నాం. రెండు ప్రభుత్వాలు సంయమనం పాటించి, ఉద్రిక్తతలను నివారించాలి. ఎలాంటి సమస్యలైనా నిర్మాణాత్మక చర్చ ల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవచ్చని నేను నమ్ముతున్నా. ఇరు వైపులా ఉద్రిక్తత తగ్గించుకుని చర్చలను తిరిగి ప్రారంభించడానికి దోహదపడే చర్యలకు మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం అని గుటెరస్ తెలిపారు.

# పాక్‌కు వైమానిక దాడుల భయం.. రాడార్ వ్యవస్థల తరలింపు



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 29:** పహల్గాం ఉగ్రదాడితో భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. అలాగే తమపై భారత్ వైమానిక దాడులు చేయొచ్చని భయపడుతోన్న పాకిస్థాన్ ఆ దిశగా చర్యలు చేపడుతోంది. దాంతో నియంత్రణ రేఖ వెంబడి పాక్ బలగాలు అప్రమత్తమవుతున్నాయి. భారత్ వైమానిక దాడులను పసిగట్టడానికి సియాల్‌కోట్ ప్రాంతానికి పాకిస్థాన్ సైన్యం తన రాడార్ వ్యవస్థలను తరలిస్తున్నట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. అంతర్జాతీయ సరిహద్దుకు 58 కి.మీ. దూరంలో ఉన్న ఖోర్ కంటోన్‌మెంట్ వద్ద టిపిఎస్-77 రాడార్ సైట్‌ను ఏర్పాటు చేసింది. టిపిఎస్-77 మల్టీ-రోల్ (ఎంఆర్‌ఆర్) అనేది అత్యంత సామర్థ్యం గల రాడార్ వ్యవస్థ. ప్రపంచ వ్యాప్తంగా పరిస్థితులను గమనించేందుకు,ఎయిర్ ట్రాఫిక్ పర్యవేక్షణ కోసం ఉపయోగిస్తారు. గత వారం భారత్ రఫేల్ సహా ఫ్రంట్‌లైన్ ఫైటర్‌జెట్లు పెద్దఎత్తున సైనిక విన్యాసంలో పాల్గొన్నాయి. మరోవైపు మన నౌకాదళం ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంది. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి విదితమే. దీనికి భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తు న్నాయి. దీంతో గుబులుగా ఉన్న ఆ దేశం పిఒకెలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ఖాళీ చేయిస్తున్నట్లు తెలు స్తోంది. ఉగ్రవాదులను ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలిం చడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘావర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది. పహల్గాం ఘటన నేపథ్యంలో భారత్ ప్రతీకర దాడి చేపడుతుందని, త్వరలోనే ఇది జరిగేఅవకాశం ఉందని పాకిస్థాన్ రక్షణశాఖ మంత్రి ఖవాజా మహమ్మద్ ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. 'ఇప్పుడు అది (ప్రతీకారదాడి) జరగనున్న విషయం కాబట్టి మా బలగాలను అప్రమత్తం చేశారు. దాడులు జరిగే పరిస్థితుల్లో కొన్ని వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆ మేరకు చర్యలు తీసుకున్నాం' అని మంత్రి ఖవాజా ఆసిఫ్ ఓ వార్తసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. అయితే, తన అంచనాలకు దారితీసిన వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు.

# అయోధ్యలో 42 అడుగుల ఎత్తయిన ధ్వజస్తంభం

**అయోధ్య, ఏప్రిల్ 29:** అక్షయ తృతీయ 2025 నేపథ్యంలో అయోధ్య రామమందిరంపై జెండా పోల్ ను ప్రతిష్టించారు. ఆలయ శిఖరంపైన జెండా స్తంభాన్ని సాంప్రదాయల ప్రకారం కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ వెల్లడించారు. 42 అడుగుల పొడవైన ఈ స్తంభాన్ని హిందూ క్యాలెండర్ ప్రకారం వైశాఖ శుక్ల ద్వితీయ ముహూర్తంలో ఉదయం 8గంటలకు పెట్టినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ ఉదయం 6.30 గంటలకు ప్రారంభం కాగా, ఉదయం 8 గంటలకు పూర్తైనట్లు వివరించారు. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు.

**త్వరలోనే మండపాల నిర్మాణం పూర్తి:** మరోవైపు అయోధ్య రామమందిర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే ఏడు మండపాల నిర్మాణం పూర్తి కానున్నట్లు చంపత్ రాయ్ చెప్పారు. రామ్ దర్బార్‌లోని విగ్రహాలు మే నెలలో వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈశాన్య ప్రాంతంలో శివాలయం, నైరుతి మూలలో సూర్య దేవాలయం నిర్మిస్తున్నట్లు వివరించారు. 2025 అక్టోబర్ నాటికి అన్ని పనులు పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. కాగా, ఇప్పటికే అయోధ్య రామాలయ మొదటి అంతస్తులో సీత, లక్ష్మణ, హనుమాన్, భరత, శతృఘ్న సమేతుడైన శ్రీరాముని పాలరాతి విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయోధ్య అయోధ్య రామాలయంపై ధ్వజస్తంభం అయోధ్యలో రామయ్య దర్శనానికి వచ్చే భక్తుల రాకపోకలను మరింత సులభతరం చేసేలా 80 మీటర్ల పొడవున్న ఓ సొరంగాన్ని సిద్ధం చేశారు అధికారులు. ప్రదక్షిణ చేసుకునే భక్తులు, ఆలయానికి వచ్చే వారి మధ్య రద్దీ తలెత్తకుండా ఆలయానికి తూర్పు భాగంలో నేల మట్టానికి దాదాపు 15 అడుగుల దిగువన 80 మీటర్ల పొడవైన సొరంగాన్ని నిర్మించినట్లు చెప్పారు. ఈ సొరంగం గుండా ఒకేసారి 1.5 లక్షల మంది భక్తులు ఆలయ ప్రదక్షిణ చేయడానికి వీలు కలుగుతుందని చెబుతున్నారు. దేశంలో ఆలయ ప్రదక్షిణ కోసం నిర్మించిన అతి పెద్ద సొరంగం ఇదేనని అంటున్నారు. ప్రదక్షిణ కోసం 800 మీటర్ల పొడవైన గోడను నిర్మించే ప్రాజెక్టులోనే సొరంగం ఓ భాగమని వివరించారు. అక్టోబరు నాటికి సొరంగం పనులు కూడా 100 శాతం పూర్తవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



# అత్యాచార నిందితుడికి జైలులోనే అదే యువతితో పెళ్లి

**గంజాం, ఏప్రిల్ 29:** వరుడు సూర్యకాంత్ బెహెరా ఒక విచారణ ఖైదీ. అతడు రేప్ కేసులో నిందితుడు. వధువు మరెవరో కాదు. ఈ విచారణ ఖైదీపై అత్యాచార ఆరోపణలు చేసిన బాధిత మహిళ. ఈ ఇద్దరూ ఒడిశాలోని గంజాం జిల్లా కొడాలా సబ్ జైలు ప్రాంగణంలో ఉన్న హనుమాన్ ఆలయంలో పెళ్లి చేసుకున్నారు. హిందూ సంప్రదాయాలు, ఆచారాల ప్రకారం ఈ పెళ్లిఘట్టం జరిగింది. అదనపు జిల్లా జడ్జి నుంచి జైళ్లశాఖ డీజీకి ఆదేశాలు అందిన తర్వాతే ఈ వివాహాన్ని జైలు అధికారులు చేయించారు. పెళ్లి జరిగాక వరుడు జైలులోని తన సెల్‌లోకి తిరిగొచ్చాడు. వధువు తన అత్తవారింటికి వెళ్లి కొత్త జీవితాన్ని ప్రారంభించింది. కోర్టులో ఇంకా పెండింగ్ దశలోనే ఉన్న ఈ కేసుఆసక్తికరంగా మారింది. సూర్యకాంత్ బెహెరా ఒడిశాలోని పోలసర పోలీస్ స్టేషన్ పరిధిలోని గోచాబాది గ్రామస్తుడు. అతడు 2024 నవంబరు నుంచి కొడాలా సబ్ జైలులో విచారణ ఖైదీగా ఉంటున్నాడు. పెళ్లి చేసుకుంటానని చెప్పి తనపై అత్యాచారానికి పాల్పడ్డాడంటూ 22 ఏళ్ల యువతి సూర్యకాంత్‌పై ఆరోపణలు చేసింది. దీనిపై ఆమె పొలసర పోలీసులకు ఫిర్యాదు ఇచ్చింది. దీంతో పోలీసులు సూర్యకాంత్‌పై కేసు నమోదు చేసి, 2024 నవంబర్‌లో అరెస్టు చేశారు. సామరస్యంగా వివాదాన్ని పరిష్కరించుకునేందుకు అప్పటి నుంచి నిందితుడు, ఫిర్యాదు చేసిన యువతి కుటుంబాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. కొన్ని



నెలల తర్వాత ఈ చర్చలు ఫలించి, వారు ఒక ఒప్పందానికి వచ్చారు. నిందితుడు సూర్యకాంత్, బాధిత యువతి పెళ్లికి అంగీకరించారని కోర్టులో పిటిషన్ వేశారు. దీనికి కోర్టు అనుమతి ఇవ్వడంతో కొడాలా సబ్ జైలులో ఇద్దరికి పెళ్లి జరిపించారు. ఈ కేసులో కోర్టు తుది తీర్పును వెలువరించే వరకు నిందితుడు సూర్యకాంత్ జైలులోనే ఉంటాడు. ఈ వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకున్న తర్వాత నిందితుడు, బాధితురాలి కుటుంబాలు కోర్టుకు తమ వాంగ్మూలాలను సమర్పించాయి. ఇటువంటి తీవ్రమైన సమస్యలకు కూడా ఒక పరిష్కారాన్ని కనుగొనొచ్చని ఈ కేసు నిరూపించిందని సీనియర్ న్యాయవాది ప్రఫుల్ల కుమార్ మిశ్రా అన్నారు. ఈ వివాహంపై కొడాలా సబ్ జైలు జైలర్ తరణిసేన్ దేహురీ కీలక వ్యాఖ్యలు చేశారు. అత్యాచార కేసు నిందితుడు సూర్యకాంత్‌కు, ఈ కేసులోని బాధితురాలితో పెళ్లి జరిగింది. ఇద్దరూ ఇష్టపూర్వకంగానే వివాహం చేసుకున్నారు. అత్యాచార కేసుల్లో ఈ విధంగా వివాహాల ద్వారా నేరాన్ని తప్పించుకునే యత్నం చేయడం సరికాదు అనేది నా అభిప్రాయం అని వ్యాఖ్యానించారు.

# ప్రధాని మోడీ, కేజ్రీవాల్‌లు మాపార్టీకి క్షమాపణలు చెప్పాలి

## కాంగ్రెస్ ప్రతినిధి జైరామ్ రమేష్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:**కామన్వెల్త్ క్రీడల గురించి తమ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేసినందుకు ప్రధాన మంత్రి మోదీ, దిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. 2010 కామన్వెల్త్ క్రీడలకు సంబంధించిన కేసులో ఈడీ ముగింపు నివేదికను దిల్లీకోర్టు అంగీకరించింది. దీనిపై స్పందిస్తూ కాంగ్రెస్ సీనియర్‌నేత జైరాం రమేశ్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 2014కు ముందు ఆమ్ ఆద్మీపార్టీ, బీజేపీకలిసి 2జి, కామన్వెల్త్ గేమ్స్ వంటి కుంభకోణాలను సృష్టించి తమ పార్టీని అప్రతిష్టపాలు చేశాయని ఎక్స్‌వేదికగా జైరాం రమేశ్ అన్నారు. నిజాయితీపరులు,అంకితభావం కలిగిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, దిల్లీ మాజీ సీఎం షీలా దీక్షిత్‌పై తప్పుడు ఆరోపణలుచేశారని జైరాంరమేష్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 2జి కేసుకు సంబంధించిన నిజం ఇప్పటికే కోర్టులో బయటపడిందన్నారు. సోమవారం కామన్‌వెల్త్ క్రీడల కేసులో ఈడీ క్లోజర్ నివేదికను కోర్టు అంగీకరించిందని జైరాం రమేష్ పేర్కొన్నారు. కాబట్టి మోదీ, దిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ కాంగ్రెస్‌కు, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈడీ క్లోజర్ రిపోర్ట్‌పై స్పందిస్తూ 2జి, కామన్వెల్త్ గేమ్స్ వంటి కేసులు రాజకీయ వేధింపులని బీజేపీపై కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరా అన్నారు. వారి స్వంత వైఫల్యాల నుంచి దృష్టిని మళ్లించడానికి ఇలాంటి విమర్శలు చేశారని పేర్కొన్నారు. కోర్టు నిర్ణయం కేవలం చట్టపరమైన విజయం మాత్రమే కాదని, అసత్యాలను ప్రచారంచేసే రాజకీయ నేరారోపణ అని అన్నారు. సీబిఐ, ఈడీ రెండు క్లోజర్‌రిపోర్ట్ ఇచ్చాయి. తమవిచారణల్లో ఆరోణలను నిరూపించలేక పోయాయి. ఇప్పుడు ప్రధానమంత్రి మోదీ,అరవింద్ కేజ్రీవాల్ దేశ ప్రజలకు క్షమాపణలు చెబుతారా అని పవన్ ఖేరా స్పందించారు.

# జిప్‌లైన్ రైడర్ సెల్ఫీవిడియోతో మరింత కీలక సమాచారం

## పహల్‌గాం దాడిపై ఎన్ఐఎ అధికారుల విస్తృత సోదాలు

**శ్రీనగర్, ఏప్రిల్ 29:** పహల్‌గామ్ ఉగ్రదాడికి సంబంధించి ఓ కొత్త వీడియో వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఆ వీడియో పలు అనుమానాలకు తావిస్తోంది. అహ్మదాబాద్‌కు చెందిన ఓ పర్యాటకుడు జిప్‌లైన్‌పై రైడ్ చేస్తూ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. అందులో ఉగ్రదాడికి సంబంధించిన దృశ్యాలు రికార్డయ్యాయి. జిప్‌లైన్‌పై ప్రయాణిస్తూ అతడు కేరింతలు కొడుతుండగా కింద ఉన్న పర్యాటకులు కేకలు వేస్తూ పరుగులు తీస్తున్న దృశ్యాలు అందులో నిక్షిప్తమయ్యాయి. అంతేకాదు తుపాకీ శబ్దాలు కూడా వినిపించాయి. ఈ రైడ్‌కు ముందు జిప్‌లైన్ ఆపరేటర్ వ్యవహార శైలిపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 'అల్లాహూ అక్బర్' అంటూ మూడు సార్లు జిప్‌లైన్ ఆపరేటర్ అనడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈనేపథ్యంలో అతడిని విచారించేందుకు ఎన్ఐఎ సమన్లు జారిచేసినట్లు తెలుస్తోంది. మరోవైపు పెహల్‌గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ముష్కరుల కోసం కశ్మీర్ లోయలో వేట కొనసాగుతోంది. గత వారం రోజులుగా కశ్మీర్ లోయను సైన్యం జల్లెడపడుతోంది. ఈ క్రమంలో ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి.

ఉగ్రవాదులు చైనా మెసేజింగ్ యాప్ లను వాడినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. ఈ యాప్‌ల సాయంతోనే ఉగ్రవాదులు భారత సరిహద్దుకు ఆవల ఉన్నవారితో సమాచారాన్ని పంచుకున్నాయని, ఆదేశాలు అందుకున్నాయని వివరించాయి.ఈ యాప్‌లను 2020లో గల్వాన్ ఘర్షణ అనంతరం భారత్ నిషేధించిందని పేర్కొన్నాయి.

# గాడాంధకారంలో ఐరోపాదేశాలు



**మాడ్రిడ్, ఏప్రిల్ 28 :** ఐరోపా దేశాలైన స్పెయిన్, పోర్చుగల్, ఫ్రాన్స్‌లలో అంధకారం అలుముకుంది. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో జనజీవనం స్తంభించిపోయింది. ప్రజా రవాణా స్తంభించి భారీ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. విమానాల రాకపోకలకు తీవ్ర జాప్యం ఏర్పడింది. రైలు సర్వీసులు సైతం నిలిచిపోయాయి.ఆసుపత్రుల్లో సర్జరీలు ఆగిపోయాయి. మెట్రో రైళ్లలో ప్రయాణికులు చిక్కుబడిపోగా, నిలిచిపోయిన లిఫ్టులలోనుంచి బయటపడలేక చాలామంది అందులోనే ఉండిపోయారు. పవర్ గ్రిడ్‌ను పునరుద్ధరించేందుకు విద్యుత్తు పంపిణీ సంస్థలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో స్పానిష్, పోర్చుగీస్ ప్రభుత్వాలు అత్యవసర క్యాబినెట్ సమావేశాలు నిర్వహించాయి. స్పెయిన్‌కు ఈశాన్య సరిహద్దుల్లో ఉన్న ఫ్రాన్స్‌లోని కొంత భాగం కూడా తాత్కాలికంగా విద్యుత్తు సంక్షోభాన్ని ఎదుర్కొంది. ఫ్రాన్స్‌లో కొంతభాగంతోపాటు పోర్చుగల్ వ్యాప్తంగా విద్యుత్తు సరఫరా స్తంభించినట్లు ఆ దేశ విద్యుత్తు సరఫరా సంస్థ ఆర్‌ఈఎన్ ధ్రువీకరించింది. ఐరోపాలో గంటలపాటు విద్యుత్తు సరఫరా నిలిచిపోవడం వెనుక సైబర్‌దాడి ఉండే అవకాశం లేకపోలేదని స్పెయిన్, పోర్చుగల్‌లోని పవర్ గ్రిడ్ ఆపరేటర్లు వెల్లడించాయి. స్పెయిన్, పోర్చుగల్‌లోని ప్రధాన నగరాలను కలిపే యూరప్‌లోని పవర్ గ్రిడ్‌పై సైబర్ దాడి జరిగి ఉండవచ్చని స్పానిష్ అధికారులు చెప్పారు. అయితే దీన్ని నిర్ధారించడానికి తమ వద్ద ఆధారాలు లేవని వారు తెలిపారు. ఈ తీవ్ర విద్యుత్తు సమస్యకు కారణాలు ఏమిటో ఎవరికీ అంతుబట్టడం లేదని, సైబర్ దాడి జరిగి ఉండవచ్చన్న వాదనను కూడా తోసిపారేయలేమని వారు చెప్పారు. విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ కోసం విద్యుత్తు కంపెనీలతో పని చేస్తున్నట్లు స్పానిష్ గ్రిడ్ ఆపరేటర్ రెడ్ ఎలెక్ట్రికా ప్రకటించింది. మాడ్రిడ్ అండర్‌గ్రౌండ్ వ్యవస్థను ఖాళీ చేయిస్తున్నట్లు స్పానిష్ రేడియో స్టేషన్లు తెలిపాయి. ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయకపోవడంతో మాడ్రిడ్ సిటీ సెంటర్ వద్ద భారీగాట్రాఫిక్ జామ్ అయినట్లు కేడర్ సెర్ రేడియో స్టేషన్ తెలిపింది. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడానికి కారణాలు ఏమిటో అధికారులు వివరించలేకపోతున్నారు. సైబర్ దాడి జరిగే అవకాశాన్ని కూడా వారు తోసిపేయడం లేదు. మాడ్రిడ్ వీధులలో వందలాది మంది ఉద్యోగులు తమ ఆఫీసు భవనాల బయట నిలబడ్డారు. ముఖ్యమైన భవనాల వద్ద భారీగా పోలీసులను మోహరించారు. మాడ్రిడ్‌లోని నాలుగు ఆకాశ హర్మ్యాలలో ఒకదాన్ని ఖాళీ చేయించినట్లు సాక్షులు తెలిపారు. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో ఎక్కడికక్కడ ఆగిపోయిన మెట్రో కార్లు, ఎలివేటర్లలో వందలాది మంది ప్రజలు చిక్కుకుపోయినట్లు స్థానిక రేడియో తెలిపింది. దేశవ్యాప్తంగా ట్రాఫిక్ లైట్లు నిలిచిపోయినట్లు పోర్చుగీస్ పోలీసులు తెలిపారు. లిస్బన్, పోర్టోలో మెట్రోను మూసివేసినట్లు వారు చెప్పారు. రైళ్లు కూడా నిలిచిపోయినట్లు తెలిపారు. రైళ్లలోనే ప్రయాణికులు చిక్కుకుపోవడంతో సబ్‌వే స్తంభించిపోయినట్లు లిస్బన్‌కు చెందిన సబ్‌వే ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్ మెట్రోపాలిటనో డేలిబ్బోవా తెలిపింది. బ్యాకప్ జనరేటర్లతో లిస్బన్ విమానాశ్రయం పనిచేస్తున్నదని పోర్చుగల్ టాప్ ఎయిర్ వర్గాలు తెలిపాయి. దేశవ్యాప్తంగా విమానాల రాకపోకలలో తీవ్ర జాప్యం ఏర్పడినట్లు స్పెయిన్‌లో 46 విమానాశ్రయాలను నిర్వహిస్తున్న ఏఈఎన్ఏ వెల్లడించింది. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో ఇంటర్‌నెట్, టెలిఫోన్ సర్వీసులకు కూడా అంతరాయం ఏర్పడింది. అత్యవసర సర్వీసులకు ఫిర్యాదు చేసేందుకు సైతం ప్రజలకు ఫోన్, నెట్ సౌకర్యం లేకుండాపోయింది. విద్యుత్తు లేకపోవడంతో అన్ని వ్యవస్థలూ స్తంభించిపోయాయని లిస్బన్‌లో నివసించే ఓ 23 ఏళ్ల అనువాద విద్యార్థిని తెలిపింది. ఏం జరుగుతోందో, ఎందుకు విద్యుత్తు నిలిచిపోయిందో తమకు ఏమీ తెలియడం లేదని ఆమె చెప్పింది. ట్రాఫిక్ లైట్లు పనిచేయకపోవడంతో రోడ్లన్నీ ట్రాఫిక్‌తో బీభత్సంగా ఉన్నాయని, పరిస్థితి భయానకంగా ఉందని ఆమె తెలిపింది. పోర్చుగల్‌లోని దవాఖానల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. విద్యుత్తు లేకపోవడంతో మిసెరికోర్డియా దవాఖానలో ముందు జాగ్రత్తగా ఆపరేషన్లను రద్దు చేశారు. ప్రయాణికుల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆపరేషన్లను రద్దు చేసినట్లు పోర్చుగల్‌లోని 24 దవాఖానలను నిర్వహించే యూనియన్ ఆఫ్ పోర్చుగీస్ మిసెరికోర్డియాస్(యూఎంపీ) తెలిపింది. పోర్చుగల్, స్పెయిన్‌లోని అనేక మెట్రో స్టేషన్లను అధికారులు మూసివేశారు. సోల్ మెట్రో స్టేషన్‌తోసహా అనేక చోట్ల ఎలివేటర్లలో చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు అత్యవసర సర్వీసుల సిబ్బంది శ్రమిస్తున్నారు.

# క్రోమా షోరూంలో అగ్నిప్రమాదం



**ముంబై:** ముంబైలోని బాంద్రాలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంగళవారం తెల్లవారుజామున బాంద్రా వెస్ట్‌లోని లింక్ స్క్వేర్ షాపింగ్ మాల్ బేస్‌మెంట్‌లో ఉన్న క్రోమా షోరూమ్‌లో మంటలు చెలరేగాయి. క్రమంగా అవి షోరూమ్ మొత్తం వ్యాపించడంతో అగ్నికీలలు ఎగసిపడ్డాయి. మంటలు క్రమంగా మాల్ మొత్తానికి విస్తరించాయి. దీంతో ఆ ప్రాంతంలో భారీగా పొగలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని 12 ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపు చేసేందుకు రంగంలోకి దిగారు. ఉదయం 4.11 గంటలకు అగ్నిప్రమాదానికి సంబంధించిన సమాచారం అందిందని ముంబై ఫైర్ బ్రిగేడ్ వెల్లడించింది. రెండు గంటల్లోనే మంటలు బిల్డింగ్ మొత్తానికి ప్రమాదకర స్థాయికి వ్యాపించాయన్నారు. జీప్లస్3గా ఉన్న షాపింగ్ మాల్ భవనంలో మొదటి మూడు అంతస్తుల్లో క్రోమా షోరూమ్ ఉన్నదని చెప్పారు. దీంతో మంటలు వేగంగా బిల్డింగ్ మొత్తానికి వ్యాపించాయని తెలిపారు. 12 మోటార్ పంపుల సాయంతో సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందితోపాటు పోలీసులు సహాయక చర్యల్లో పాలుపంచుకున్నారన్నారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ఎవరూ గాయపడలేదని చెపారు.

# రెస్టారెంట్‌లో అగ్నిప్రమాదం: 22 మంది మృతి

**బీజింగ్, ఏప్రిల్ 29:** చైనాలో విషాదం చోటుచేసుకుంది. లియోనింగ్ ప్రావిన్స్‌లోని లియోయాంగ్ నగరంలో మంగళవారం ఒక రెస్టారెంట్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో 22 మంది మృతిచెందారు. మధ్యాహ్నం 12.25 గంటలసమయంలో రెస్టారెంట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో 22 మంది మృత్యువాతపడగా మరో ముగ్గురికి గాయాలైనట్లు అక్కడి మీడియా ప్రకటించింది. ఈ ప్రమాదానికి కారణాలుమాత్రం ఇంకా తెలియరాలేదు. ఈఘటనపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌స్పందించారు. ఈ ఘటనలో క్షతగాత్రులకు చికిత్స అందించాలని ఆయన ఆదేశించారు. ఈనెలలోనే చైనాలో ఈప్రమాదం రెండో అతిపెద్ద అగ్నిప్రమాదం. ఈనెలలోనే 9న నార్త్‌చైనాలోని హెబీ ప్రావిన్స్‌లోని ఓనర్సింగ్‌హోమ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 20 మంది వృద్ధులు మృతిచెందారు. చెంగ్డూ నగరంలోని లాంగ్షువా కౌంటీలోని నర్సింగ్‌హోమ్‌లో మంటలు చెలరేగిన సమయంలో 39 మంది వృద్ధులు భవనంలో ఉండగా 20 మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటన అప్పట్లో విషాదాన్ని రేకెత్తించింది.



# ఎన్‌కౌంటర్‌లో హతమైన ఉగ్రవాదిఫోన్‌లో మూసా ఫొటో

**శ్రీనగర్, ఏప్రిల్ 29:** జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేతలోభాగంగా గతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన ఒక ఉగ్రవాదినుంచి స్వాధీనంచేసుకున్న ఫోన్‌నుంచి పహల్గాం మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మూసా ఫోటో బయటపడింది. బైసరన్‌లోయ ఉగ్రదాడిలో పాల్గొన్న విదేశీ ఉగ్రవాదులు జమ్ముకాశ్మీర్‌లోకి చాలాకాలం క్రితమే ప్రవేశించినట్లు దర్యాప్తు వర్గాలు భావిస్తున్నాయి. సుమారు ఏడాదిన్నర క్రితమే ఒక ఉగ్రబృందం సాంబా కథువాలమధ్య సరి హద్దు కంచెను కత్తిరించింది. ఈ బృందంలో పహల్గాం దాడిలో పాల్గొన్న అలిభాయ్ అలియాస్ తాలా, హాసీమ్ ముసా అలియాస్ సులేమానీలు ఉన్నట్లు తేలింది. అప్పటి నుంచి వీరు పలుదాడుల్లో పాల్గొన్నారు. దీనితోనే చొరబాట్ల అంశం దర్యాప్తులో కీలకం అయింది. బిఎస్‌ఎఫ్ సీనియర్ అధికారిపై హోంశాఖ ఇందుకు సంబంధించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఆర్మీ, రాష్ట్రీయ రైఫిల్స్ బృందాలు అనంత్‌నాగ్‌లోని పర్వతశ్రేణుల్లో గాలింపును ముమ్మరంచేసాయి. సాంకేతిక ఆధారాలు, స్థానిక జాతుల సహకారంతో ఈవేట సాగుతోందని అధికారులు వెల్లడించారు.



# పహల్గాం ఉగ్రదాడి మృతులకుటుంబాలకు రూ.50 లక్షల పరిహారం

**ముంబయి, ఏప్రిల్ 29:** మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన ఆ రాష్ట్రపౌరులకు ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఆరుగురు మృతులకుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మంగళవారం వెల్లడించారు. దీంతోపాటు వారి కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వనున్నట్లు వివరించారు.మంగళవారం మహారాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వీటికికూడా కేబినెట్ ఆమోదం.హడాస్‌పూర్ నుంచి యావత్‌మల్ మధ్య రాష్ట్ర రహదారిని ఆరువరుసలుగా విస్తరించేందుకు ఆమోదం తెలిపింది. షిప్ యార్డ్, షిప్ రీసైక్లింగ్ అభివృద్ధి పనులకు ఒకే చెప్పింది.

## చందనోత్సవం ఏర్పాట్లను
# పరిశీలించిన జిల్లా కలెక్టర్
### వివిధ విభాగాల అధికారుల సమక్షంలో డ్రై రన్

అనువుగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్కడ నుంచి కొండపైకి అధికారులతో పాటు చేరుకున్న కలెక్టర్ అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను చూశారు. క్యూ లైన్లను, బారికేడ్లను, షామియానాలను, తాగునీరు, మజ్జిగ వితరణ కేంద్రాలను పరిశీలించారు. బస్ స్టాప్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న క్యూ లైన్ల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు, దేవస్థానం అధికారులకు దిశానిర్దేశం చేశారు. టిక్కెట్లను జాగ్రత్తగా స్కాన్ చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. రూ.300, రూ.1000, రూ.1500 క్యూ లైన్లలో వచ్చే భక్తులకు సూచనలు చేయాలని, ఎవరు ఎలా వెళ్లాలి అనే అంశాలపై తగినన్ని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. అనువంశిక ధర్మకర్త దర్శనాలు, తితిదే దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై దేవాదాయ శాఖ అధికారులకు సూచనలు చేశారు. ఎండ వేడిమి నుంచి భక్తులు ఇబ్బంది పడకుండా ఎక్కడికక్కడ షామియానాలు ఏర్పాటు చేయాలని, షామియానాలు లేని చోట కింద కాళ్లు కాలకుండా వైట్ పెయింట్ వేయాలని సూచించారు. దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా అనౌన్స్ చేయించాలని, విరివిగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. క్యూ లైన్లలో, హోల్డింగ్ ప్రాంతాల్లో తాగునీరు సమకూర్చాలని చెప్పారు. ఎక్కడికక్కడ వైద్య శిబిరాలు పెట్టాలని ఆదేశించారు. బయో టాయిలెట్లను తగినన్ని ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ప్రధాన ద్వారం గుండా ఆలయంలోకి చేరుకున్న ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. రూ.1000, రూ.1500 టిక్కెట్ల భక్తులు ఆలయంలోకి చేరుకునే మార్గాలను పరిశీలించారు. నిజరూప దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. వేదుగా ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పోలీసు సిబ్బంది చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.దేవాదాయ, పోలీసు, రెవెన్యూ, జీవీఎంసీ, వైద్యారోగ్య తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై వీఎంఆర్డీయే చైర్మన్ ప్రణవ్ సమీక్ష

**విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాత వార్త :**

ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులపై వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విధానాలకు అనుగుణంగా వి ఎం ఆర్ డి ఎ చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సామాన్య ప్రజలు మనపై ఎంతో నమ్మకం కలిగి ఇచ్చిన వినతులను సకాలంలో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, న్యాయ పరమైన చిక్కులు ఉన్నవాటిని మినహాయించి మిగతా వినతులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రణాళికా విభాగానికి అధిక శాతం నివాస స్థలాలకు సంబంధించిన సమస్యలే వస్తాయి కనుక వాటికి ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కమీషనర్ రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ప్రణాళికాధికారి శిల్పా, ప్రణాళికాధికారులు అరుణవల్లి, మౌనిక, సహాయక ప్రణాళికాధికారులు, పరిపాలనాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారానికి
# 1100 నంబర్‌కు ఫోన్ చేయండి
### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

(మొదటి పేజీ నుంచి)

యొక్క సమస్యలను నమోదు చేయవచ్చునని మరియు పెండింగ్ ఫిర్యాదుల స్థితి త్వరగా తెలుసుకోవచ్చునని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పౌరునికీ కాల్ సెంటర్ సేవలు అందుబాటులో ఉంటాయని, మీ సమస్యలకు పరిష్కారం కావాలంటే వెంటనే 1100 నంబర్‌కు ఫోన్ చేయవచ్చునని, అర్జీదారులు వారి యొక్క అర్జీ పరిష్కారం కాకున్నా మరియు అర్జీ సంబంధిత వివరములు తెలియకున్న 1100 కాల్ సెంటర్ ను సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదుదారులు గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## డీఎస్సీ, ఎస్జీటీ అభ్యర్థుల సమస్యల
# పరిష్కారానికి కృషి చేస్తా..

(మొదటి పేజీ నుంచి)

పొందిన ప్రతి అభ్యర్థి డి ఎస్ సి, ఎస్ జి టి పరీక్ష రాయడానికి పర్సంటేజ్ షరతులు లేకుండా అనుమతించాలని, డీఎస్సీ అభ్యర్థులకు బీసీ ఎస్సీ ఎస్టీలకు అనుమతించారు అందుకు ధన్యవాదాలు తెలిపారు. కానీ డీఎస్సీ ఓసీ లకు 50 శాతం మరియు ఎస్జీటీ వారికి ఓసి 50%, బీసీ ఎస్సీ ఎస్టీలకు 45 శాతం పర్సంటేజ్ షరతులు ఇంకా పెట్టి ఉన్నారు, ఇవి తక్షణమే తొలగించాలని అన్నారు.

### నక్కపల్లి జాతీయ రహదారిపై
# ఘోర రోడ్డు ప్రమాదం..
### లారీ ఢీ: ఒక వ్యక్తి మృతి.! - ముగ్గురికి తీవ్ర గాయాలు..



(నక్కపల్లి, ప్రభాతవార్త)



నక్కపల్లి జాతీయ రహదారిపై మంగళవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆ రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా.. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని పెద్దదొడ్డిగళ్ళు శివారు సీతంపాలెం గ్రామానికి చెందిన ప్రసాదుల భాస్కరరావు, మడక రమణ( శ్రీను), మేకల నాగేంద్ర, చందక మహేష్ లు ఎస్. రాయవరం మండలం సమీపంలో కర్రల్లోడు కోసం ట్రాక్టర్ పై బయలుదేరారు. నక్కపల్లి వారపు సంత దాటిన కొద్ది క్షణాల్లో కాకినాడ జిల్లా తుని నుంచి అనకాపల్లి వైపువస్తున్న గుర్తు తెలియని లారీ అదుపుతప్పి ట్రాక్టర్ను ఢీకొట్టింది.! ఢీ కొట్టిన మరుక్షణం ట్రాక్టర్ జాతీయాదారిపై బోల్తా పడి కొంత దూరం వెళ్లి జాతీయ రహదారి పక్కనే మేకలు మేపుతున్న మండలంలోని ఉపమాక శివారు సారిపల్లివాణిపాలెం గ్రామాలకు చెందిన మామిడి సత్తిబాబు (38), పైకి దూసుకుపోయింది. అక్కడికక్కడే సత్తిబాబు తీవ్ర గాయాలు పాలై మృతి చెందాడు. తన మేపుతున్న మేక కూడా ఆ ప్రమాదంలో మృతి చెందింది. ట్రాక్టర్ పై ఉన్న ప్రసాదులు భాస్కరరావు, మడక రమణ, మేకల నాగేంద్ర లు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలిసిన వెంటనే సిఐ కె. కుమార్ స్వామి, ఎస్సై సన్నీ బాబు ,హైవే పెట్రోలింగ్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని తెలుసుకొని గాయపడినవారిని హుటాహుటిన స్థానికులు సహకారంతో ఆసుపత్రికి తరలించారు. సత్తిబాబుని మృత్యు వెంటాడడంతో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బోరును విలపించారు. ఒక్కసారిగా అటు సీతంపాలెం ఇటు సారిపల్లి వాణి పాలెం గ్రామాల్లో విషాదఛాయలు అలముకున్నాయి. సంఘటన స్థలానికి మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ తో పాటు వైఎస్ఆర్ సీపీ మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, సర్పంచ్ గొర్ల నాగ అప్పలరాజు, ఎంపిటిసి గొర్ల గోవిందు, మాజీ ఎంపిటిసి గొన గాల రామకృష్ణ తో పాటు పలువురు చేరుకొని కుటుంబ సభ్యులకు ఓదార్చి గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పరారైన లారీని పట్టుకున్న ప్రయత్నంలో పోలీసులు నిమగ్నమయ్యారు.

## నైపుణ్యముంటే యువతకు
# అవకాశాల పంట

(మొదటి పేజీ నుంచి)


సభ్యుడు ఎమ్.శ్రీభరత్ పేర్కొన్నారు. ప్రముఖ సంస్థ అమర్‌రాజా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేధికగా మంగళవారం నిర్వహించిన ఉద్యోగమేళాలో ఆయన పాల్గొని ఉద్యోగ నియామకపు పత్రాలను అందజేశారు. పదవ తరగతి నుంచి ఇంటర్, ఐటిఐ నుంచి పాలిటెక్నిక్ వరకు అర్హత గల వారికి అమర్‌రాజా సంస్థ అవకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. పెద్ద చదువులు డిగ్రీలు చేతిలో ఉన్నా నైపుణ్యాలు లేక తడబడుతున్న యువతరం తగిన శిక్షణ ద్వారా అవకాశాలను పెంచుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు. యువతరం అమర్‌రాజా వంటి సంస్థలు ఇచ్చే శిక్షణ పొందడం ద్వారా అదనపు అర్హతలను సాధించాలని తద్వారా ఏ సంస్థల అయినా అవకాశాలు లభిస్తాయన్నారు. నైపుణ్య శిక్షణ కేంద్రాలు అందించే వివిధ శిక్షణ కార్యక్రమాల పనితీరును త్వరలో మదింపు చేస్తామని తెలిపారు. అమర్‌రాజా సంస్థలో ఉద్యోగాలు సాధించిన వారిని అభినందించారు. అంతకుముందు ఉదయం జరిగిన ఉద్యోగ మేళా ప్రారంభోత్స కార్యక్రమంలో గీతం ప్రో%-%వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు పాల్గొని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువతీ, యువకులకు దిశానిర్ధేశం చేశారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ పాల్గొని ప్రసంగించారు. అమర్‌రాజా సంస్థ నియామకపు విభాగం సీనియర్ అధికారి కళ్యాణ్ మాట్లాడుతూ విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎమ్.శ్రీభరత్ చొరవతో స్థానిక యువతకు అవకాశాలను కల్పించడానికి తమ సంస్థ ముందుకు వచ్చిందన్నారు. సంస్థ లో వివిధ ఉద్యోగఅవకాశాలు, పని సంస్కృతి, శిక్షణ కార్యక్రమాలు, నైపుణ్యం కనబరిచే వారికి అందించే ప్రోత్సాహకాలను వివరించారు. ఈ ఉద్యోగ మేళాకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి 3 వేల మంది యువత తమ పేర్లను నమోదు చేయించుకున్నారు. ఉదయం నుంచే యువత పెద్ద ఎత్తున గీతం ప్రాంగణానికి తరలివచ్చారు.ఇంటర్వ్యూల నిర్వహణకు గీతంలోని వివిధ విభాగాలలో ఏర్పాట్లు చేశారు. మొత్తం 1172 మందిని ఎంపిక చేసినట్లుగా అమర్‌రాజా ప్రతినిధులు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఇంత పెద్దఎత్తున ఒకే జిల్లాలో నియామకాలు జరిపి యువతను ఉద్యోగాలకు ఎంపిక చేయడం ఇదే ప్రథమం అన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కారానికే కమిటీలు

**విశాఖపట్నం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి పిటిషన్ కమిటీలు వేసామని డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణంరాజు తెలిపారు. మంగళవారం ప్రభుత్వ అతిథి గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఈ కమిటీ ఒక్కసారి కూడా సమావేశం ఏర్పాటు చేయలేదని అసెంబ్లీ పిటిషనర్ తొలి కమిటీ సమావేశం నిర్వహించామని కమిటీ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ అధికారులు కమిటీపై అవగాహన కల్పించాలని సూచించారు. వివిధ సమస్యల మీద ప్రజల తమ నియోజకవర్గ ఎమ్మెల్యే కు ఫిర్యాదు ఇవ్వవచ్చని చెప్పారు. ప్రజా కీలక సమస్యల మీద కమిటీ పరిశీలిస్తుందని ఫిర్యాదుల మీద అధికారుల నుంచి వివరాలు తీసుకొని సమస్యలకు పరిష్కారం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. భూ కబ్జాలు జరిగాయని భూ సమస్యల్లో వస్తున్నాయని నిత్య%శీ% కమిటీ పని చేస్తుందని స్పష్టం చేశారు. మరో ఏడు కమిటీలు మరికొద్ది రోజుల్లో ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు మాట్లాడుతూ పిటిషన్ కమిటీ మొదటి సమావేశం విశాఖ జరిగిందన్నారు. విశాఖలో చాలా భూసంస్లు ఉన్నాయని అవన్నీ కూడా ఈ పిటిషన్ కమిటీ పరిధిలోకి వస్తాయని తెలిపారు. నెలకు ఒకసారి ఈ కమిటీ సమావేశం ఉంటుందని అన్నారు. ఉత్తరం నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ ఈ పిటిషన్ కమిటీ పనితీరు ప్రజల్లో ప్రభావం చూపిస్తుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ప్రస్తావన రాని ప్రశ్నలు ఈ కమిటీ దృష్టిలో పెట్టవచ్చని అన్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ అసెంబ్లీలో పిటిషన్ కమిటీ చాలా పవర్ ఉంటుందన్నారు. కమిటీ ద్వారా అధికారులు జాబుదారుతనం ఉంటుందని కమిటీలో రెండు మూడు డిపార్ట్మెంట్లు కలిసి పరిష్కరించవచ్చని చెప్పారు. ఈ పది ఏళ్లలో పది లక్షల ఫిర్యాదులు వస్తే వాటిలో ఆరు లక్షల ఫిర్యాదులు రెవిన్యూ నుండే వచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండల రామకృష్ణ కే శ్రీధర్ రెడ్డి జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# చందనోత్సవానికి సర్వం సిద్ధం...



(మొదటి పేజీ నుంచి)



చేశారు. ఆరు క్యూ లు ఏకకాలంలో దర్శనం చేసుకునే విధంగా ఏర్పాటు చేశారు. నిజరూప దర్శనానికి రెండు లక్షల మంది వస్తారని అధికారం యంత్రాంగం అంచనా వేసిన అందుకు అనుగుణంగా సుమారు 25 వేల మందికి సరిపోయే క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. ప్రారంభంలో నాలుగు క్యూలైన్లు ఆలయంలో నీలాద్రి గుమ్మం వద్దకు వచ్చేసరికి ఆరు క్యూలో ఏకకాలంలో భక్తులు నిజరూప దర్శనానికి చేసుకొనేలా ఏర్పాటు చేశారు. ఈ విధంగా గంటకు 8,000 మంది భక్తులు దర్శనం చేసుకునే అవకాశం ఉంది. చందనోత్సవానికి వచ్చే భక్తులు దేవస్థానం ప్రత్యేక ఏర్పాటు చేసిన వాహనాలలో కొండపైకి తీసుకువెళ్లడం జరుగుతుంది. ఆర్టీసీ నుండి తీసుకున్న 52 బస్సులు దేవస్థానం ఏర్పాటు చేసిన ప్రైవేట్ బస్సులో మాత్రమే భక్తులు సింహగిరికి చేరుకునే అవకాశం ఉందని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు తమ వాహనాలను నిలుపుకోవడానికి ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. గోపాలపట్నం వైపు నుండి వచ్చే భక్తులు శ్రీనివాస్ నగర్ పాత గోశాల ప్రాంతాల పార్కింగ్ చేసుకునే వేపగుంట ప్రాంతం నుండి వచ్చే భక్తులు సింహగిరి చేరే అవకాశం ఉంటుందని చెప్పారు భక్తులు సమ వాహనాలు నిలుపుకోవడానికి ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. గోపాలపట్నం నుండి వచ్చే భక్తులు శ్రీనివాసరావు గారు పాత గోశాల ప్రాంతాల్లో పార్కింగ్ చేసుకోవడానికి వేపగుంట ప్రాంతాల నుండి వచ్చే భక్తులు సింహపురి కాలనీ పాత గోశాల పరిసర ప్రాంతాల్లో చేసుకోడానికి సూచించారు. మంగళవారం సాయంత్రం నుండి ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని ఆర్టీసీ బస్సులు మాత్రమే కొండపైకి అనుమతి ఇస్తారని తెలిపారు. చందనోత్సవానికి వచ్చిన విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేకమైన సమయాన్ని నిర్ణయించినట్లు అధికారులు ప్రకటించారు. బుధవారం సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు మాత్రమే వీరిని దర్శనానికి అనుమతి ఇస్తారని వారు చెప్పారు. భక్తులకు ఉచిత లడ్డు ప్రసాదం కూడా అందిస్తున్నట్లు ఈవో సుబ్బారావు ప్రకటించారు. వాలంటీర్లు సహకారంతో భక్తులకు త్రాగునీరు మజ్జిగతో పాటు ఇతర శీతల పానీయాలు పంపిణీ చేస్తున్నామని భక్తులు ప్రాంతాలు నీడ ఏర్పాటు చేశామని, వైద్య శిబిరాలు అంబులెన్సులో ఏర్పాటు చేశామని చెప్పారు. చందనోత్సవం సందర్భంగా పక్క ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు ప్రకటించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఉత్సవాన్ని పర్యవేక్షించడం జరుగుతుందని ఉద్యోగులు పోలీస్ సిబ్బంది నిబంధనలను అధిగమిచ్చి ప్రవర్తిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. స్వామివారి పరిసర ప్రాంతాలంతా సీసీ కెమెరాలతో పర్యవేక్షణ జరుపుతున్నట్లు కూడా చెప్పారు.



## నియోజకవర్గ పరిశీలకులుగా
## కదిరి బాబురావు



**విశాఖపట్నం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

వైసిపి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలములుగా విశాఖకు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు ను నియమించినట్లు కేంద్ర కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రకటన విడుదల చేసినట్లు పార్టీ కార్యాలయం తెలియజేశారు.

# వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి



**విశాఖపట్నం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

సముద్రంలో చేపల వేటకు వెళ్లి ఓ మత్స్యకారుడు మృతి చెందాడు. భీమునిపట్నం జోన్ బోయవీధికి చెందిన చింతపల్లి తాతారావు(60) అనే మత్స్యకారుడు సోమవారం నదీ సాగరసంగమం సమీపంలో చేపల వేటకు వెళ్ళాడు. అలల తాకిడికి ప్రమాదవశాత్తు మునిగిపోయాడు. ఇవాళ భీమునిపట్నం రూరల్ మండలం అన్నవరం బీచ్ లో తాతారావు మృతదేహం ఒడ్డుకు చేరుకుంది. మృతుడు తాతారావుకు ముగ్గురు కుమారులు ఉన్నారు .భీమిలి పోలీసులు కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మేయర్‌కు గంటా అభినందన



**విశాఖపట్నం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

జీవీఎంసీ మేయర్ గా ఎన్నికైన పీలా శ్రీనివాసరావు మంగళవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో అధునాతన మౌలిక సౌకర్యాలు అందుబాటులోకి తీసుకు రావాలని గంటా సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి వారి మన్ననలు పొందాలని చెప్పారు. శాలువా కప్పి పీలా శ్రీనివాసరావును సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పి.వి.నరసింహం, బల్ల శ్రీను, టీడీపీ నాయకులు మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు పాల్గొన్నారు.ఖ

## చందనోత్సవములో పారిశుధ్యం,
## తాగునీరుపై ప్రత్యేక దృష్టి సారించండి.

### భక్తుల సౌకర్యార్థం 193 పాయింట్లలో తాగునీరు, పారిశుధ్య నిర్వహణ,
### తాత్కాలిక టాయిలెట్లు, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు
### నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



**విశాఖపట్నం ఏప్రిల్ 29: ప్రభాతవార్త**

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారిశుద్ధ్య నిర్వహణ , తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాటు తదితర అవసరమగు ఏర్పాటును సక్రమంగా జరిగేటట్లు చూడాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఏప్రిల్ 30 బుధవారం జరిగే సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవం సందర్భంగా జీవీఎంసీ అధికారులతో కలిసి సింహాచలం కొండపై జీవీఎంసీ చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ చందనోత్సవం సందర్భంగా లక్షలాదిమంది భక్తులు శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుంటారని వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా జీవీఎంసీ తాగునీరు, పారిశుద్ధ్యం మొదలైన ఏర్పాట్లు చేయడమైనదని తెలిపారు. 8వ జోన్ 98 వార్డు పరిధిలోని దేవస్థానం పరిసర ప్రాంతాలైన 9చోట్ల రాజగోపురం ,పి ఆర్ ఓ ఆఫీస్, అన్నదానం ,తొలి పావంచ మార్గం, అడివివరం కూడలి వరకు పారిశుధ్య పనులు నిర్వహించుటకు 1350 మంది పారిశుద్ధ్య కార్మికులు ఏప్రిల్ 29వ తేదీ నుండి మే 1వ తేదీ వరకు మూడు రోజులలో ఆరు షిఫ్టుల ద్వారా సేవలు అందిస్తారని అలాగే అన్ని ప్రాంతాలలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయం వార్డు శానిటరీ కార్యదర్శులు, శానిటరీ సూపర్వైజర్లు దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తారని తెలిపారు. భక్తులకు తాగునీరు అందించే సిబ్బంది డ్రెస్ కోడ్ తో మంచి సేవలు అందించాలని, సిబ్బంది సక్రమంగా పని చేసేందుకు ముగ్గురు పర్యవేక్షకులను ఏర్పాటు చేయాలని అలాగే వారిపై ఒక కంట్రోలింగ్ ఆఫీసర్ను ఉన్న పర్యవేక్షకులకు అదనంగా ఏర్పాటు చేయాలని, ఈ పర్యవేక్షణకు ప్రత్యేకంగా అధికారులకు అదనపు వైర్లెస్ సెట్ లను సమకూర్చాలని, అలాగే సింహాచలం కొండపై తాగునీరు కొరకు ఇబ్బంది లేకుండా అదనంగా ఆరు నీటి ట్యాంకర్ల ను స్టాండ్ బై ఉండేటట్లు ఏర్పాటు చేయాలని ప్రధాన ఇంజనీర్ పి శివప్రసాద్ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ లను మేయర్ ఆదేశించారు. చందనోత్సవం సందర్భంగా ఎండలు ఎక్కువగా ఉన్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా 193 పాయింట్లలో 20 లీటర్లు చొప్పున 5600 వాటర్ కేన్లను ఏర్పాటు చేయడంతో పాటు 56 వేలు అర లీటర్ వాటర్ బోటల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. 21 ప్రాంతాలలో 401 తాత్కాలిక టాయిలెట్లు, 5 మొబైల్ టాయిలెట్లు,5 డంపర్ బిన్లు 20 కంపాక్టర్ బిన్నులు 60 లీటర్ల తో ఉన్న 130 బిన్నులు మరియు భక్తుల ఆరోగ్యరీత్యా వారికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులోకి ఉంచామని మేయర్ తెలిపారు. సింహాచలం పరిసర ప్రాంతాలలో దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయడం జరుగుతుందని మేయర్ తెలిపారు. అనంతరం సేవలకు సిద్ధంగా ఉన్న జీవీఎంసీ ఏర్పాటు చేసిన సిబ్బందితో మాట్లాడుతూ సేవలులో అలసత్వం వహించకుండా వారు అందించే సేవ భక్తి మార్గంగా ఉండాలంటూ సూచిస్తూ, వారికి అవసరమగు వాటిని ఏర్పాటు చేయాలని , ఈ చందన సు కార్యక్రమంలో జీవీఎంసీ చేస్తున్న ఏర్పాటు ఇబ్బందులు లేకుండా ప్రజల సౌకర్యార్థం చేస్తున్న సేవలను నిత్యం పర్యవేక్షణ అధికారులు పర్యవేక్షిస్తూ తగిన ఏర్పాట్లను చేయాలని ప్రధాన వైద్యాధికారికి , ఇతర అధికారులకు మేయర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ టి శివ ప్రసాద్ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, జోనల్ కమిషనర్లు కనకమహాలక్ష్మి, బి.రాము, డిసిఆర్ ఎస్ .శ్రీనివాస్, పర్యవేక్షక ఇంజనీర్లు సంపత్ కుమార్, కేవీఎన్ రవి,, కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీధర్, శాంతిరాజ్, మురళీకృష్ణ, ఏసీపి శాస్త్రి , అందరు సహాయక వైద్యాధికారులు , 98వ వార్డు కార్పొరేటర్ వరాహ నరసింహం తదితరులు పాల్గొన్నారు

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

వార్త

బుధవారం 30 ఏప్రిల్ 2025






# చందనోత్సవానికి సర్వం సిద్ధం

- రెండు లక్షల మంది భక్తులు పాల్గొంటారని అంచనా
- ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారుల చర్యలు





**సింహాచలం , మార్చి 29 ప్రభాతవార్త :**

వైశాఖ శుద్ధ తదియ (అక్షయ తృతీయ) నాడు జరిగే చందనోత్సవానికి ఉత్తరాంధ్రతో పాటు దక్షిణ భారతదేశము నుండి కూడా భక్తులు భారీ ఎత్తున చేరుకుంటారు. స్వామివారి నిజరూప దర్శనం చేసుకుంటే తమ జన్మ ధన్యమవుతుందని నమ్ముతారు. స్వామివారి నిజరూప దర్శనంలో భాగంగా వేద పారాయణలు, నాదస్వర మేళ తాళాల నడుమ వైదిక పెద్దలు వెండి బొరుగులతో శ్రీ గంధాన్ని వలచి వరాహ నరసింహుడిని నిజరూపంలోకి తీసుకువస్తారు. దేవాలయంలో సనాతనంగా వస్తున్న ఆచారాన్ని అనుసరించి అనువంశిక ధర్మకర్తలు పూసపాటి అశోక్ గజపతిరాజు కుటుంబం సమేతంగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి తొలి దర్శనం చేసుకుంటారు. అనంతరం వేగో జామున నాలుగు గంటల నుండి భక్తులకు స్వామివారి దర్శనం ఏర్పాటు చేస్తారు. అయితే తెల్లవారి జాము నాలుగు గంటల నుండి నీలాద్రి గుమ్మం నుండి మాత్రమే దర్శనాలు అనుమతించుతున్నట్లు అధికారులు తెలిపారు. చందన యాత్రకు తరలివచ్చే భక్తుల కోసం దేవస్థానం భారీ ఏర్పాట్లు చేసింది.

సింహాచలం చంద్రయాత్రను ప్రతిష్ఠాత్మక తీసుకొని రాష్ట్ర పండుగ ప్రకటించిన ప్రభుత్వం ఉత్సవ నిర్వహణకు నలుగురు మంత్రుల బృందాన్ని నియమించి ఉన్నత స్థాయి అధికారులు దగ్గరుండి పర్యవేక్షించునున్నారు. మంత్రుల బృందం ఇప్పటికే ఏర్పాట్లు పరిశీలించి సమీక్ష సమావేశాలు నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశాన్ని సూచించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ నగర పోలీస్ కమిషనర్ దేవాదాయ శాఖ కమిషనర్ అధికార వర్గాలతో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూసేందుకు అన్ని కోణాల నుండి యంత్రాంగాన్ని సంసిద్ధం

మిగిలింది 6లో..






### చందనోత్సవం ఏర్పాట్లను
# పరిశీలించిన జిల్లా కలెక్టర్
### వివిధ విభాగాల అధికారుల సమక్షంలో డ్రై రన్

**విశాఖపట్టణం, ఏప్రిల్ 29, ప్రభాత వార్త :**

సింహాచలం శ్రీ వరహ లక్ష్మీనరసింహ స్వామివారి చందనోత్సవం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంగళవారం ఉదయం పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, ఇతర డిప్యూటీ కలెక్టర్లు, సింహాచలం ఈవో, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ., ఇతర అధికారులతో కలిసి చందనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అక్కడ పరిస్థితులను గమనించి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏర్పాట్లను సమీక్షించే నిమిత్తం డ్రై రన్ నిర్వహించిన అధికారులు అక్కడ పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించారు. చందనోత్సవం రోజున ఏయే శాఖల అధికారుల ఎలాంటి చర్యలు తీసుకోవాలని అనే అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఏర్పరచుకున్నారు. కొన్ని అంశాలపై కలెక్టర్ ఆయా విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముందుగా కొండ దిగువున కొత్త ఘాట్ రోడ్డులో, న్యూ గోశాల రోడ్లో, పాత గోశాల రోడ్లలో ఏర్పాట్లను పరిశీలించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కొండ దిగువున, హెూల్డింగ్ పాయింట్లలో వేచి ఉండేందుకు

వివరాలు 6లో..



## ఫిర్యాదులపై వీఎంఆర్డీయే చైర్మన్ ప్రణవ్ సమీక్ష

6 లో..

### నైపుణ్యముంటే యువతకు
# అవకాశాల పంట
### అమర్‌రాజా ఉద్యోగ మేళాలో విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్



**విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాత వార్త :**

నైపుణ్యాలు లేకపోతే చేతిలో డిగ్రీ పట్టా ఉన్నా గౌరవ ప్రధమైన ఉద్యోగాలు సాధించడం ప్రస్తుత రోజులలో యువతకు అవరోధంగా మారుతుందని గీతం అధ్యక్షుడు మరియు విశాఖ పార్లమెంట్

తరువాయి 6లో..



### నక్కపల్లి జాతీయ రహదారిపై
## ఘోర రోడ్డు ప్రమాదం..

- మిగతా 6 లో..

లారీ ఢీ: ఒక వ్యక్తి మృతి.! - ముగ్గురికి తీవ్ర గాయాలు..



### ప్రజల సమస్యలను
## పరిష్కారానికే కమిటీలు

6 లో..

త్వరలో మరో ఏడు కమిటీలు

అధికారులు ప్రజలకు కమిటీపై అవగాహన కల్పించాలి

వైసిపి హయాంలో ఒక్క సమావేశం కూడా నిర్వహించలేదు.

డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు



## వై.యస్ జగన్‌ను కలిసిన కె.కె రాజు



**విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాత వార్త :**

రాష్ట్రంలోని అన్ని జిల్లాల పార్టీ అధ్యక్షులతో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. అనంతరం విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా వై.యస్ జగన్ ని కలిసి శాలువాతో సత్కరించి కెకె రాజు ధన్యవాదములు తెలిపారు.

### సమస్యల పరిష్కారానికి
## 1100 నంబర్‌కు ఫోన్ చేయండి
### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి, ఏప్రిల్ 29, ప్రభాత వార్త :**

మీ ఫిర్యాదులు నమోదు చేయాలనుకుంటున్నా, లేదా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవాలనుకుంటున్నా తక్షణమే 1100 నంబర్‌కు ఫోన్ చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రజలు తమ సమస్యలను తెలియజేసుకొనుటకు, పెండింగ్ అర్జీల పరిస్థితి తెలుసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం కాల్ సెంటర్ నెంబర్ ఏర్పాటు చేయడమైనదని, కాల్ సెంటర్ నెంబర్ 1100 ఫోన్ చేసి ప్రజలు వారి

తరువాయి 6లో..

### డీఎస్సీ, ఎస్జీటీ అభ్యర్థుల సమస్యల
## పరిష్కారానికి కృషి చేస్తా..
### ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి

**విశాఖపట్నం, ఏప్రిల్ 29, ప్రభాత వార్త :**

డీఎస్సీ, ఎస్జిటి అభ్యర్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ విప్ వేపాడ చిరంజీవి అన్నారు. ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హేమంత్ కుమార్ మంగళవారం ఆయన కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి లోకేష్ తో చర్చిస్తామని అన్నారు. ఒకటే రోజున డీఎస్సీ ఆఫ్లైన్ పరీక్ష నిర్వహించాలి, లేదా ఏ జిల్లా కా జిల్లా ఒకటే రోజున పరీక్ష నిర్వహించి నార్మలైజేషన్ అమలు చేయాలి, ఉద్యోగ వయోపరిమితి 47కు పెంచాలి, టెట్ అర్హత

తరువాయి 6లో..



# డీసీసీబీ చైర్మన్‌గా జనసేన పార్టీ పీఏసీ సభ్యుడు కోన తాతారావు



**గాజువాక, ఏప్రిల్ 29,ప్రభాతవార్త:**

జిల్లా కేంద్ర సహకార బ్యాంక్(డీసీసీబీ) ఛైర్మన్ గా జనసేన పార్టీ పీఏసీ సభ్యుడు, గాజువాక జనసేన పార్టీ ఇన్చార్జి కోన తాతారా వును కూటమి ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సోమవారం ఉత్తరువులు జారీ చేసింది. గాజువాక నియోజకవర్గం జీవీఎంసీ 75వ పెదగం ట్యాడ ముసలినాయుడుపాలెం ప్రాంతనివాసుతుడైనా యాదవ సామాజికవర్గానికి చెందిన కోన తాతారావు నియామకం పట్ల ఆ వర్గంతో పాటు గాజువాక కూటమి శ్రేణులలో సందడి నెలకొంది. జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డి సి సి )కు ప్రస్తుతం జిల్లా జేసీ పర్సన్ ఇన్చార్జిగా కొనసాగుతుండగా జనసేన నేత కోన తాతారావును చైర్మన్గా కూటమి ప్రభుత్వం నియమించింది. గతంలో ఉక్కు ఉద్యోగి అయిన కోన తాతారావు కౌన్సిలర్ గా గెలుపొందడంతో ఉక్కు ఉద్యోగానికి రాజీనామా చేసేసారు. అనంతరం కాంగ్రెస్,తెదేపా,జనసేన పార్టీ లలో పలుపదవులలో కొనసాగారు. 1996-1998 లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడిగా,1992 నుంచి 94 వరకూ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా , ఇండిపెండెంట్ అభ్యర్థి గా 18వ వార్డ్ కార్పొరేటర్ గా పోటీ చేసి గెలిపొందారు. 2007-2012 వరకూ జీవీఎంసీ ఫ్లోరైడర్గా పనిచేసారు. జిల్లా టీడీపీ అధ్యక్షులుగా కొనసాగారు. తధాంతరం జనసేనలో చేరి 2019 ఎన్నికల్లో జనసేన తరపున విశాఖతూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి ఓటమి చెందారు. ఆ తర్వాత జన సేన పీఏసీ సభ్యుడిగా నియమితులైయ్యాడు. డీసీసీబీ చైర్మన్గా నియమితులవడంతో స్నేహితులు,బంధువులు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## మంచికి మరోరూపం మానవతావాది అచ్చి రాజు



**జగదాంబ ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

ప్రముఖ పాత్రికేయులు సంఘ సేవకులు ఎం అచ్చి రాజు వర్ధంతి సభను శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వివేకానంద సంస్థ గౌర అధ్యక్షులు డాక్టర్ సి ఎం జహీర్ అహ్మద్, యువజన నాయకులు ద్రోణం రాజు శ్రీవాత్సవ పాల్గొని అచ్చి రాజు చిత్రపటానికి నివాళులర్పించి అన్నదానం, వస్త్ర దానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయులుగా ఎన్నో సేవలు అందించారని, అంతేకాకుండా వివేకానంద సంస్థకి ఎన్నో సేవలు అందించారు, మానవతావాది మంచికి మరోరూపం మన అచ్చి రాజు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ అప్పారావు, ఈశ్వరరావు, డి సత్తిబాబు, పి అప్పలకొండ, సిహెచ్ పైడ్రాజు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పహల్గామ ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ




**గాజువాక,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :**

పహల్గామ ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 60వ వార్డ్ ప్రధాన కూడలి వద్ద సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీహరిపురం ప్రభుత్వహాస్పిటల్ వద్ద నున్న ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి ర్యాలీ నిర్వహించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన గుణపాఠం చెప్పాలని కేంద్రాన్ని డిమాండ్ చేసారు. అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు దాకారపు నూకరాజు, యెర్రయ, మున్నా, వెంకట, శ్రీను, హాసన్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కథలు సమాజానికి ప్రతిబింబాలు



**గాజువాక,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :**

సమాజంలో జరుగుతున్న వివిధ రకాల విషయాలను తెలుసుకోవాలంటే అనేకమంది రచయితలు రాస్తున్న కథలను చదవడం ఎంతో అవసరం అని ప్రముఖ చిత్రకారులు కళా రత్న సుంకర చలపతిరావు అన్నారు. శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ- కథలపై గల వివిధ రకాల పుస్తకాలను గురించి తెలియజేశారు. కనీసం రోజుకు ఒక కథను చదివి, అందులోని సందేశాన్ని ఒక డైరీలో రాసుకోవడం విద్యార్థులు చిన్న వయసు నుండి అలవాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు అనేక కథలను చదివి వాటిని ఇతరులకు వివరించారు. సమావేశంలో ప్రముఖ మహిళా నాయకురాలు జగదాంబ,గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ నీతి కథలపై ప్రసంగించారు. కార్యక్రమంలో స్థానిక పాఠకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం జ్యోతిర్మయి ఆధ్వర్యంలో విద్యార్థులు నృత్యం లో మెలకువలను నేర్చుకున్నారు.

## 13వ వార్డులో తెదేపా సమావేశం

**ఆరిలోవ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



తూర్పు నియోజకవర్గం స్థానిక 13 వ వార్డు ముడసర్లోవ పార్కులో మంగళవారం వార్డు అధ్యక్షులు పాత్రికొండ ధర్మారావు ఆధ్వర్యంలో కె ఎస్ ఎస్ కమిటీ ఏర్పాటుకై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేటి నుంచి రెండు రోజుల లోపల ప్రతి బూత్ కన్వీనర్లు వారి బూత్ కె ఎస్ ఎస్ కమిటీలు వేసి తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుకు అందజేయాలని సమావేశంలో నిర్ణయించుకున్నారు. ఈ సమావేశంలో సురేష్, తురకపూడి బాలస్వామి, రమణి, కరణం సంజీవరావు, పట్టా నూకరాజు, పొంగ రాధమ్మ , ఎస్కే షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలి



**విశాఖపట్నం ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

నేషనల్ హెల్త్ మిషన్ లో గత కొద్ది ఏడాదికి కాంట్రాక్టు పద్ధతి లో పని చేస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ లు( సీ హెచ్ వో) వారి సమస్యలపై సమ్మె కొనసాగిస్తున్నారు. దానిలో భాగంగా మంగళవారం జీ వి ఎం సీ దుర్గా గల గాంధీ విగ్రహం వద్ద విశాఖపట్నం జిల్లా లో పనిచేస్తున్న 54 మంది సీ హెచ్ వో లు చేస్తున్న సమ్మెకు విశాఖపట్నం జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ యూనియన్ మద్దతు నిలిచింది దీనిలో భాగంగా జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ గౌరవ ప్రెసిడెంట్ శశిభూషణ్ , ప్రెసిడెంట్ ఆర్ సురేష్, వైస్ ప్రెసిడెంట్ ఎన్ మోహన్ గారు వారికి సంఘీభావం తెలిపారు. వారి డిమాండ్స్ ఉద్యోగాలను క్రమబద్ధీకరణ, మినిమం టైం స్కేల్, హెచ్ ఆర్ పాలసీ అమలు,బకాయి ఉన్న ఇన్సెంటివ్లను వెంటనే విడుదల చేయటం, పీ ఎఫ్ ను అమలు చేయుట ఉద్యోగ వత్తిడి తగ్గించాలి వివిధ యాప్స్ అప్లోడింగ్, ఉద్యోగ వివక్షత లేకుండా చూడాలి, సీ హెచ్ ఓ జాబ్ చార్ట్ అమలు చేయుట ఈ కార్యక్రమం లో జిల్లా ఎం ఎల్ హెచ్ పీ ప్రెసిడెంట్ ప్రజ్ఞ, వైస్ ప్రెసిడెంట్ అరుణ, సెక్రటరీ శాంతి లక్ష్మి, కోశాధికారి గంట సుధ మరియు మిగతా సీ హెచ్ వో లు పాల్గొన్నారు

# 'తెనాలి రామకృష్ణుడి కథలు చదివించాలి'



**గాజువాక,ఏప్రిల్ 29,ప్రభాతవార్త :**

విద్యార్థులకు వేసవి సెలవుల్లో తెనాలి రామకృష్ణుడు రచించిన కథలను చదివించి అర్థాలు తెలియజేయాలని గాజువాక గ్రంథాలయ అధికారి బి.చంద్రకళ కోరారు. వేసవి శిబిరాల్లో భాగంగా మంగళవారం విద్యార్థులకు విజ్ఞాన కథల అంశాలను వివరించారు. తల్లిదండ్రులు చొరవ తీసుకొని విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఎట్టకేలకు మొదలైన పాండ్రంగి గోస్తనీ బ్రిడ్జి నిర్మాణ పనులు.

**పద్మనాభం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :**



మండలంలో పాండ్రంగి గ్రామ గోస్తనీ బ్రిడ్జి పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. గత ప్రభుత్వం హయామాలో గత సంవత్సరం ఫిబ్రవరిలో సుమారు 16 లక్షల 50 వేల రూపాయలతో అప్పటి భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వై వి సుబ్బారావు రెండవ సారి ఈ బ్రిడ్జి నిర్మాణానికి శంఖుస్థాపన చదవ చేసారు. అయితే అప్పట్లో మొక్కుబడి పనులల చేసి వదిలేసారు.ఆనిధులతో మళ్లీ ఈబ్రిడ్జి నిర్మాణ పనులు నేడు ప్రారంభమయ్యాయి. అయితే పనులు తూతూమంత్రంగా చేసి నిలిపివేస్తారా లేదా బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే వరకు కొనసాగుతాయా అన్నది వేచి చూడాలని గ్రామ ప్రజలు వాపోతున్నారు.

## మేనెల 7న పొట్నూరు గ్రామ యు.పి.పాఠశాల శతాబ్ది ఉత్సవాలు



**పద్మనాభం,ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**

మండలంలో పొట్నూరు గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలను మేనెల ఏడువ తేదీన నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బంగారు అప్పలరాజు చెప్పారు. 1925 వ సంవత్సరం ఏప్రిల్ లలో స్థాపించిన ఈ పాఠశాల ద్వారా విద్యను అభ్యసించిన వారు చాలా మంది ఉన్నతమైన ఉద్యోగాలు పొందారు. అయితే గ్రామ పెద్దలు సూచినలు మేరకు ఈ శతాబ్ది ఉత్సవాలను రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు.ఈప్రాథమిక పాఠశాల 2004 లో ప్రాథమిక ఉన్నత పాఠశాలగాను, 2025 లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగాను అప్గ్రేడ్ అయిందని ఆయన అన్నారు. ఈ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,
**ఋణగ్రహీత చిరునామా: 1. శ్రీ సూతపల్లి వెంకట సత్య సాయి,** తండ్రి: ఎస్. పాండురంగ మూర్తి, డి.నెం. టిఎఫ్-1, బృందావన్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.108, పురుషోత్తపురం కాలనీ, విశాఖపట్నం జిల్లా - 530051. **వేరొక చిరునామా : శ్రీ సూతపల్లి వెంకట సత్య సాయి,** తండ్రి : ఎస్. పాండురంగ మూర్తి, డి.నెం.4-96-37/1/14, ఫ్లాట్ నెం.2, వెర్టెక్స్ రెసిడెన్సీ, 3వ ఫ్లోర్, గోపాలకృష్ణ నగర్, చినముషిడివాడ గ్రామం, పెందుర్తి, విశాఖపట్నం జిల్లా - 531173. **2. శ్రీమతి సూతపల్లి శ్రీలక్ష్మి,** భర్త : సూతపల్లి వెంకట సత్య సాయి, డి.నెం. టిఎఫ్-1, బృందావన్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.108, పురుషోత్తపురం కాలనీ, విశాఖపట్నం జిల్లా - 530051. **వేరొక చిరునామా : శ్రీమతి సూతపల్లి శ్రీలక్ష్మి,** భర్త : సూతపల్లి వెంకట సత్య సాయి, డి.నెం.4-96-37/1/14, ఫ్లాట్ నెం.2, వెర్టెక్స్ రెసిడెన్సీ, 3వ ఫ్లోర్, గోపాలకృష్ణ నగర్, చినముషిడివాడ గ్రామం, పెందుర్తి, విశాఖపట్నం జిల్లా - 531173.

**సర్ / మేడమ్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది. 24-10-2023**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.24-10-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.34,42,344/-**(అక్షరాల ముప్పై నాలుగు లక్షల నలభై రెండు వేల మూడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది.25.10.2023** నుండి కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.10.01.2024**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.13-01-2024**న **(ప్రజాశక్తి : విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు)** మరియు **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.24-10-2023**న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, పెందుర్తి సబ్-డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం పరిధిలో, చినముషిడివాడ గ్రామం, సర్వే నెం.177/1 లోని 416.1/2 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 23.13 చ॥గ॥లు లేదా 19.339 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో **"వెర్టెక్స్ రెసిడెన్సీ"** 3వ అంతస్తు నందు 900 చ॥అ॥లతో, ఎలక్ట్రిసిటీ సర్వీస్ నెం.1164252289 002243, మున్సిపల్ అసెట్ నెం.100006/66659, డోర్ నెం.4-96/37/1/14తో గల ఫ్లాట్ నెం.2 ఆస్తి తేది. 02.09.2020 నాటి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.4376/2020 ప్రకారం శ్రీ సూతపల్లి వెంకట సత్య సాయి, తండ్రి : ఎస్. పాండురంగ మూర్తి మరియు శ్రీమతి సూతపల్లి శ్రీలక్ష్మి, భర్త : సూతపల్లి వెంకట సత్యసాయి గార్ల పేరున కలదు. **స్థలం హద్దులు : తూర్పు :** ఎస్. కృష్ణ చిరంజీవరావు మరియు ఇతరులకు చెందిన స్థలం, **దక్షిణం :** దొడ్డి రత్న కుమారి మరియు ఇతరులకు చెందిన స్థలం, **పడమర :** 30 అ॥ల రోడ్డు, **ఉత్తరం :** పైలా సన్యాసమ్మ గారికి చెందిన స్థలం. **3వ అంతస్తునందు గల రెసిడెన్షియల్ యూనిట్ ఫ్లాట్ నెం.2నకు హద్దులు : తూర్పు :** మెట్లు తరువాత ఫ్లాట్ నెం.3, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** వరండా ఆ తరువాత ఫ్లాట్ నెం.1.

తేది: 08-04-2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# 2వ తేదీ నుండి శ్రీ గీతా భవన్లో వేసవి శిక్షణా శిబిరం

**జగదాంబ ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

వన్ టౌన్ శివాలయంలో రాజప్పనాయుడు వీధిలో గల శ్రీ గీతా భవనంలో శ్రీ గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో మే నెల 2వ తేదీ నుండి 11 వరకు ఉదయం 6 గంటల 30 నిమిషాల నుండి 10 గంటల 30 నిమిషాల వరకు 8 సంవత్సరాల నుండి 16 సంవత్సరాల లోపు బాల బాలికలకు , విద్యార్థిని విద్యార్థులకు , కులమతాలకు అతీతంగా వేసవి శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరావు తెలిపారు . ఈ శిక్షణా శిబిరంలో యోగ విద్య , ధ్యానం , గీతా పారాయణం , శ్రీ విష్ణు సహస్రనామం , సంస్కృత భాషా పరిచయం , దేశభక్తి , ఆధ్యాత్మికం , ఆదర్శవంతుల జీవిత కథలు , భక్తి గీతాలు , సుభాషితములు , చిత్రలేఖనం , నైతిక విలువలు , వేదగణితం పై శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు . పాల్గొనదలచినవారు శ్రీ గీతా ప్రచార సమితి ప్రధాన కార్యదర్శి ఎం వనజాదేవి సెల్ నెంబర్ 70326 62344 లో సంప్రదించాలని లేదా నేరుగా కార్యాలయంలో మే 1వ తేదీ లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలి .

# సయాన్ క్యాన్సర్ కోసం అత్యాధునిక పిల్లల క్యాన్సర్ విభాగం



**విశాఖపట్నం ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

నేటి రోజుల్లో క్యాన్సర్ కోసం భయపడాల్సిన అవసరం లేదని అనేక చికిత్స విధానాలు అందుబాటులో ఉన్నాయని ఓమ్ని హాస్పిటల్స్ హెడ్ ఆఫ్ పీడియాట్రిక్స్ డాక్టర్ కె. రాధాకృష్ణ, సయాన్ క్యాన్సర్ క్లినిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ శశి సుంకర్ తెలిపారు. క్యాన్సర్ కేర్ నెట్‌వర్క్ అయిన సయాన్ క్యాన్సర్ క్లినిక్స్ , ప్రముఖ మల్టీ స్పెషాలిటీ ఆరోగ్య సంస్థ అయిన ఓమ్ని హాస్పిటల్స్ అత్యాధునిక పిల్లల క్యాన్సర్ విభాగాన్ని ప్రారంభించాయి. ఇది ప్రత్యేకంగా పిల్లలు టీనేజ్(యుక్త) వయసు పిల్లల కోసం అత్యాధునిక ఆధునిక, క్యాన్సర్ చికిత్సను అందించేందుకు ఏర్పాటు చేయబడిందన్నారు. ఈ సేవలు ప్రారంబించటంతో, ఓమ్ని హాస్పిటల్స్ ఇప్పుడు అన్ని ప్రధాన పిల్లల ఆరోగ్య సేవలను ఒకే చోట అందిస్తూ, చిన్నపిల్లలకు వారి కుటుంబాలకు పూర్తి స్థాయి చికిత్సను అందించగలిగే స్థాయికి చేరుకుందన్నారు. సయాన్ కాన్సర్ క్లినిక్స్ ప్రతినిధులు డాక్టర్ భారతీదేవి, డాక్టర్ రాఘవేంద్ర నాయక్, డాక్టర్ వెంకట సుష్మ, డాక్టర్ గౌరి నాయుడు, డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, సుభాష్, ఓమ్ని ఆర్కే వైద్య నిపుణులు డాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు.


**వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, THUMPALA DEMULLUNAIDU S/O THUMPALA CHINA SANNIBABU previously called TUMPALA DEMULLUNAIDU R/O 1/60, CAKIPALLI, KANNAMPALEM, CHODAVARAM, ANAKAPALLI, now changed my name from TUMPALA DEMULLUNAIDU to THUMPALA DEMULLUNAIDU Henceforth I will be called as THUMPALA DEMULLUNAIDU for all purposes. (Ro.No. 3831)

★ I, CHODAVARAPU SAILAKSHMI SATYAVANI W/O PUSULURI BHASKARA SUBBA RAO, previously called PUSULURI SAILAKSHMI SATYAVANI R/O 53-17-47/11, FNO. 11, ANILA APTS, MADDILAPALEM, VIZAG now changed my name from PUSULURI SAILAKSHMI SATYAVANI to CHODAVARAPU SAILAKSHMI SATYAVANI Hence forth I will be called as CHODAVARAPU SAILAKSHMI SATYAVANI for all purposes. (Ro.No. 3829)

★ I, KONE HIMA BINDU W/O LOPINTI VINAY VIDYASAGAR, previously called LOPINTI HIMA BINDU R/O 32-7-14/3, NATHAIAH PALEM, BHPV, VIZAG now changed my name from LOPINTI HIMA BINDU to KONE HIMA BINDU Henceforth I will be called as KONE HIMA BINDU for all purposes. (Ro.No. 3816)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**కెనరా బ్యాంక్ Canara Bank**
ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి. నెం. 9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003.

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
M/s శారదా ఎలక్ట్రిక్ ఆటోమోటివ్ & ఎంటర్‌ప్రైజెస్ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ శ్రీ బొబ్బిలి దిలీప్ కుమార్, తండ్రి: బొబ్బిలి భూషణం, డి.నెం. 9-586, SC ST కాలనీ, విశాలాక్షి నగర్, దయాళ్‌నగర్, విశాఖపట్నం-530043. **(1) శ్రీ బొబ్బిలి దిలీప్ కుమార్, తండ్రి: భూషణం బొబ్బిలి,** క్వార్టర్ నెం. 516/A, సెక్టార్-11, ఉక్కునగరం, ఐడియా టవర్ ప్రక్కన, స్టీల్ ప్లాంట్, పెద గంట్యాడ, విశాఖపట్నం-32. **(2) శ్రీ కల్లెంపూడి భార్గవ్ కుమార్, తండ్రి: కల్లెంపూడి రామకృష్ణ,** డి.నెం. 9-586, SC ST కాలనీ, విశాలాక్షి నగర్, దయాళ్‌నగర్, విశాఖపట్నం-530043. **(3) శ్రీమతి శారదా బొబ్బిలి, భర్త: భూషణం బొబ్బిలి,** క్వార్టర్ నెం. 516/A, సెక్టార్-11, ఉక్కునగరం, ఐడియా టవర్ ప్రక్కన, స్టీల్ ప్లాంట్, పెద గంట్యాడ, విశాఖపట్నం-32. **(4) బొబ్బిలి భూషణం,** క్వార్టర్ నెం. 516/A, సెక్టార్-11, ఉక్కునగరం, ఐడియా టవర్ ప్రక్కన, స్టీల్ ప్లాంట్, పెద గంట్యాడ, విశాఖపట్నం-32. **(5) శ్రీమతి బొబ్బిలి శిరీష, తండ్రి: భూషణం బొబ్బిలి,** క్వార్టర్ నెం. 516/A, సెక్టార్-11, ఉక్కునగరం, ఐడియా టవర్ ప్రక్కన, స్టీల్ ప్లాంట్, పెద గంట్యాడ, విశాఖపట్నం-32.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.

కెనరా బ్యాంక్, ద్వారకానగర్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ ఋణగ్రహీత/హామీదారు: 1) M/s శారదా ఎలక్ట్రిక్ ఆటోమోటివ్ & ఎంటర్‌ప్రైజెస్ మరియు 1) శ్రీ బొబ్బిలి దిలీప్ కుమార్, తండ్రి: బొబ్బిలి భూషణం, 2) శ్రీ కల్లెంపూడి భార్గవ్ కుమార్, తండ్రి: కల్లెంపూడి రామకృష్ణ, 3) శ్రీమతి శారదా బొబ్బిలి, భర్త: భూషణం బొబ్బిలి, 4) బొబ్బిలి భూషణం, తండ్రి: శ్రీ కల్లెంపూడి రామకృష్ణ 5) శ్రీమతి బొబ్బిలి శిరీష, తండ్రి: బొబ్బిలి భూషణం వారిని బకాయి రూ.17,60,205.14/- (అక్షరాల పదిహేడు లక్షల అరవై వేల రెండు వందల ఐదు రూపాయలు మరియు పద్నాలుగు పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద కెనరా బ్యాంక్ అధీకృత అధికారి తేది 17.03.2023 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 25.05.2023 న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఈనాడు (తెలుగు) & డెక్కన్ క్రానికల్ (ఇంగ్లీషు) వార్తాపత్రికలలో తేది.31.05.2023 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 17.03.2023 నాటికి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ.17,60,205.14/- (అక్షరాల పదిహేడు లక్షల అరవై వేల రెండు వందల ఐదు రూపాయలు మరియు పద్నాలుగు పైసలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు. ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు/అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 23-04-2025, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## నేడు పాలిసెట్ పరీక్ష

అనకాపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



పాలిటెక్నిక్ కోర్స్ లలో ప్రవేశాల కొరకు నిర్వహించు పాలీసెట్ పరీక్ష2025 బుధవారం నిర్వహించడం జరుగుతుందని పాలిసెట్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ పరీక్షకు అనకాపల్లి పట్టణంలో 14 కేంద్రాలలో, అదేవిదంగా నర్సీపట్నం పట్టణంలో 09 కేంద్రాలలో వెరసి మొత్తం అనకాపల్లి జిల్లాలో 23 కేంద్రాలలో పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. అనకాపల్లిలో 6574 విద్యార్థులు నర్సీపట్నంలో 2448 విద్యార్థులు,మొత్తం 9022 మంది విద్యార్థులు అనకాపల్లి జిల్లాలో పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షకు హాజరగు విద్యార్థులకు పలు సూచనలు తెలిపారు. ప్రతి విద్యార్థి హాల్ టిక్కెట్ తీసుకొని పరీక్షా కేంద్రానికి రావాలని, ప్రతి విద్యార్థి పరీక్షకు గంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. ఉదయం 10 గం. లకు తప్పని సరిగా చేరుకోవాలని, 11.00 గంటల తరు వాత విద్యార్థులకు ఎట్టి పరిస్థితులలోనూ పరీక్షా కేంద్రం లోపలికి అనుమతించరని అన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి బాల్ పాయింట్ పెన్ (బ్లాక్), హెచ్.బి/2బి పెన్సిల్, ఎరేజరు, షార్పనర్ తీసుకొని రావలెనని, ఎటు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు (టాబ్స్, మొబైల్ ఫోన్స్) క్యాలిక్యులేటర్స్, స్మార్ట్ వాచ్లు మొద వైనవి) పరీక్షా గదిలోనికి అనుమతించరని అన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యాపారి మృతి

సబ్బవరం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:



సబ్బవరం మండల కేంద్రంలో సబ్బవరం చోడవరం రోడ్లో మంగళవారం ఉదయం స్కూటీనీవెనకనుంచి వస్తున్న విశాఖ చోడవరం ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో స్కూటీ పై ప్రయాణిస్తున్న వ్యాపారి సత్యవరపు. శ్రీనివాసరావు (53) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి సబ్బవరం మహిళా ఎస్సై దివ్య తెలిపిన వివరాలు ప్రకారం సబ్బవరం మండలం మల్లునాయుడుపాలెంకు చెందిన సత్య వరపు. శ్రీనివాసరావు చాలాకాలంగా సబ్బవరం ప్రభుత్వ హైస్కూల్ ప్రక్కన వ్యాపారం చేస్తూ



స్థిరపడ్డాడు. ఆయన ఈరోజు ఉదయం తన స్కూటీపై గొట్టివాడ వైపు వెళుతుండగా పాత సబ్బవరం జంక్షన్ దాటిన వెంటనే కుడి వైపుకుస్కూటీని మళ్ళించాడు. అదే సమయంలో వెనుక నుంచి వస్తున్న విశాఖ చోడవరం ఆర్టీసీ బస్సు స్కూటీని వెనుక వైపు నుంచి ఢీకొట్టడంతో వ్యాపారి శ్రీనివాసరావు అక్కడక్కడ మృతి చెందాడు. మృతుడు శ్రీనివాసరావుకు ఇద్దరు మగ పిల్లలు ఉన్నారని ఆయన సోదరుడు తెలిపారని ఎస్సై చెప్పారు. ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సును స్వాధీనం చేసుకునామాని, కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై దివ్య వివరించారు. శవ పంచనామా అనంతరం, అనకాపల్లి ఎన్టీఆర్, వైద్యాలయానికి పోస్టుమార్టం నిమిత్తం, తరలిస్తామని ఆమె పేర్కొన్నారు. కేసు దర్యాప్తు జరుగుతోందని ఎస్సై దివ్య మీడియాకు వివరించారు.

# పేదరిక నిర్మూలనలో మార్గదర్శిలను గుర్తించండి: జిల్లా కలెక్టర్ విజయక్రిష్ణన్

అనకాపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



పేదరిక నిర్మూళన లో బాగంగా మార్గదర్శిలను గుర్తించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టత్మాకంగా తీసుకున్న పేదరిక నిర్మూలన"మార్గదర్శిబంగారు కుటుంబం పి4 జీరో పోవర్టీ" కార్యక్రమం పై నియోజకవర్గ/ మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓల మున్సిపాల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు పి 4 సర్వే ద్వారా గుర్తించిన అట్టడుగు వర్గంలో ఉన్న 20 శాతం కుటుంబాలను ఆదుకోవడం కోసం సమాజంలో సేవ దృక్పథం కలిగిన మార్గదర్శిలను గుర్తించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 64,475 బంగారు కుటుంబలను పి4 సర్వే గూర్తించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కుటుంబాలకు ఉన్నత స్థాయిలో ఉన్న వివిధ వర్గాల నుంచి మార్గదర్శిలను ఎంచుకొని, ఈ మార్గదర్శిలను బంగారు కుటుంబంతో అనుసంధానం చెయ్యాలని అధికారులను ఆదేశించారు. సేవగుణం ఉన్న ఉన్నత స్థాయి వ్యక్తులు జీరో పోవర్టీ. ఏపీ.జీవోపీ.ఇన్ అనే వెబ్ సైట్ లో మార్గదర్శిగా పేరు నమోదు చేసుకోని తమకు నచ్చిన బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకోవాలని కలెక్టర్ కోరారు. కెరీర్లో ఏ సమయంలో ఏ నిర్ణయం తీసుకోవాలో తెలియక చాలామంది అవకాశాలు వినియోగించుకోలేక పోతున్నారని, మార్గదర్శులు వారందరికీ ప్రభుత్వ పథకాలు, విద్యా, వైద్య, చదువు కోసం మాటసాయం చెయ్యాలని వాళ్లకు నచ్చితే ఆర్థిక సాయం చేసి. వారి కెరీర్ను డిజైన్ చెయ్యాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, డిఆర్డిఎ పిడి శచి దేవి, జిల్లా పంచాయతి అధికారి శిరీష రాణి, నియోజకవం, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ సభకు పామర్రు ఇంచార్జిగా బుద్ద

అనకాపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



మే 2 తేదీన అమరావతి పునఃప్రారంభోత్సవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానం మేరకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విచ్చేస్తున్న సందర్భంగా భారీ బహిరంగ సభను లక్ష మందితో విజయవంతం చేయడానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ గా మాజీ శాసన మండలి సభ్యులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు నియమితులయ్యారు. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ గత వైసిపి పాలనలో అమరావతిని నాశనం చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వం దానికి ప్రతిఫలంగా ప్రజలు వైసిపి కి 11 సీట్లకి పరిమితం చేసి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వానికి విజయాన్ని కట్టబెట్టి అమరావతి నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,పవన్కళ్యాణ్ నాయకత్వంలో అభివృద్ధిలో దూసుకువెళ్లే విధంగా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రభుత్వం అమరావతికి అత్యధికంగా నిధులు కేటాయించి, రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కోట్లాదిగా నిధులు మంజూరు చేస్తూ అమరావతి ఏకైక రాజధానిగా నిర్మాణానికి పరుగులు తీస్తుందని,దానికి తగిన విధంగా వైసీపీకి బుద్ధి చెప్పాలని ఆలోచనతో ప్రధాని మోడీ సభను విజయవంతం చేయడానికి కూటమి పార్టీలు నాయకులు కార్యకర్తలు మహిళా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా గ్రామాలు పట్టణం వార్డుల వారీగా ప్రజలను చైతన్యపరిచి మోడీ బహిరంగ సభను విజయవంతం చేసే విధంగా శాసనసభ్యులు కుమార్ రాజా నాయకత్వంలో మీ వంతు సహాయ సహకారాలు అందించాలని నాగ జగదీష్ పార్టీ శ్రేణులను కోరారు.

# కస్తూరిభా జూనియర్ కళాశాలకు ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు భూమిపూజ





రోలుగుంట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా రోలుగుంటలో మంగళవారం కస్తూరిబాయి పాఠశాలలో అదనపు భవనం కొరకు సర్వ శిక్ష అభియాన్ నిధుల సుమారు కోటి 64 లక్షల ప్రభుత్వం మంజూరు చేయడంతో ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం 2025 సంవత్సరంలో కస్తూరిబా పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు మండలంలోని ప్రథమ స్థానం పొందిన లగుడు హర్షిత,గాలి కౌసల్య ఇద్దరి విద్యార్థులను శాలువాతో సత్కరించి గౌరవించారు. ఇదే పాఠశాలలో ఈ ఏడాది శతశాతం సాధించినందుకు ప్రిన్సిపల్ తులసిని అభినందించారు. అలాగే ప్రతి ఏటా అందరూ మంచి మార్కులతో ర్యాంకులు సాధించాలని ఉన్నత స్థాయి అధిరోహించాలని పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ తులసితో పాటు తోటి సిబ్బంది. సర్వ శిక్ష అభియాన్ ఈ ఈ, డివి నరసింహారావు, డిఇ, ఎన్ సుబ్బలక్ష్మి, ఏఈ సత్యనారాయణ మరియు మూర్తి మండల విద్యాశాఖ అధికారి జాన్ మరియు జగ్గారావు అలాగే తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు గునూరు చంద్రమోళి మరియు ఎంపీటీసీ సుర్ల రామకృష్ణ పంచాడ చంద్ర. కిల్లాడ అప్పల సీతయ్య నాయుడు, బంటు చిరంజీవి, లగుడు సత్తిబాబు. కర్రి రమణ, శ్యామల, రామకృష్ణ, గూడెపు నానాజీ, సబ్బవరపు పెద్దినాయుడు, డి రాజు, డి శంకర్ రెడ్డి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పౌర్ణమిసేవాసంస్థ సేవలు అభినందనీయం

అనకాపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

విద్యాభివృద్ధికి పౌర్ణమి సేవా సంస్థ చేపడుతున్న సేవలు అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద అన్నారు. పౌర్ణమి సేవాసంస్థ అధ్వర్యంలో నిర్వహింపబడిన ఉచిత పాలిసెట్ 2025 తరగతులకు ముగింపు కార్యక్రమం మంగళవారం డాక్టర్ కేకేవీఏ నారాయణరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ డాక్టర్ నారాయణరావు సేవలను కొనియాడుతూ వైద్యరంగంలోనే కాకుండా విద్యారంగంలో కూడా ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. మరో ముఖ్య అతిథి జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి శెట్టి రాంకీ మాట్లాడుతూ విద్యార్థులు కృషి, పట్టుదలతో మంచి ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు, పౌర్ణమి సంస్థకు మంచిపేరు తేవాలని కోరారు. పట్టణ సీఐ విజయకుమార్ మాట్లాడుతూ సెల్ఫోన్ ఉపయోగానికి దూరంగా ఉంటూ విద్యార్థినీ విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పచ్చికూర రాము, కర్రి సన్యాశినాయుడు, బుద్ద సోమేష్, కర్రి త్రినాథ్, బొడ్డేడ కాశీ, మొల్లి నాగేశ్వరరావు, ఆడారి శివాజీ, రాము తదితరులు పాల్గొన్నారు.






## విజయవంతంగా ముగిసిన పిఆర్టియు ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్

నక్కపల్లి, ప్రభాతవార్త



పిఆర్టియు ఆధ్వర్యంలో ఉచితంగా నెలరోజుల పాటు నిర్వహించిన పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోచింగ్ కార్యక్రమం మంగళవారంతో విజయవంతంగా ముగిసింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు పాలిటెక్నిక్ ఎంట్రన్స్ టెస్ట్ హాల్టికెట్లు ఆదర్శ విద్యాసంస్థల అధినేత నల్లపు రాజు సీతారామరాజు ఎస్సై విభీషణరావుల చేతుల మీదుగా అందజేశారు. పిఆర్టియు ఎస్. రాయవరం మండల శాఖ ఆధ్వర్యంలో నెల రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ శిక్షణా కార్యక్రమం నేటితో ముగిసింది. ఎస్. రాయవరం ఎస్ఐ విభీషణరావు



మండల అధ్యక్షులు భద్రరావ్ సమన్వయకర్త సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు వివిధ మండలాలకి చెందిన ఉపాధ్యాయులు రమేష్ ,గోవింద్, శేఖర్ ,రాజ్ కుమార్ లను ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ సీతారామరాజు లచేతుల మీదుగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

## ఐకెపి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ

గొలుగొండ ఏప్రిల్ 29, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదాల నుండి సురక్షిత ప్రయాణానికి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ ఐకెపి మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ మానవహారం నిర్వహించారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు ప్రయాణాల్లో తగు జాగ్రత్తలు తీసుకొని రవాణా శాఖ అందిస్తున్న సూచనలు పాటించాలని ఏపిఎం కరుణానిధి అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు, భారీ వాహనాలు నడి డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. పోలీస్ శాఖ వారి సూచనలు సలహాలు పాటించి ప్రమాదాల నుండి బయటపడాలన్నారు. సురక్షితమైన ప్రయాణం ప్రతి కుటుంబానికి భద్రత కల్పిస్తుందని ఇందుకు అనుగుణంగానే వాహనదారులు నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ డి, సీసీలు, వివో ఏలు సిబ్బంది.

## డొంకాడ దళితులకు ఇచ్చిన కరెంట్ బిల్లులు వెంటనే రద్దుచేయాలి: సిపిఎం


నక్కపల్లి, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం డొంకాడ దళితులకు విద్యుత్ అధికారులు, విద్యుత్ బిల్లులు ఇచ్చి ఈ బిల్లు లు మే పదమూడవ తేదీ నాటికి చెల్లించాలని, లేకపోతే విద్యుత్ కనెక్షన్లు కట్ చేస్తామని, ఫీజు తొలగిస్తామని బెదిరిస్తున్నారు ఇది దారుణమైన చర్యని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అప్పలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్ లు డొంకాడ వెళ్లి దళితులకు విద్యుత్ అధికారులు ఇచ్చిన బిల్లులు పరిశీలించారు. ఏ బిల్లు కూడా అరవై,డెబ్బై యూనిట్లు విద్యుత్ వాడకం లేదని అలాంటిది దళితులు విద్యుత్ బిల్లులు ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. గత వైయస్సార్ సిపి ప్రభుత్వం దళితులకు, గిరిజనులకు నూట యాభై యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తారని, ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రెండు వందల యూనిట్లు వరకు ఉచితంగా దళితులకు, గిరిజనులకు ఉచిత విద్యుత్ అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఈ మేరకు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదకొండు నెలలు కావస్తున్నప్పటికీ నేటి వరకు ఆ జీవోను అమలు చేయకపోవడం దారుణమని అన్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన రెండు వందల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు, దళితులకు ఇచ్చిన విద్యుత్ బిల్లులు వెనుకకు తీసుకోవాలని కోరారు.వీరంతా నిరుపేదలు రెక్కాడితే కానీ డొక్కాడని పేద దళితులు,వీరికి ఒక ఫ్యాన్, ఒక బల్బు మాత్రమే ఉన్నాయి అటువంటి వీరు విద్యుత్ బిల్లులు ఎలా చెల్లించగలరని సిపిఎం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూ.ఆనందరావు,ఈ.సత్యనారాయణ,నూకేష్, అప్పారావు, సత్యవతి, కుమారి, అప్పలనర్స తదితరులు పాల్గొన్నారు.

## టెక్నికల్ అసిస్టెంట్కు ఉపాధి కూలీలు సన్మానం

గొలుగొండ ఏప్రిల్ 29, ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో టెక్నికల్ అసిస్టెంట్గా పనిచేస్తున్న ప్రసాదును గొలుగొండ ఉపాధి హామీ పథకం కూలీలు ఘనంగా సన్మానించారు. నాలుగు సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు లో పని చేస్తూ జాబ్ కార్డ్ దారులకు పని కల్పించి తగిన ఉపాధి చూపించినందుకు కూలీలంతా ఈ సత్కారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం బదిలీపై నాతవరం మండలం వెళ్తున్న సందర్భంగా ఈ యొక్క కార్యక్రమాన్ని విఆర్పి నాగలక్ష్మి ఆధ్వర్యంలో సర్పంచ్ కసిపెల్లి అప్పారావు, ఉపాధి హామీ పథకం మెట్లు బాల కుమారి, కసిపల్లి మంగ,మజ్జి రామకృష్ణ, మజ్జి రాజేశ్వరి, పి ఉమా సావిత్రి,కూరాకుల లక్ష్మి బుంగ చినబుల్లి, లోకార్పు రాజులమ్మ,తో పాటు పంచాయతీలో ఉన్న ఉపాధి కూలీలంతా ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా వీడ్కోలు పలికారు.

## పలు గ్రామాలకు టిడిపి బూత్ కమిటీలు నియామకం

కసింకోట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ , టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ మరియు మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ ఆదేశాలు మేరకు కశింకోట మండలం నూతనగుంట పాలెం, ఏనుగుతుని, సోమవరం, తి. ళీ పేట గ్రామాలలో జరిగిన టీడీపీ పార్టీ సంస్థాగత ఎన్నికలలో పాల్గొని ఈ సందర్భంగా టీడీపీ శ్రేణుల మధ్యే టీడీపీ గ్రామ బూత్ కమిటీలను నియమించారు. అనంతరం నూతనంగా ఎన్నికైనా సభ్యులతో వారు ప్రమాణ స్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా తాళ్లపాలెం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉగ్గిన రమణ మూర్తి, కాయల మురళి, గొంతిన శ్రీనివాసరావు, వేగి గోపి, సిద్ది రెడ్డి శ్రీనివాసరావు, ఆనాల తాతిల నాయుడు, షేక్ బాబర్, నర్సింగ రావు, పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## 3న నక్కపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నక్కపల్లి, ప్రభాతవార్త

నక్కపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మే మూడో తేదీన మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన జరుగుతుందని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు సంబంధిత సమాచారంతో హాజరుకావాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అన్యమత ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయునిపై ఫిర్యాదు

ఎలమంచిలి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో వివిధ తరగతుల్లో చదువుతున్న పిల్లలను ఎలమంచిలి రెహబూత్ చర్చ్కు తీసుకువచ్చి చర్చిలో అన్యమతపై బోధిస్తున్న ఉపాధ్యాయునిపై తల్లిదండ్రులు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పట్టణ ఎస్సై సావిత్రి ఇచ్చిన సమాచారం మేరకు పెద్దపల్లి గ్రామానికి చెందిన ఎస్ ఎం ఎస్ గణేష్ మరి కొంత మంది తల్లితండ్రులు తమ పిల్లలను వీఎన్ఎం బాలు ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్నారని వీరు తమ పిల్లలను ఎలమంచిలి రెహబూత్ చర్చ్ కు తీసుకువెళ్లి అక్కడ బైబిల్ చదవమని బలవంతం చేస్తున్నారని దీనిపై తాము పెద్దపెల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి చర్చికి వెళ్లి అక్కడ విషయం తెలుసుకోగా తమ పిల్లలతోనే కాకుండా పట్టణంలోని వివిధ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు కూడా తీసుకువెళ్లి అన్యమతంపై బోధిస్తున్నారు అంటూ ఫిర్యాదు అందడంతో దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై తల్లిదండ్రులను సంప్రదించగా తమ పిల్లలు వాళ్లకి ఏమీ తెలియదని వాళ్ళని చర్చికి సంబంధించిన వాహనంపై తీసుకువచ్చి ఇక్కడ అన్యమతపై ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వ ఉపాధ్యాయుడు బాలు కాకుండా మరికొంతమంది ఉపాధ్యాయులు కూడా ఉన్నారని వాపోయారు. దీనిపై పోలీస్ ఉన్నతి అధికారులు సరి అయిన దర్యాప్తు చేసి ప్రభుత్వ ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరామని అన్నారు.



## స్పెషల్ డి.ఎస్.సి సాదన కమిటీకి సంపూర్ణ మద్దతు ప్రకటిద్దాం

*- ఆదివాసీ సంఘాలకు, రాజకీయ పార్టీలకు పిలుపు*
*- దండకారణ్య ఉద్యోగ సమితి కేంద్రకమిటి ప్రతినిధి మాణిక్యం సమరెడ్డి*

**పాడేరు ,ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన మెఘా డి.ఎస్.సి వలన ఘోరమైన అన్యాయం జరిగింది కనుక 5వ షెడ్యూల్ ప్రాంతానికి మినహాయించి ఆదివాసీ నిరుద్యోగులకు న్యాయం చేసే దిశగా స్పెషల్ డి.ఎస్.సి నోటిఫికేషన్ విడుదల చెయ్యాలని, అందుకు అవసరమైన ప్రత్యేక ఆర్డినేన్స్ జారిచేయాలనీ ఆదివాసీ నిరుద్యోగులు, స్పెషల్ డి. ఎస్.సి ఆశవాహుల సారథ్యంలో పోరాటం చేస్తున్న స్పెషల్ డి.ఎస్.సి సాదన కమిటీకి సంఘాలకతీతంగా, రాజకీయపార్టీలక తీతంగా ఆదివాసులు, ఆదివాసీ శ్రేయోభిలాషులందరు ప్రత్యక్షంగా సంపూర్ణ మద్దతు ప్రకటిద్దామని దండకారణ్య ఉద్యోగ సమితి కేంద్రకమిటి ప్రతినిధి మాణిక్యం సమరెడ్డి పిలుపు నిచ్చారు. జీవో. నెం. 3 రద్దు కాబడిన తర్వాత ప్రభుత్వం ప్రకటించిన మొదటి డి. ఎస్. సి నోటిఫికేషన్ అని ఎన్నడులేని విధం గా ఆదివాసులకు ఈ డి.ఎస్.సి నోటిఫికేషన్ లో తీవ్రమైన అన్యాయం జరిగిందని అన్నారు. కనుకనే ఈ ఉమ్మడి శత్రువు కుట్రలను ధీటుగా ఎదుర్కొనుటకు ఇకనైనా అన్ని పార్టీల్లో ఉన్న ఆదివాసీ ప్రతినిధులు, ఉద్యమ సంఘాల నాయకులు, విద్యార్థి, ఉద్యోగ, ఆదివాసీ ప్రజానీకం ఉమ్మడిగానే సన్నద్ధంకావలసిన అవసరం ఆసన్నమైనదని అన్నారు.

## పిచికారితోనే దోమల నివారణ

**డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



పిచికారితోనే దోమల దోమల నివారణ సాధ్యపడుతుందని కిలో కూడా వైద్యాధికారి నజీబుల్లా అన్నారు. మండలంలోని సోవ్వా పంచాయతీ దేముడు వలస గ్రామంలో మంగళవారం మలేరియా పిచికారిని ఇంటింటికి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నివారణకు నీ పిచికారి చాలా అవసర పడుతుందని ప్రతి గిరిజన గ్రామంలో ఉన్న ఇంటింటికి పిచికారి చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శుభ హెల్త్ అసిస్టెంట్ జగనాదం, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్త, తదితరులు పాల్గొన్నారు.

## మే 7 నుండి శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలు

**అరకు రూరల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**



అరకులోయలో మే 7వ తేదీ నుండి శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నట్లు ఆలయ, ఉత్సవ కమిటీ చైర్మన్‌లు పెట్టెలి దాసుబాబు, సివేరి బాలకృష్ణ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని కళ్యాణ మహోత్సవాలకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు మే 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరుగుతాయని చెప్పారు. ఉత్సవాల ప్రారంభం రోజు సాయంత్రం పుట్ట మన్ను సేకరించి, నేల తాళాలతో ఊరేగింపుగా ఆలయ వద్దకు వెళ్లే కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభం అవుతున్నట్లు చెప్పారు. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు 8 వ తేదీ సాయంత్రం శ్రీ వెంకన్న స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా జరగనున్నట్లు తెలిపారు. స్వామివారి కళ్యాణ మహోత్సవాలు సందర్భం గా అరకులోయ ప్రధాన రహదారిలో రెండు స్టేజీలు, ఆలయ ప్రాంగణం వద్ద ప్రత్యేక స్టేజి ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలన్నీ ఆలయం వద్ద ఏర్పాటు చేసే స్టేజి వద్ద జరుగుతాయని, వినోద కార్యక్రమాలని మిగిలిన రెండు స్టేజీల వద్ద నిర్వహించబడ తాయన్నారు. అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలతో శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్స వాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా మే 17వ తేదీన ఆలయం వద్ద అన్నసంతర్పణ కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ సమావేశంలో అరకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్ బి వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ కార్యదర్శి అప్పు, ఉత్సవ కమిటీ కార్యదర్శి కొర్రా కామేష్, ఉత్సవ కమిటీ మీడియా కోఆర్డినేటర్ పైడిరాజు, టిడిపి నాయకుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 368 మట్టి నమూనా సేకరణ పనులు

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండలంలో గత ఏడాది 483 మట్టి నమూనాలను సేకరించి పరీక్షలకు పంప డం జరిగిందని ఏఓ చక్రధర్ అన్నారు. ఈ ఏడాది 368 మట్టి నమూనాలను సచివాలయ వ్యవసాయ సహాయకులు పొలాల్లో సేకరించి పాడేరు పరిశోధనా కేంద్రానికి పంపడం జరుగు తుందని ఏఓ చక్రధర్ తెలిపారు.

# మ్యుటేషన్ల ప్రక్రియ జాప్యం చేస్తే ఉపేక్షించను

*- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్*

**పాడేరు, ఏప్రిల్29, ప్రభాతవార్త**



మ్యుటేషన్ ప్రక్రియ జాప్యం చేస్తే ఉపేక్షించనని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. భూముల సర్వే సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి 22 మండలాల రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని చెప్పారు. వ్యవసాయ భూములకు నీటి వినియోగం చేసే చోట నీటి పన్నులను వసూళ్లు చేయాలని ఆదేశించారు. 26 వేల మందికి పివిటిజిలకు ఆధార్ కార్డులు జారీ చేయవలసి ఉందన్నారు. త్వరగా ఆధార్ కార్డులు జారీ చేయడానికి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. 35 వేల ఆలస్య జనన దృ వీకరణ పత్రాలు జారీ చేయవలసి ఉందని పేర్కొన్నారు అదే విధంగా చిరునామా, జనన దృవీకరణ, గుర్తింపు కార్డుతో కూడిన వివాస దృవ పత్రాలను గ్రామ సచివాలయం నుండి జారీ చేయాలన్నారు. ప్రభుత్వ భూముల రక్షణ చర్యలు ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం జరుగుతోందని హైకోర్టు సీరియస్ గా ఉందన్నారు. ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూమలను సర్వే చేసి రిపోర్టు సమర్పించాలన్నారు. రెవెన్యూ అధికారులు, ఎంపిడి ఓలు, పంచాయతీ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి దురాక్రమణ చేసిన భూములను గుర్తించాలని చెప్పారు. ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు చేప్టాలని పేర్కొన్నారు. మధ్యాహ్నం ఒంటి గంత నుండి జలపాతాల వద్ద పర్యాటకులను అనుమతించ వద్దని స్పష్టం చేసారు. గ్రామస్తులతో వి ఆర్ ఓలు, మహిళా పోలీసులు చర్చించి పర్యాటక జల పాతాల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ (పర్చువల్) అసిస్టెంట్ కలెక్టర్ కనల చిరంజీవి నాగ వెంకట సాహిత్, డి ఆర్ ఓ కె. పద్మలత, ఎస్డీసి ఎం. వి. ఎస్. లోకేశ్వరరావు, సర్వే సహాయ సంచాలకులు కె. దేవేంద్రుడు, 22 మండలాల తాహశీల్దారులు సర్వేయర్లు, వి ఆర్ ఓలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ బలగాలు కూంబింగ్ ఆపరేషన్

*- రెండు సార్లు కాల్పులు*
*- తప్పించుకున్న మావోయిస్టులు*
*- మావోయిస్టులు సామగ్రి స్వాధీనం*
*- మావోయిస్టుల సమాచారం చెప్పండి*
*- జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ విజ్ఞప్తి*

**పాడేరు,ఏప్రిల్29, ప్రభాతవార్త**



కొయ్యూరు మండలంలో మావోయిస్టుల రాకపోకలపై పక్కా సమాచారం అధారంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ సూపరిండెంట్ ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు రంపచోడవరం ప్రత్యేక విధుల అధికారుల పర్యవేక్షణలో జిల్లా ప్రత్యేక బలగాలు కుంభింగ్ ఆపరేషన్లలో పాల్గొన్నారు. ఈ నెల 29 వ తేదీ మంగళవారం ఉదయం 10:30 గంటలకు, కాకులమమిడి గ్రామం సమీపంలో బల గాలు కుంభిన్గ్ ఆపరేషన్లు కొనసాగుతున్న సమ యంలో సుమారు 15 మంది మావోయిస్టులు ఆకు పచ్చ దుస్తుల్లో కనిపించారని పోలీసులను చూసిన వెంటనే మావోయిస్టులు కాల్పులు ప్రారంభిం చారని ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు. పోలీసు బలగాలు ఆత్మరక్షణలోగా ఎదురు కాల్పులు జరిపారన్నారు. ఫలితంగా మావోయిస్టులు అక్కడినుంచి తప్పించుకుని పారిపోయారు. ఈ సమయంలో వారు అమ్యూ నిషన్, లాజిస్టిక్స్ మరియు సాంకేతిక పరికరాలు వదిలివెళ్లారన్నారు. తరువాత మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో, పారిపోతున్న మావోయిస్టులు కంఠవరం గ్రామం సమీపంలో మళ్లీ కనిపించారని. అక్కడ కూడా పోలీసులు ఎదురైన వెంటనే మళ్లీ మావోయిస్టులు కాల్పులు జరిపి సంఘటనా ప్రదేశం నుంచి పరారయ్యారు. ఈ రెండు కాల్పుల సంఘ టనలలో, పోలీసులు మావోయిస్టుల వదిలిపెట్టిన క్రింది సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న సామాగ్రి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఎస్ ఎల్ అర్ మ్యాగజైన్ మరియు అమ్యూనిషన్,ఆధునిక కమ్యూనికేషన్ పరికరాలు,కిండల్ ట్యాబ్,మావోయిస్టు సాహిత్యం పుస్తకాలు, మావోయిస్టుల దుస్తులు,ఔషధాలు మరియు సిరింజులు, కిట్ బ్యాగులు మరియు తార్పాలిన్ వండిన భోజనం మరియు ఇతర అవసరమైన లాజిస్టిక్స్ ఉన్నాయన్నారు. ప్రజలకు మావోయిస్టుల గురించి ఏదైనా విశ్వసనీయ సమాచారం ఉంటే దయచేసి పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ కోరారు. మావోయిస్టు చత్రాలలో పాల్గొంటున్న వారు పోలీసుల ముందు లొంగిపోవాలని, లొంగిపోయిన వారికి పునరావాసం మరియు ప్రధాన ధారలోకి పునఃప్రవేశం కోసం అవసరమైన అన్ని సహాయాన్ని అందించేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని ఎస్పీ అమిత్ బర్దర్ స్పష్టం చేశారు.

# ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ కోసం ఆమరణ నిరాహారదీక్ష

*- చేపట్టిన డాక్టర్ టీ. సురేష్ కుమార్*

**పాడేరు,ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



అల్లూరిసీతారా మరాజు జిల్లా పాడేరు ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పెషల్ డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన నిరుద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ డా. తేడబారికి సురేష్ కుమార్ ఆమరణ నిరాహారదీక్ష మంగళవారం ఉదయం నుంచి ప్రారంభించారు. ఆదివాసీ గిరిజన నిరుద్యోగుల ప్రత్యేక డీఎస్సీ కోసం ఆమరణ నిరాహార దీక్ష కు మొదటగా డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి జై భీమ్ జై భీమ్ అంటూ అయన స్ఫూర్తితో ఆదివాసీ నిరుద్యోగులకు న్యాయం జరగాలని, స్పెషల్ డీఎస్సీ పోస్టు తీసి 100 గిరిజన నిరుద్యోగులకు అవకాశంకల్పించాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేపట్టినట్టు సురేష్ కుమార్ తెలిపారు. ఆమరణ నిరాహార దీక్ష కు సంఘీభావం గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి కూడ రాధా కృష్ణ, తడిగిరి సర్పంచ్ పి. రంజిత్ కుమార్, భీమ్సో రాష్ట్ర అధ్యక్షులు రమేష్ ,పాడేరు మండల సిపిఎం సహాయ కార్య దర్శి వి. అమర్నాథ్, ఉద్యోగ సంఘ నాయ కులు ఏం.వీర్రాజు, కే. వెంగలబాబు, ఆదివాసీ గిరిజన నిరుద్యోగ సంఘ నాయ కులు వినయ్, శివ,పాడి బెన్యణ్ ప్రజా సంఘాలు, నాయకులు పాల్గొన్నారు.

# చురుగ్గా సాగుతున్న5.526 కిలోమీటర్ల బీటీ రోడ్డు పనులు

*- 1.36 కోట్ల వ్యాయామంతో బుంగాపుట్టునుండి పులిజలమ వయా ఒరిస్సా మీదుగా రోడ్డు*
*- బుంగపుట్టు తారు రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన వైకాపా మండల అధ్యక్షులు పాంగి. పద్మారావు, సీనియర్ నేత జెవివిఎన్ మూర్తి, పార్టీ శ్రేణులు*

**ముంచంగిపుట్టు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలానికి అతి మారుమూల బుంగాపుట్టు పంచాయితీ పరిధి బుంగాపుట్టు కేంద్రం నుండి పులిజెలమ గ్రామం వయా ఒరిస్సా మీదుగా 1,36 కోట్లతో సుమారుగా 5.526 కిలోమీటర్లు బీటి రోడ్డు నిర్మాణ పనులు సరవేగంగా జరుగుతున్నాయి. ఈ తారు రోడ్డు నిర్మాణం పనులను మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముంచింగిపుట్టు మండల అధ్యక్షులు శ్రీ పాంగి పద్మారావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆ గ్రామంలో పర్యటించి బీటీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు పద్మారావు మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హయంలో మారుమూల గ్రామాలకు రోడ్డు సదుపాయాలు కల్పనే ధ్యేయంగా కృషి చేసిందని, బుంగాపుట్టు పంచాయితీ కేంద్రం సమీపంలో బ్రిడ్జి నిర్మాణంకు వైసిపి ప్రభుత్వం నిధులు కేటాయించిందని, బ్రిడ్జి నిర్మాణం పనులు చివరి దశకు చేరాయని త్వరలోనే ప్రారంభమవుతుంది దీంతో ఆయా గ్రామాలలో బీటీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుందన్నారు. సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడి నిర్మాణ పనుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డు నిర్మాణాలు పూర్తిచేయాలని కాంట్రాక్టర్ కు సూచిం చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు,స్థానిక సర్పంచ్, జె .నోబిన,సుఖదేవ్, స్థానిక నాయకులు మినుముల. అప్పారావు, లక్ష్మీపురం వైసీపీ నాయకులు వంతాల. సాధురం, ఖద్రీముఖిపుట్టు వైసీపీ నాయకులు గల్లెల. అర్జున్ బుంగాపుట్టు వార్డు మెంబర్ సీతారాం మండల పార్టీ నాయకులు గొల్లూరి . సన్యాసిరావు, రోబ్బ రాజారావు, సచివాలయ సిబ్బంది,స్థానికులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీ అక్రమాలకు పాల్పలడితే క్రిమినల్ కేసులు

*- జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్*

**పాడేరు,ఏప్రిల్29, ప్రభాతవార్త**



సామాజిక పింఛన్ల పంపిణీలో అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ఉపాధిహామీ, డి ఆర్ డి ఏ, ఐసిడి ఎస్, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ మలేరియా అధికారులతో పలు అభివృద్ధి కార్యాక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ పింఛన్ల పంపిణీలో మిగిలిన నిధులను తిరిగి ప్రభుత్వానికి చెల్లించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పింఛన్లు పక్కాగా పంపిణీ చేయాలని చెప్పారు. స్త్రీ నిధి రుణాలు రికవరీ సక్రమంగా చేయాలని అన్నారు. ఉపాధి హామీ పనులకు నిర్దేశించిన లక్ష్యాలను అధిగ మించాలని సూచించారు. మండలంలో నాలుగు వేల మందికి ఉపాధి హామీ పనులు కల్పించాలని ఆదేశించారు. మంజూరు చేసిన ఫారంపాండ్స్ పనులు ప్రారంభించి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని చెప్పారు. జాబ్ కార్డు కలిగిన వేతన దారులకు పనులు కల్పించాలన్నారు. ఎంపిడి ఓలు, సిడిపి ఓలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని చెప్పారు. బలహీనంగా ఉన్న చిన్నారులకు తగిన పోషకాహారం అందించి ఎదుగుదలకు చర్యలు చేపట్టాలన్నారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. కిషోర్ బాలికా వికాస కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయాలన్నారు. బాలల హక్కులు, విద్యా కార్యాక్రమాలు, సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని చెప్పారు. అంగాన్వాడీ కేంద్రాలకు మంజూరు చేసిన మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని స్పష్టం చేసారు. సికిల్ సెల్ ఎనీమియ పరీక్షలు నిర్వహించాలన్నారు. దోమల మందులు పిచికారీ పనులు నిర్దిష్టమైన గడుపులోగా పూర్తి చేయాలన్నారు. దోమల మందు పిచికారీ పనులుకు పంచాయతీ అధికారులు సిబ్బంది సహకారం అందించకపోతే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా పరిషత్ సి ఇ ఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ద్వమా పిడి డా. విద్యాసాగర్, డి ఆర్ డి ఏ పిడి వి.మురళి, ఐసిడి ఎస్ పిడి ఎన్. సూర్యలక్ష్మి, డి ఎల్ పి ఓ పిఎస్ కుమార్,22 మండలాల ఎంపిడి ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులతో భారీ వడగళ్ళ వాన..

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



మంగళవారం సాయంత్రం మండలంలో పలు చోట్ల వర్షం పడింది. జడ్డంగి, చెరుకుంపాలెం పలు ప్రాంతాల్లో భారీ ఈదురు గాలులుతో వడగళ్ళవాన. పడింది. విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఇళ్లల్లో ఉన్న సామాగ్రి బయటకు దూరంగా ఎగిరిపోయాయి. మామిడి కాయలు రాలిపోయాయి. జీడిమామిడి కాయలు కూడా రాలిపోయాయి.




## సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేయండి

**అరకలోయ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :**



ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న పాత్రికేయులు సమాజంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని అరకులోయ ప్రెస్ క్లబ్, ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు ఎల్ బి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక ఓ ప్రైవేటు అతిథి గృహంలో అరకలోయ కు చెందిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా చెందిన ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు చిత్తశుద్ధితో పనిచేసిన నాడే సమస్యలు పరిష్కారం మవుతాయని అన్నారు. మీడియా విలువలు కొంతమంది వలన తగ్గుతున్నాయని , పదిమందికి ఉపయోగపడి సమస్యలు పరిష్కరించి గుర్తింపు పొందిన నాడే తిరిగి మీడియా విలువలు పెరిగితాయని చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న అరకులోయ ఏపీయూడబ్ల్యూజే కార్యదర్శి రావుపల్లి రవి మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రిక విలేకరులు పాత్ర పై సరి చేసుకోవలసిన లోపాలపై సమావేశంలో వివరించారు. త్వరలో అరకులోయ ప్రెస్ క్లబ్ ఎన్నిక జరగనుందని, అదేవిధంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లాస్థాయి ఎన్నిక కూడా జరగనుందని తెలిపారు. దీనికి ముందుగా ప్రతినిధుల సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఎస్ ఏ రహమాన్, సోమేష్, డేవిడ్, దురియా గోవర్ధన్, కొల్లా రమేష్ బాబు, కొండ, కాపుగంటి హరిబాబు, భీమన్న, పైడి రాజు, సంజీవ్, ఆనంద్, ప్రణీత్, లక్ష్మణ్, ధనుంజయ్ (చంటి), కుమార్, లెనిన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 29, ప్రభాత వార్త**



రాజవొమ్మంగి బస్టాండ్ వద్ద మంగళవారం రాజవొమ్మంగి పోలీసులు ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయగా సి. ఐ. సన్యాసినాయుడు ప్రారంభించారు. ప్రజాప్రతి నిధులు, ప్రజలు, ప్రయాణికు లకు సి. ఐ. మజ్జిగను పంపిణీ చేశారు. వేసవిలో ఎండతీవ్రత దృష్ట్యా చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల అరకు టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజులు పోలీసులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో సి. ఐ సన్యాసినా యుడు, ఎస్. ఐ నరసింహామూర్తి, దంతులూరి శివరామచంద్రరాజు, గొల్లపూడి పెద్ది రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, యం.ఆర్.పై.ఎస్ జిల్లా అధ్య క్షులు మోర్త బుజ్జి,ఆటో యూనియన్ సభ్యులు, ప్రజలు, ప్రయాణికులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో అన్న ప్రసాద కార్యక్రమం

**పాడేరు,ఏప్రిల్29, ప్రభాతవార్త**



పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ప్రసాదం కార్యక్రమానికి తమర్బ ప్రసాద రావు నాయుడు (లాయర్ ) మరియు మధ్యాహ్నం అన్నదానం సుంద్రు పుట్టు గ్రామానికి చెందిన చింతాడ బాలనాయుడు సన్యాసమ్మ దంపతుల కుమారుడు చింతాడ గోపాలకృష్ణ మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ వంజంగి కాంతమ్మ, తమర్బ ప్రసాద్రావు నాయుడు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు, ఆలయ కమిటీ సభ్యులు సల్లా రామకృష్ణ, బోనంగి వెంకటరమణ, కిల్లు రాధాకృష్ణన్ నాయుడు, కొణతాల సతీష్, కారం దేముడు, కిల్లు చంద్రమోహన్, లకే రత్నబాయ్, పలాసిరమణమ్మ,టి ఈశ్వరరావు,ఉత్సవ కమిటీ సభ్యులు కేజీయ రాణి , మోద స్వరూప, జంపరంగి సత్తిబాబు, ఈశ్వర రావు, బేరా నాని, సాయి, స్వర్ణలత ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్,ఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**- విజేతలకు బహుమతులు అందజేత**

**డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



సోవ్వ గ్రామ పంచాయితీ దేముడు వలస గ్రామం యూత్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన సమ్మర్ స్పెషల్ క్రికెట్ టోర్నమెంట్ కోరంజిగూడ విన్నర్ టీమ్ కు మరియు కమలబంధ రన్నర్ ఆఫ్ గా నిలిచిన రెండు టీమ్ కెప్టెన్, వైస్ కెప్టెన్ ల చేతుల మీదగా బహుమతులు అందసజేసిన ముఖ్య అతిధులు సోవ్వా పంచాయతి సర్పంచ్ పొండోయి అశోక్ కుమార్ వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ పాంగి నరసింగరావు డుంబ్రిగుడ మండల సూపర్ ఎంపీపీ బాక సింహాచలం డుంబ్రిగుడ మండల వైసీపీ వైస్ ప్రెసిడెంట్ ,సోవ్వ పంచాయితీ మాజీ సర్పంచ్ పొట్టంగి రాంప్రసాద్ ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ క్రీడా పోటీలవల్ల మానసిక ఉల్లాసాన్నిస్తుందని అన్నారు. టోర్నమెంట్ వల్ల క్రీడాకారులకు ప్రోత్సహించినట్లు ఉంటుందని పేర్కొన్నారు. యువత క్రీడలో మరింతగా రాణించాలని కోరారు. క్రీడాకారులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. టోర్నమెంట్ నిర్వహణకు కారకులైన మేనేజ్మెంట్ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ సభ్యులు సాడేమ్ అనిల్, రామ్ నాథ్, గోపాల్ మరియు గ్రామ నాయుడు పొట్టంగి కిరణ్ ఫీల్డ్ అసిస్టెంట్ పాడనాయక్ రెల్లి, విఓఏలు నగేష్ లు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్ వికాసం శిక్షణ మాడ్యూల్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**పాడేరు, ఏప్రిల్ 29,ప్రభాతవార్త**



కిషోర్ వికాసం శిక్షణ మాడ్యూల్‌ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కలెక్టరేట్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ద్వామా పీ డీ డా.విద్యాసాగర్, డిఅర్డీఏ పీ డీ వై.మురళీ, ఐ సి డి ఎస్ పి డీ ఎన్.సూర్యలక్ష్మీ, డీ ఎల్ పి ఓ పిఎస్ కుమార్, విద్యాశాఖ అధికారి బ్రాహ్మాజీరావు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ సిపి పార్టీ నాయకులను విమర్శించే హక్కు మీకు లేదు

## - వైకాపా రాష్ట్ర నేత "వీసం"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



గ్రామపంచాయతీలో వార్డు సభ్యులుగా గెలవలేని వ్యక్తులు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు పై విమర్శలు చేయడానికి అర్హత లేదని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ నాయకులు వీసం రామకృష్ణ అన్నారు. నక్కపల్లి లో ఆయన మంగళవారం స్థానిక మాట్లాడుతూ మండలంలోని వేంపాడు సబ్ స్టేషన్ లో ఐదు మెగావాట్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు విషయంలో వైఎస్ఆర్ సిపి అధికారంలో ఉన్నప్పుడు మంజూర అయిందని, ఇది నగ్న సత్యం అని, అటు ట్రాన్స్ఫార్మర్ అధికారులకు ఆ ట్రాన్స్ఫార్మర్ విషయంలో స్థానికంగా నిరంతరం పనిచేసిన వేంపాడు లో ఉన్న స్థానిక నాయకులకు తెలుసని, కానీ ఏ కృషి చేయకుండా ఏ పదవి ఉందని ట్రాన్స్ఫార్మర్ ప్రారంభిస్తారని ప్రశ్నించారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రజలు చూసి నవ్వుతున్నారని మమ్మల్ని చూసి ఏమాత్రం నవ్వడం లేదని, ఇది తెలుసుకొని మాట్లాడితే మంచిదని రామకృష్ణ అన్నారు. నక్కపల్లి లో టిడిపి పరపతి ఏంటో అందరికి తెలుసని మీరు మాట్లాడడానికి సరిపోరని అన్నారు. ప్రతి సారి 11సీట్లు వచ్చాయంటూ మాట్లాడుతున్న నక్కపల్లి టిడిపి నాయకులు గత 20 ఏళ్లలోనక్కపల్లి మండల కేంద్రం లో ఏ పదవి గెలిచారో ఏ పదవిని గెలిపించారో సమాధానం చెప్పాలని వీసం రామకృష్ణ అన్నారు.కనీసం ప్రజల చే ఎన్నుకోబడని ఏ పదవి లేకుండా ఏ అర్హత ఉందని ట్రాన్స్ఫార్మర్ ప్రారంభిస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రి ఉంటుండగా ఏ పదవులు లేని వారు ప్రభుత్వం నిధులతో నిర్మించిన పథకాలను ప్రారంభం చేసే దుస్థితి కి టిడిపి దిగ జారిపోయిందన్నారు. ప్రోటో కాల్ పాటించకుండా ఎటువంటి పదవి లేని వారే టిడిపి లో శంకుస్థాపనలు, ప్రారంభో త్సవాలు చేస్తున్నారన్నారు. వైఎస్ అర్ సి పి ని విమర్శించే ముందు మీ స్థాయి మీ పార్టీ స్థాయి ఏంటో తెలుసుకుని మాట్లాడాలన్నారు. ఒక్కడిగా పోటీ చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 151 సీట్లు తో అధికారం దక్కించుకున్న ఘనత వైఎస్ అర్ సిపి దన్నారు. మూడు పార్టీలు కలసి ఘోరంగా ఓడిపోయినా చరిత్ర మీదని ఇది తెలుసుకోకుండా మాట్లాడుతున్నారంటే ఆశ్చర్యం కలిగిస్తుంది అన్నారు. మంగళ గిరి లో లోకేష్ ని అక్కడ ప్రజలు ఓడించేసారన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. పొత్తు లేకుండ ఎన్నికల్లో పోటీ చేసే సత్తా లేని వాళ్ళు కూడా వైఎస్ అర్ సి పి ని విమర్శలు చేయడానికి సరిపోరని రామకృష్ణ అన్నారు. జనసేన మద్దత్తు లేకపోతే టిడిపి కను మరువయ్యేదాన్నారు. ఈ విషయాన్ని నేరుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్న వేదికపైనే ఎమ్మెల్సీ నాగబాబు మాట్లాడారని ఈ విషయం కూడా తెలుసుకోకుండా మాట్లాడటం దారుణం అన్నారు. మీకు మీ పార్టీ కి అసెంబ్లీ ని రద్దు చేసి వంటరి గా పోటీ చేసి అధికారం లోకి రావాలని పిలుపునిచ్చారు.అమ్మ ఒడి, నాన్న తడి అని విమర్శలు చేస్తున్న మీరు అదే పథకానికి పేరు మర్చి తల్లికి వందనం ఇస్తామని చెబుతున్నారు. తల్లికి వందనం ఇవ్వకుండా నాన్న కి ఇందనం మాత్రం పూర్తిగా ఇస్తున్నారని విమర్శించారు. విమర్శలు చేసేముందు పూర్వ పరిస్థితులు తెలుసుకొని చేయాలని రామకృష్ణ హితవు పలికారు. గత మూడు దశాబ్దాలు గా మండల కేంద్రం లో సర్పంచ్ ,ఎంపీటిసి పదవులు గెలిపించుకున్న సత్తా కలిగి ఉన్నామన్నారు.వైఎస్ అర్ సి పి పై చౌక బారు విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెప్తామన్నారు. కరోనా సమయం లో ప్రజల్ని ఆదు కున్న ఘనత జగన్ ప్రభుత్వానిదే నన్నారు. ఆయనతోపాటు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ఐనంపూడి బంగార్రాజు (మణి రాజు), పొడగట్ల పాపారావు ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ బచ్చల రాజు, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, పలువురు వైకాపా నాయకులు ఉన్నారు.

## టిడిపి గ్రామ శాఖ అధ్యక్ష ఎన్నికలలో నాలుగు ఏకగ్రీవం

**వి.మాడుగుల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



మండలంలో నాలుగు పంచాయతీల్లో టిడిపి గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శి ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. మంగళవారం జాలంపల్లి పంచాయతీ గ్రామ శాఖ అధ్యక్షులుగా బాణం భీమలింగేశ్వర రావు, కార్యదర్శిగా బచ్చల కన్నయ్య దొర, ఎల్ పొన్న వోలు గ్రామ శాఖ అధ్యక్షులుగా యాన్నం శెట్టి సత్య రావు, కార్యదర్శిగా గండి పడాల రమేష్ బాబు, జంపెన గ్రామ శాఖ అధ్యక్షులుగా యన్నం శెట్టి కొండలరావు, కార్యదర్శిగా రాకోటి చిన్నోడు సత్య వరం గ్రామ శాఖ అధ్యక్షులుగా జెర్రిపోతులు సూర్యనారాయణ కార్యదర్శిగా జాజులు శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు మాడుగుల నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు , టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అద్దిపల్లి జగ్గారావు, మండల క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్, నాయకులు బిశెట్టి శ్రీనివాసరావు, ఉండూరు దేవుడు కమిటీ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు ఎన్నుకోవడం జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాల వారి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చినదొడ్డిగల్లు గ్రంధాలయంలో చిత్రాలేఖనం ఫోటీలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు సందర్భంగా నక్కపల్లి మండలం చినదొడ్డిగాల్లు శాఖ గ్రంధాలయం లో మంగళవారం గ్రంధాలయ అధికారి కె. జనార్ధన్ ఆధ్వ ర్యంలో పాఠశాల విద్యార్థులకు చిత్రాలేఖనం ఫోటీలు నిర్వహించారు. విద్యార్థులు ప్రకృతికి సంబందించిన చిత్రాలు, దేశానాయకుల చిత్రాలు,పర్యావరణ పరిరక్షణ,భూమిని రక్షించడం,గ్రంధాలయము మన ఊరు పక్షులు,పచ్చని చెట్లు,ఆహ్లాదకరమైన పర్యావరణం చిత్రలపై బొమ్మలు వేశారు. చిత్రాలేఖనం వలన పిలల్లో అవగాహనా పెరుగుతుందని వారిలో సుజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ ఫోటీలు దొహత పడతాయిని అన్నారు. విజేతలకు ముగింపు రోజున బహుమతులు అందజేస్తామని జనార్దన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిని 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పదాన్ని విద్యార్థులు పెంచుకోవాలి


**నర్సీపట్నం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



మాయ లేదు..మంత్రం లేదు అంతా సైన్స్నే ఆధారపడి ఉందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.త్రిమూర్తులరెడ్డి అన్నారు. మంగళవారం నర్సీపట్నం శాఖా గ్రంధాలయంలో గ్రంథాలయాధికారి పీ. దమయంతి ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి విజ్ఞానం శిబిరంకు హాజరై మాట్లాడారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పదాన్ని పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం శాస్త్రీయ దృక్పదాన్ని పెంచే విధంగా సైన్స్ మ్యాజిక్ ఐటమ్స్ చేసి చూపించి విద్యార్థులకు నేర్పించారు. ప్రారంభంలో గురజాడ అప్పారావు దేశభక్తి గీతాన్ని విద్యార్థులకు నేర్పించి భావాన్ని వివరించారు. అనంతరం సీహెచ్. భవానీ విద్యార్థులలో సృజనాత్మకతను పెంచే విధంగా కథలు చెప్పి ఆలోపింపజేశారు. పీ.ప్రభాకర్ ఇండోర్ గేమ్స్ ఆడించారు. రెండోరోజు జరిగిన క్యాంపులో 40 మంది విద్యార్థులు హాజరయ్యారు.

## పహల్గాం మృతులకు నివాళులర్పించిన "బోడపాటి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**





జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళగిరి పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పహల్గాం మృతులు నివాళులు కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ రాష్ట్ర డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ తుంపాలమ్మ 9వ వార్షికోత్సవం


**కసింకోట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



మండలంలోని అచ్చర్ల గ్రామంలో మంగళవారం గ్రామ దేవత శ్రీ తుంపలమ్మ తల్లి ఆలయ తొమ్మిదవ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దొడ్డి నాగేశ్వరరావు, నిమ్మదాల సన్యాసినాయుడు, నయనం శెట్టి రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## గొడిచెర్ల గ్రామ టిడిపి అధ్యక్షులుగా "నల్లల నారాయణరావు"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని గొడి చెర్ల గ్రామ శాఖ టిడిపి అధ్యక్షు లుగా నల్లల నారాయణరావును నక్కపల్లి మండల పరి షత్తు మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన రమణ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గొడిచెర్ల గ్రామంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో



నక్కపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావులో మాట్లాడుతూ టిడిపి కార్యకర్తగా పనిచేయడం ఒక అదృష్టమని, క్రమశిక్షణ కలిగిన పార్టీ అని అన్నారు. వెలగ నారాయణరావుతో ఉపాధ్యక్షులుగా ముల్లి నాగరాజులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వెలగా శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

# క్వారీలను తనిఖీ చేసిన డీఎస్పీ శ్రావణి

**అనకాపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



మండలంలోని వేట జంగాలపాలెం లో నల్లరాతి క్వారీలను డీఎస్పీ శ్రావణి తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు మేరకు డీఎస్పీ శ్రావణి ఆధ్వర్యం లో అనకాపల్లి రూరల్ సిఐ జి.అశోక్ కుమార్, అనకాపల్లి రూరల్ ఎస్ఐ జి.రవి కుమార్, మైనింగ్ డిపార్ట్ మెంట్ కి చెందిన రాయల్టీ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాస్ మరియు రెవెన్యూ అధికారులు మంగళవారం వేట జంగాల పాలెం గ్రామంలో ఉన్న నల్ల రాయి క్వారీ లను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీల్లో బాగంగా ఒక క్వారీ దగ్గర ఏపీ 07 టీఎం 0651 లారీ ఒకటి నల్ల రాయి లోడుతో ఉన్నది. అతనిని విచారించగా సదరు నల్ల రాయి లోడు ను వేటజంగాలపాలెం లో ఉన్న లైసెన్స్ గడువు ముగిసి ఆగిపోయిన క్వారీ లో వేట జంగాల పాలెం కి చెందిన బండి క్రాంతి అనే అతను రాయిని తవ్వి లారీలో లోడ్ చేసి పంపించినట్లు నిర్ధారణ అయినది. అంతట మైనింగ్ అధికా రులు మరియు పోలీస్ అధికారులు వీఆర్వోలు సమక్షంలో పంచనామా రాసి సదరు లారీని సీజ్ చేయడమైనది. అదేవిదంగా మైన్స్ డిపార్ట్ మెంట్ వారు అతను తవ్విన ప్రాంతాన్ని సర్వే చేసి అతను తవ్విన ఏరియా ఆధారంగా అతనికి జరిమానా విధించడం, తదుపరి చర్యలు తీసుకోబడతాయని డీఎస్పీ తెలిపారు.

# జూన్ 3వ తేదీ మాడుగుల మోదకొండమ్మ పండుగ

**వి.మాడుగుల ఏప్రిల్ 29, ప్రభాతవార్త:**

జూన్ 3వ తేదీన మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి పండుగ జరుపుటకు ముహూర్తం ఖరారు చేశారు. మంగళవారం స్థానిక మాడుగుల శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో ఏర్పాటుచేసిన



విలేకరుల సమావేశంలో ఆలయ చైర్మన్ పుప్పాల అప్పలరాజు ముహూర్త పత్రికను ప్రకటించి జూన్ 3వ. తేదీ మంగళవారం అమ్మవారి పండుగలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి ఏటా నిర్వహించే మోదకొండమ్మ పండుగకు నెల రోజులు ముందుగా అమ్మవారి ఘటాలను శతకం పట్టు వద్ద కొలువు చేసి నెల రోజులు పూజ చేయడం ఆనవాయితీ. ఆ క్రమంలోనే మే 1వ తేదీన గురువారం ఉదయం ఏడు గంటల 45 నిమిషాలకు మాడుగుల అమ్మవారి శతకం పట్టు వద్ద రాట వేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే మే 4వ తేదీన ఆదివారం సాయంత్రం ఆరు గంటల 55 నిమిషాలకు అమ్మవారి గుడి దగ్గర చాటింపు వేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే మే ఆరవ తేదీన మంగళవారం ఉదయం 9 గంటల 5 నిమిషాలకు అమ్మవారి శతకం పట్టు వద్ద ఘటాలు నిలుపుటకు



ముహూర్తం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ ప్రకటించింది. ప్రతి సంవత్సరము నిర్వహించే అమ్మవారి ఉత్సవం ఘనంగా జరిగే లాగున ప్రజలందరూ సహకరించాలని కమిటీ సభ్యుల ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీనాథు శ్రీనివాసరావు ( దేవరపల్లి శ్రీను), ఆలయ కమిటీ సభ్యులు దంగేటి సూర్యారావు, ఉత్సవ కమిటీ సభ్యులు ఢిల్లీ నానాజీ, కె.భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 2న మెగా డిఎస్సీలో అన్యాయంపై బంద్‌కు సిద్ధం కావాలి: ఆదివాసీ జె. ఏ. సి పిలుపు

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



ముంజవరం గ్రామంలో ఆదివాసీ జె.ఏ.సి కమిటీ మంగళవారం మెగా డిఎస్సీ లో ఆదివాసీ నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయంపై ప్రభు త్వం స్పందించకపోతే వచ్చే నెల 2తేదీన తలపెట్టనున్న బంద్‌కు సిద్ధంగా ఉండాలని జె. ఏ సి నేతలు వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మెగా డిఎస్సీలో 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీ నిరుద్యోగ యువతకు జి. ఓ నెంబర్. 3 ప్రకారం అమలు జరుగక పోవడంతో తీవ్రనష్టం జరుగుతుందని, ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం జి. ఓ నెంబర్. 3 కి బదులుగా నూరు శాతం ప్రభుత్వ శాఖల్లో ఉద్యో గాలు ఆదివాసీలకు కలిస్తామన్న ప్రకటన ఈనెల 30 తేదీ లోపు చేయకపోతే మే 2 తేదీన తలపెట్టిన రాష్ట్ర బంద్ కు అందరూ సిద్ధంగా ఉండాలని వంతు బాలకృష్ణ, తాము సూరిబాబు అవగాహన కల్పించి పిలుపు నిచ్చారు. అన్ని గ్రామాల్లో చదువుకున్న యువత, ఆదివాసీ మేధావులు, ప్రజాసంఘాలు, రైతులు, మహిళలు, ప్రజాప్రతినిధులు భవిష్యత్తు దృష్టితో బంద్‌కు స్వచ్ఛందంగా పాల్గొనాలని గంపా నాగరాజు, బీరబోయిన రామకృష్ణ తెలి యజేసారు. కార్యక్రమంలో వంతు బాలకృష్ణ పీసా మండల అధ్యక్షులు తాము సూరిబాబు, గంపా నాగరాజు, ఈపూరి వెంకటరమణ, ఈకా గాంధీ, బీరబోయిన రామకృష్ణ, గుమ్మడి ప్రసాద్,నాగరాజు, కొనకం భీమరాజు, నాని, కాకర రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆటోని ఢీ కొట్టిన ట్రావెల్ బస్సు.. నలుగురికి తీవ్ర గాయాలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ఉద్దండ పురం జాతీయ రహ దారిపై ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి ఆటో ను ఢీకొట్టిన సంఘ టనలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం రాత్రి అడ్డు రోడ్డు నుంచి ఉద్దండపురం వైపు వస్తున్న ఆటోలో ఆ గ్రామానికి చెందిన చిట్టిమూరు సత్తిబాబు, ఏడిది అప్పన్న, గాథమాలక్ష్మీ, వి. వెంకటరమణ ఆటో ఎక్కారు. వారి గ్రామం వద్ద దిగుతుండగా విశాఖ నుంచి వస్తున్న ట్రావెల్స్ బస్సు ఢీ:కొట్ట డంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని హుటాహుటిన నక్కపల్లి 50 పడకల ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. నక్కపల్లి పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.

## మన్యంలో పట్టు రైతుల అవగాహనా సదస్సులు

**చింతూరు ఏప్రిల్ 29 ప్రభాతవార్త**



మన్యంలో టాస్సార్ పట్టు సాగు పెంపు లక్ష్యంగా హార్టీ కల్చర్ శాఖ కృషి చేస్తుంది. పైడిగూడెం కేంద్రంగా పట్టు వస్త్రాల తయారీకి బీజం పడటంతో పట్టు సాగు చేసే రైతుల సంఖ్య ను పెంచి నాలుగు మండలాల్లో సుమారు 450 హెక్టర్లలో పట్టు సాగు చేయటానికి వ్యూహరచన చేస్తున్నారు. అందుకోసం ఇప్పటికే చింతూరు, కూనవరం మండలాల్లోని మారుమూల గ్రామాల్లో రైతులను ఎంపిక చేసి వారికి అవగహన సధస్సులు నిర్వహిస్తున్నారు.పొట్లవాయిగూడె, పల్లూరు, అయ్యవారిగూడెం గ్రామ రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రంపచోడ వరం సెంట్రల్ సిల్క్ బోర్డు సైంటిస్ట్ డాక్టర్ ప్రకాష్ హజరై నూతన టస్సార్ రైతులకు పంట కాలంలో తీసుకోవలసిన సాంకేతిక సలహాలు ఇచ్చారు. 202526సంవత్సరలో 450 హెక్టర్లు లక్ష్యంము గా చేసుకొని కొత్త గ్రామలను ఎంపిక చేసుకొని, రైతు లకు పట్టు పరిశ్రమ శాఖ నుండి వచ్చు రాయితీలను, పంటసాగు, ఆదాయం, ఆర్థిక పరిపుష్టి ఎలా సాధించలో వివరించారు.

## కిశోర వికాసం పై మండల స్థాయి సమావేశం

**కొయ్యూరు ఏప్రిల్ 29 ప్రభాతవార్త**

ఎంపీడీవో ఎస్ కే వి ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో కిశోర వికాసం పై ఐసిడిఎస్ సూపర్వైజర్స్ తో కలిసి మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని మహిళా కార్యదర్శులు అందరూ హాజరయ్యారు. మే 2వ తేదీ నుండి 18 సంవత్సరాల లోపు కిషోర బాలికలకు సమ్మర్ క్యాంప్ ఐసీడీస్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ఈ ప్రత్యేక మండల స్థాయి కార్యక్రమం నిర్వహించినట్టు సిడిపిఓ విజయ కుమారి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమానికి మహిళా కార్యదర్శిలు, మహిళా పోలీసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## కిషోర వికాసం పై మండలస్థాయి అధికారులు సమావేశం

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 29, ప్రభాత వార్త**

కిషోర వికాస కార్యక్రమం పై రాజవొమ్మంగి తహసీల్దారు కార్యాలయంలో మండలస్థాయి అదికారులు సమావేశం. మంగళవారం జరిగింది. గ్రామస్థాయిలో చేపట్టే కార్యక్రమాలపై సి. డి. పి. ఓ దేవమణి వివరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటో తేదీ నుండి పదో తేదీ వరకూ గ్రామస్థాయిలో కిషోర వికాసం కార్యక్రమంపై గ్రామకమిటీలు ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. కిషోర వికాసంలో ప్రధానంగా 15 నుండి 18 సం. వయస్సు గల కౌమారదశలో ఉన్న బాలికలపై దృష్టి సారించి వారికి గ్రామకమిటీ గా అంగన్వాడీ, ఆశవర్కర్లు, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్, మహిళా సంఘ ప్రతినిధులు, మహిళా. పోలీసులు. ఐక్యంగా పాఠశాలకు వెళ్లకుండా ఇంటి వద్దే ఉంటున్న కిషోర బాలికలకు బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు, వివిధ రకాల ఆరోగ్య సమస్యల్పుఐ అవగాహనను కల్పిస్తారని సి. డి. పి. ఓ అన్నారు

# డీఈవో గిడ్డి అప్పారావు నాయుడుని సత్కరించిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్

**అనకాపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**



జిల్లా పరిధిలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ, ఉత్తమ ఫలితాల సాధనకు విశేష కృషి చేసిన అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు ను నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం సత్కరించారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమం లో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు తుంపాల వెంకటరమణ, నక్కా శ్రీనుబాబు సత్కరించి, అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యత లు స్వీకరించిన నాటి నుంచి 10వ తరగతి సిలబస్ పూర్తి చేయించ డంలోనూ, ప్రత్యేకత నిర్వహించడంలోనూ ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు.జిల్లాలో పదవ తరగతి పరీక్షల్లో ఎటువంటి సమస్యలు, ఇబ్బందులు, అవినీతి, అక్రమాలు, ఆరోపణలకు తావు లేకుండా పక్కాగా నిర్వహించారని కొనియాడారు. అలాగే జిల్లాలో ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు, ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. జిల్లా కేంద్రం అనకాపల్లి లోనే రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి వచ్చిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం, ఓపెన్ స్కూలు ఇంటర్మీడియట్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం పక్కా ఏర్పాటులతో ఆయనసారధ్యంలో విజయవంతంగా సకాలంలో పూర్తయిం దన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో జిల్లా ఐదో స్థానం పొందడంతో పాటు, జిల్లాలో పలువురు విద్యార్థులు అత్యధిక మార్కులను సాధించి రాష్ట్ర స్థాయిలో మన్ననలు పొందారన్నారు. రానున్న విద్యా సంవత్సరంకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి, ఆయన బృందాన్ని అభినందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా త్వరలో రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న ఉపాధ్యాయ బదిలీలను ఆన్లైన్ విధానం కాకుండా, కౌన్సిలింగ్ విధానంలో నేరుగా నిర్వహించాలని, ఖాళీలన్నింటికీ పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయ స్థానాల ఖాళీలను బ్లాక్ చేయకుండా, అన్ని ఖాళీలను కౌన్సిలింగ్ లో చూపించాలని, ఉపా ధ్యాయులకు చెల్లించాల్సిన పరీక్షల రెమ్యూనరేషన్లు విడుదల చేయా లని, యూపీ స్కూల్, ప్రైమరీ స్కూల్ విద్యార్థుల రూల్ ప్రకారం ఎస్జీటీలను నియమించాలని కోరారు. ఉమ్మడి జిల్లా విశాఖ ప్రాతి పదికన బదిలీలు జరుగుతున్నప్పటికీ అనకాపల్లి జిల్లాకు చెందిన ఉపాధ్యాయుల బదిలీల కోసం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ప్రత్యేకసెల్ ఏర్పాటుచేసి ఉపాధ్యాయులకు అవసరమైన సమా చారం, సహకారం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కోట్నీ రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు, జిల్లా ఉపాధ్యక్షులు రాజా రమేష్, బుచ్చియ్య పేట మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు నాయుడు, లోకేష్, చోడవరం మండల శాఖ ప్రధాన కార్యదర్శి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ-2 విజయ్ కుమార్ ఉద్యోగ విరమణ నేడు

## వీడ్కోలు సత్కారానికి ఏర్పాట్లు పూర్తి



నెల్లిమర్ల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

నెల్లిమర్ల మండల విద్యాశాఖాధికారి -2 ఈపు విజయకుమార్ ఈ నెల 30వ తేదీ బుధవారం ఉద్యోగ విరమణ చేయనున్నారు. 1983లో సెకండరీ గ్రేడ్ టీచర్గా ఉద్యోగం సాధించి మండలంలోని సారిపల్లి సమితి ప్రాథమిక పాఠశాలలో ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించిన ఆయన తిరిగి ఇదే మండల విద్యాశాఖాధికారి హోదాలో ఉద్యోగ విరమణ చేస్తుండడం యాదృచ్ఛికం. ఎస్జిటిగా కొన్నేళ్లు పనిచేసిన తర్వాత స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్)గా పదోన్నతి పొందారు. తర్వాత ప్రధానోపాధ్యాయుడుగా పదోన్నతి పొంది జిల్లాలోని జొన్నవలస, పెదబంటుపల్లి ఉన్నత పాఠశాలల్లో పనిచేసారు. రెండు సంవత్సరాల క్రితం మండల విద్యా శాఖాధికారి 2గా పదోన్నతి పొంది నెల్లిమర్ల మండలంలో విద్యారంగ అభివృద్ధికి కృషిచేశారు. ఉపాధ్యాయుడుగా ఉత్తమ సేవలు అందించి జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్నారు. అలాగే ఈయన వృత్తి బోధన అయితే ప్రవృత్తి నాటక రంగం, నాటక రంగంలో గత 50 సంవత్సరాలుగా ఎన్నో పాత్రలు వేసి ఎంతో మంది ప్రముఖుల చేతుల మీదుగా సత్కారాలు అందుకున్నారు. ఈ వీడ్కోలు సత్కారం జరజాపేటలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో నిర్వహించనున్నారు. ఎం.ఈఓ 1యుఎస్ఎన్ మూర్తి అధ్యక్షతన జరుగుతున్న ఈ కార్యక్రమానికి ఎం.ఎల్.ఎ లోకం నాగ మాధవి, ఎంఎల్ సి డా.పి వి వి సూర్యనారాయన రాజు ( సురేష్ బాబు), ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు తో పాటు పలువురు ప్రముఖులు హాజరు కానున్నారు.

# రోగులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## ఏరియా ఆసుపత్రినిఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



పార్వతీపురం, ఏప్రిల్29, ప్రభాతవార్త

ప్రజలకు వైద్యులు అంటే దేవుళ్ళని, అటువంటి వైద్యులు ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి వైద్యం అందించాలని స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. మంగళవారం ఆయన ఏరియా హాస్పిటల్ ఆకస్మికంగా సందర్శించారు. ఆయన మాట్లాడుతూ రోగులపట్ల ముఖ్యంగా చిన్నారుల పట్ల వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. చిన్నపిల్లల వార్డును, డయాలసిస్ వార్డును సందర్శించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. చిన్నపిల్లలకు ఏదైనా సమస్య ఉంటే ఏరియా ఆసుపత్రిలో పరీక్షించి చికిత్స చేయాలి కాని ప్రతి టెస్ట్కు బయట ప్రైవేట్ క్లినిక్లకు పంపించడం ఎంతవరకు సమంజసమని వైద్యులను ఆయన ప్రశ్నించారు. వైద్యులు సమాధానం చెప్పకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై మన జిల్లా ప్రాంతీయ ఆసుపత్రిలో ఇటువంటి సమస్యలు పునావృతమైతే వైద్యులపై, సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన వైద్యులను, సిబ్బందిని హెచ్చరించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్ నారాయణ (జయబాబు), పట్టణ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నేడే శ్రీ శ్యామలాంబ ఆలయ గోపుర కలశ ప్రతిష్ట



సాలూరు, ఏప్రిల్29, ప్రభాతవార్త

సాలూరు ప్రజల కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ శ్యామలాంబ అమ్మవారి గోపుర కలశ ప్రతిష్ట మహోత్సవం నేడు సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు. ఆలయ మండపానికి అలాగే గోపురశిఖర కలశానికి దాత వేమిరెడ్డి రత్న జగన్నాథం సమకూర్చిన 50 లక్షలతో నూతనంగా అభివృద్ధి చేశామని కేతిరెడ్డి చంద్ర చెప్పారు.అలాగే అమ్మవారి ఆలయ శిఖరకలశ ప్రతిష్ట యజ్ఞహోమాలతో వేద పండితులతో అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు. అంతేకాకుండా మధ్యాహ్నం శ్రీ శ్యామలాంబ అమ్మవారి అన్నప్రసాద వితరణ భక్తులకు ఉంటుందని తెలియజేశారు.అలాగే మే నెల 18, 19, 20, తేదీలలో జరగబోవు అమ్మవారి పండగ సందర్భంగా గుడి ప్రాంగణం టైల్స్తో సుందరంగా తీర్చిదిద్దడానికి గుప్తదాత ఇచ్చిన 5 లక్షలతో శరవేగంగా పనులుజరుగుతున్నాయని ఇంకా దాత బోను గంగరాజు ఇచ్చిన లక్ష రూపాయలతో అందంగా మొక్కలతో గార్డెన్ ఏర్పాటు చేస్తున్నామని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అక్యాన అప్పారావు, కమిటీ సభ్యులు తెలిపారు.

# కష్టం ఫలించింది పదవి దక్కింది..



శృంగవరపుకోట, ఏప్రిల్29, ప్రభాతవార్త

పార్టీలో సీనియర్లు జూనియర్లు అని కాదు పార్టీకి ఎంత వరకు అండగా ఉన్నారు ఎంత సేవ చేశారనేదే ముఖ్యం.పదవులు సీనియర్లుకు దక్కుతాయి జూని యర్లుకు దక్కుతాయి.ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన విధానంలో ఈసారి మార్పు స్పష్టంగా కన్పించింది. పదవుల్లో ఎక్కువగా యువరక్తాన్ని నింపుతున్నారు. ముందు ముందు పార్టీ బలోపేతానికి యువరక్తం అవసరమని భావిస్తున్నట్లు ఉందని తెలుస్తుంది. ఈప్రకారంగా ఇప్పటి వరకు మూడు దఫాలుగా ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో ఎక్కువగా యువతకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాధాన్యత కల్పించారు. రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి గొంపక్రిష్ణకు అవకాశం ఇచ్చారు.జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డిసీఎంఎస్)చైర్మన్గా గొంపకు పదవి దక్కింది.అప్పట్లో నియోజకవర్గ సీనియర్ నాయకురాలు రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా ఎన్నికైన కోళ్ల లలితకుమారికి మరోక అవకాశం ఇస్తూ ఎమ్మెల్యే టిక్కెట్ ను చంద్ర బాబు ఆమెకు కేటాయించారు.ఇక చంద్రబాబు ఆదేశాలు మేరకు కోళ్లకు టిక్కెట్ ను కేటాయించడంతో గత ఎన్నికల్లో కోళ్ల లలితకుమారి గెలుపుకు గొంప అహర్నిశలు కృషి చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈవిధంగా గొంప కష్టం ఫలించి పదవి దక్కిందనడంలో ఎటువంటి సందేహం లేదు

# మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



రామభద్రపురం, ఏప్రిల్ 29,ప్రభాతవార్త

బలస శ్రీను లేబర్ కోడ్ చట్టాలతో కార్మికులకు తీవ్ర నష్టమని మండల నాయకులు బి.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఆరిక తోట సెక్టార్ దగ్గర మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్నికుల హక్కులుపై దాడీ చేస్తుంది అని విమర్శించారు. ఈసందర్భంగా ఆ కార్మికుల పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మార్చివేసి 4 లేబర్ కోడ్ చట్టాలను అమలు చేయడం దుర్మార్గమన్నారు. లేబర్ కోడ్ చట్టలతో కనీస వేతనాలు, సమ్మె హక్క కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని, పాత చట్టాలను అమలు చేయాలని కోరుతూ మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సెక్టార్ లీడర్లు సత్యవతి, పీ.కలావతి, పి.శాంతి, జీ.రమణి తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడ్డ గంజాయిని తనిఖీ చేసిన డిప్యూటీ కమిషనర్



శృంగవరపుకోట, ఏప్రిల్ 29,ప్రభాతవార్త

ఎస్.కోట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాలుగు కేసుల్లో ఇటీవల పట్టుబడి సీజ్ చేసిన 807 కేజీల గంజాయిని జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ ఎస్ వివిఎన్ బాబ్జీరావు తనిఖీ చేశారు.పట్టుబడిన గంజాయిని ధ్వంసం చేయాలని ఎక్సైజ్ సీఐ సీహెచ్ రాజేష్ ను ఆయన ఆదేశించారు.ఈసందర్భంగా డిప్యూటీ కమీషనర్ బాబ్జీ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా,నాటుసారా తయారీ, అమ్మకాలు,అక్రమ మద్యం అమ్మకాలు నిర్వహిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ పి.రామచంద్రరావు, ఎస్.కోట ఎక్సైజ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పలు గ్రామాలకు విద్యుత్ కట్ నేడు

నెల్లిమర్ల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మండలంలోని సతివాడ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఒమ్మి, రామతీరం రూరల్ ఫీడర్ ల పరిదిలోని లైన్ల నిర్వహణ, చెట్ల తొలగింపు తదితర కార్యక్రమాల కోసం ఆయా ప్రాంతాల్లోని పలు గ్రామాల్లో ఈ నెల 30వ తేదీ ఉదయం, 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విజయనగరం టౌన్ డివిజన్ ఇఇ పి.త్రినాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ఫీడర్ల పరిధిలో ఉన్న మధుపాడ. పినతరిమి, పెదతరిమి, బొప్పడం, వల్లూరు, బుచ్చన్నపేట, బొడ్డపేట, ఒమ్మి, మల్యాడ.. వెంకన్నపాలెం గ్రామాల్లో, విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులు ఈ విషయాని గమనించి తమకు సహకరించాలని ఆయన సూచించారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని 4 గురికి గాయాలు



కురుపాం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మండలం మొండెంఖల్ సమీపంలోని దొంతికొండ దగ్గర ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని నలుగురికి గాయాలయ్యాయి. మంగళవారం జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి స్థానికులు వెంటనే ఫీడర్ అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించడంతో గాయాలైన వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఫీడర్ అంబులెన్స్లో తరలించి ప్రధమ చికిత్స అందించారు. విజయ్ 23, జీవన్ 19, రాజు 40, సింగ 65 ప్రధమ చికిత్స అందించిన అనంతరం ఇద్దరికీ భద్రగిరి హాస్పిటల్కు, మిగతా ఇద్దరికీ పార్వతీపురం జిల్లా కేంద్ర హాస్పిటల్కు తరలించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

# కొండలక్ష్మీపురం రైల్వే వంతెన నిర్మాణంపై కొనసాగుతున్న పంచాయతీ

## మూడు ప్రతిపాదనలకు సమ్మతించని గ్రామస్తులు -ఒకటి రెండురోజుల్లో తుది నిర్ణయం తీసుకోనున్న జాయింట్ కలెక్టర్

గరివిడి ఏప్రిల్,29 ప్రభాతవార్త

మండలంలోని కొండలక్ష్మీపురం గ్రామ రైల్వే గేటు వద్ద నిర్మించనున్న రైల్వే ప్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం పై అధికారులు సూచించిన ప్రతిపాదనలకి గ్రామస్తులు అంగీరించడం లేదు.గత కొద్దిరోజులుగా పంచాయతీ కొనసాగుతోంది. గ్రామస్తులు కలెక్టర్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం,తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ తమకు అనుకూలంగా వంతెన నిర్మాణం చేపట్టాలని సంభందిత అధికారులుకి మొర పెట్టుకుంటున్నారు. గ్రామస్థులకి నచ్చచెప్పేందుకు గరివిడి తహశీల్దార్ చింత బంగార్రాజు పలు మార్లు గ్రామానికి వెళ్లి ప్రయత్నాలు చేస్తున్నారు. తొలుత రైల్వే గేటు వద్ద వంతెన నిర్మాణానికి రైల్వే అధికారులు ప్రతిపాదించారు. ప్రభుత్వ అధికారులు ఆ ప్రతిపాదన గ్రామస్తులు దృష్టికి తీసుకు వెళ్లగా అందుకు గ్రామస్తులు అభ్యంతరం తెలిపారు. గేటు వద్ద బ్రిడ్జి నిర్మిస్తే తమ గ్రామంలో అనేక మంది నిరుపేదలు ఇల్లు కోల్పోయే అవకాశం ఉందని, అలాగే పలు గుళ్ళు కూడా తొలగించే అవకాశం ఉందని ఆ ప్రతిపాదన వద్దని జిల్లా జాయింట్ కలెక్టర్కి గ్రామస్తులు విన్నవించారు. గ్రామస్తుల్లో బిన్నభిప్రాయలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో ఒకటి రెండు రోజుల్లో జాయింట్ కలెక్టర్ తుదినిర్ణయం తీసుకోన్నారు. జెసి నిర్ణయం మేరకు వంతెన నిర్మించనున్నారు.

# నవధాన్యాల సాగుతో నేల సారవంతం



గజపతినగరం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

నవధాన్యాలు సాగుతో నేల సారవంతం గా తయారవుతుందని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి గోవిందమ్మ అన్నారు. మంగళవారం మండలం లోని లింగాలవలస గ్రామంలో నవధాన్యాల సాగు మరియు నేలలో పోషక పెంపు మీద రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవధాన్యాల సాగులో వాడే జనుము, జీలుగ, పిల్లిపెసర, కూరగాయ విత్తనాలు, రాగి, జొన్న, అపరాల విత్తనాలు, ఆకు కూరల విత్తనాలు మొదలగు విత్తనాలు ఒక్కో రకమైన పంట ఒక రకమైన వేరు వ్యవస్థ కలిగి ఉండడమే కాకుండా నేలకు ఉపయోగపడు సూక్ష్మ జీవుల వృద్ధి జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ అధికారిని సిహెచ్ ధనలక్ష్మి, వ్యవసాయ సహాయకులు ప్రమీల, వినయ్ కుమార్, ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నాగార్జునను అభినందించిన రఘురామరాజు



చీపురుపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా నూతన డిసిసిబి చైర్మన్గా నియమితులైన కిమిడి నాగార్జున ని మంగళవారం నాడు విశాఖపట్నంలోని తన నివాసంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు వ్యక్తిగతంగా కలిసి అభినందనలు తెలియజేశారు. పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుంది అనడానికి ఇది నిదర్శనం అని ఆయన అభినందించారు. స్పీకర్ శ్రీ రఘురామ కృష్ణం రాజుతో పాటు,రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుగా, శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ఏమని నాగార్జునను అభినందించారు.

# కార్యకర్తల కుటుంబాలకు కిమిడి పరామర్శ



చీపురుపల్లి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

చీపురుపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు మండలాల్లో ఇటీవల తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తల కుటుంబాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లికి నాయుడు మంగళవారం పరామర్శించారు. చీపురుపల్లి మండలం, పీకే పాలవలస పంచాయతీ, కలిశెట్టి బడి గ్రామంలో ఇటీవల మరణించిన మాజీ ఎంపీటీసీ కలిశెట్టి సత్యంనాయుడు తల్లి కలిశెట్టి పాపమ్మ కుటుంబ సభ్యులను మల్లిక నాయుడు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పరామర్శించారు. అదేవిధంగా చీపురుపల్లి మండలం, రావివలస పంచాయతీ, గురాన పేట గ్రామంలో గవర మోహన్ కృష్ణ కుటుంబ సభ్యులు ను కూడా ఆయన పరామర్శించారు. అదే రావివలస పంచాయతీ, గురాన పేట గ్రామం లో ఇటీవల మరణించిన పైల అన్నపూర్ణ మ్మ కుటుంబ సభ్యులను కూడా ఆయన పరామర్శించారు. గరివిడి మండలం, కోడూరు గ్రామం నందు ఇటీవల మరణించిన మీసాల పుష్ప కుటుంబ సబ్యులను గరివిడి మండల నాయకులతో కలిసి పరామర్శించారు. చీపురుపల్లి మండల నాయకులు రౌతు కామ నాయుడు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ పైల బలరాం, ఆరిపాక సురేష్, గరివిడి మండల నాయకులు అడపా సూర్యనారాయణ, మీసాల వెంకీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆ వ్యక్తి నుంచి తనకు రక్షణ కల్పించండి

## పోలీసులను వేడుకున్న వెయిట్ లిఫ్టింగ్ కోచ్ రాము

నెల్లిమర్ల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మండలంలోని కొండవెలగాడ గ్రామానికి చెందిన వల్లూరి వెంకటరావు (చిన్న) నుంచి తనకు రక్షణ కల్పించాలని అదే గ్రామానికి చెందిన వెయిట్ లిఫ్టింగ్ ప్రైవేట్ కోచ్, దివ్యాంగుడు చల్లా రాము కోరుతున్నారు. ఆయన నెల్లిమర్లలో మంగళవారం విలేకర్లతో మాట్లాడారు.నెల్లిమర్ల పోలీస్ స్టేషన్లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తరచు తనకు వెంకటరావు ఫోన్ చేస్తూ అసభ్య పదజాలంతో దూషిస్తున్నాడని, అలాగే దివ్యాంగత్వాన్ని ప్రాతిపదికగా చేసుకుని చులకనగా మాట్లాడుతూ మానసికంగా హింసిస్తున్నాడని రాము వివరించారు. పోలీసులు తక్షణమే వెంకటరావుపై చర్యలు చేపట్టి తనకు న్యాయం చేయాలని రాము 'కోరారు.

# సభ్యుల గైర్హాజర్

## నెల్లిమర్ల కౌన్సిల్ సమావేశం వాయిదా



నెల్లిమర్ల, ఏప్రిల్ 20,ప్రభాతవార్త

నెల్లిమర్ల నగర పంచాయితీ కౌన్సిల్ సమావేశం అనూహ్యంగా వాయిదా పడింది. చైర్పర్సన్ బంగారు సరోజిని తో పాటు ఇటు టిడిపి, అటు వైసిపి సభ్యులు ఎవరూ ఈ సమావేశానికి హాజరు కాకపోవడంతో మంగళవారం జరగాల్సిన కౌన్సిల్ సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు కమీషనర్ వి.తారక్ నాద్ ప్రకటించారు. ఈ సమావేశానికి వైసిపి నుంచి జనసేన కు వెళ్లిన కౌన్సిలర్ జనా సంధ్యారాణి, వైసిపి నుంచి బిజెపికి వెళ్లిన కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ మాత్రమే హాజరయ్యారు. ఈ సమావేశానికి టిడిపి, వైసిపి కౌన్సిలర్లు ఉద్దేశ పూర్వకంగానే గైర్హాజరయినట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన సన్నాహక సమావేశంలో ఈ సమావేశంలో చర్చించనున్న ఏజెండా అంశాలపై ఏకాభిప్రాయం కుదరక పోవడం వల్లనే. సమావేశానికి ఉద్దేశపూర్వకంగా గైర్హాజర్ అయినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబందించి ఆ పార్టీ నాయకులు ఎలాంటి ప్రకటన చేయలేదు. రెండు పార్టీలకు చెందిన అధిక శాతం మంది గైరాజరు కావడం వల్లనే సమావేశంవాయిదా వేసినట్లు కమిషనర్ తారకనాథ్ వెల్లడించారు.

# శ్రీ విజయ మల్టీ స్పెషలిస్ట్ హాస్పిటల్లో ప్రీటర్మ్ బేబీకి వైద్యం సేవలో విజయం



పార్వతీపురం/పాలకొండ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

కొత్తరు గ్రామానికి చెందిన త్రివేణి, నారాయణరావు దంపతులక(ప్రీటర్మ్ బేబీ) 9 నెలలు పూర్తి కాకుండా మరియు తక్కువ బరువు ఉన్న బేబీ జన్మించింది. ఇలాంటి పిల్లలు బతకడం చాలా కష్టం బ్రతికించాలంటే మహానగరాలలో ఉన్న కార్పొరేట్ హాస్పిటల్లో లక్షలు ఖర్చు పెట్టి వైద్యం చెయ్యాలి. అలాంటి బేబీకి పాలకొండ శ్రీ విజయ మల్టీస్పెషాలి టీ హాస్పిటల్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా శ్రీ విజయ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ దూబ పద్మావతి ఏర్పాటు చేసిన పత్రిక విలేఖర్లు సమావేశం లో డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ హాస్పిటల్ లో ఉన్న అత్యఆధునిక వైద్య పరికరాలు సహాయంతో 24 గంటలు వైద్యులు నర్సింగ్ సిబ్బంద పర్యవేక్షణలో ప్రీటర్మ్ బేబీకి వైద్య సేవలు అందిచడం జరిగిందని బేబీ పూర్తిగా ఆరోగ్య వంతమైన బేబీగా తీర్చిమని మారు మూల ప్రాంతంలో సాంకేతిక వైద్య పరికరాలోతో నిండు పసి ప్రాణాన్ని విలువైన వైద్య సహాయంతో అద్భుతమైన విజయం సాధించమని అన్నారు.

# భద్రగిరి ఆసుపత్రిని ప్రభుత్వ విప్, డిసిహెచ్ ఎస్



కురుపాం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

కురుపాం నియోజకవర్గం పరిధిలో గల నిర్మాణంలో ఉన్న భద్రగిరి 50 పడకల ఆసుపత్రిని ప్రభుత్వ విప్, కురుపాం శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరి డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ కోఆర్డినేటర్ సర్వీసెస్ డాక్టర్ నాగశివజ్యోతి సందర్శించారు. మంగళవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 50 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వా నీకు నికి ప్రపోజల్స్ వచ్చాయని, దానికి సంబంధించి ఇక్కడ ఉన్న అవకాశాలను పరిశీలించడానికి వచ్చామని డి సి ఎహ్ ఎస్ తెలిపారు. ఎమ్మెల్యే జగదేశ్వరి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న గిరిజనులు మెరుగైన వైద్య సేవలుకోసం దూర ప్రాంతాలలో ఉన్న ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తుందని ఈ తరుణంలో ఈ ప్రాంతంలో అన్ని సౌకర్యాలుతో వంద పడకల ఆసుపత్రి ప్రపోజల్ ఏజెన్సీ ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు రమ్య, రాజన్ మరియు మాజీ ఏఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, కురుపాం కన్వీనర్ కొండయ్య, నాయకులు బలరాం, రాజేష్, మన్మధరావు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# వ్యాన్ బోల్తా..నలుగురికి గాయాలు..



గజపతినగరం ఏప్రిల్ 29, ప్రభాతవార్త

స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలోని 26వ నెంబర్ జాతీయ రహదారి పై సోమవారం రాత్రి అదుపుతప్పి వ్యాన్ బోల్తా పడిన సంఘటనలో నలుగురికి తీవ్రంగా గాయాలు అయ్యాయి. క్షతగాత్రులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ కేసుకు సంబంధించి ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పద్మనాభం మండలం అయినాడ గ్రామానికి చెందిన గోడ్డు శివ, గొడ్డు సాయి,ముడుగుల రాము దువ్వు మురళి కూలి పని నిమిత్తం బొబ్బిలి వెళ్లారు. సోమవారం రాత్రి తిరిగి ప్రయాణంలో రాంబద్రపురం వద్ద బస్సు కోసం నిరీక్షిస్తుండగా, అప్పుడే మొక్కజొన్న కంకుల లోడుతో వస్తున్న ఏపి 39టిఎ2265 నెంబర్ గల ఎయిచ్చర్ వ్యాన్ ఎక్కారు. ఈ వ్యాను గజపతి నగరం విద్యుత్ సబ్టేషన్ సమీపానికి వచ్చేసరికి అదుపు తప్పి డివైడర్ను ఢీకొని బోల్తా పడింది. దీంతో వ్యాన్లో ప్రయాణిస్తున్న నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. గుడ్డు శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మట్టిని జెసిబితో తవ్విన వారిపై రెవెన్యూ అధికారికి ఫిర్యాదు



పాచిపెంట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పాచిపెంటలో గల పెద్ద గేడ్డ జలాశయంను అనుసరించి ఉన్న ప్రధాన కుడికాలువ పక్కన ఎత్తైన మట్టిని జెసిబితో త్రవ్వి అక్రమ రవాణా చేస్తున్న వాహనదారులపై పెద్దగడ్డ జలాశయం ఇంజనీరింగ్ సిబ్బంది పాచిపెంట తాసిల్దారు కు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు తహసిల్దార్ డి రవి సంబంధిత రెవెన్యూ ఇన్స్పెక్టర్ ని మట్టి త్రవ్వకాల వద్దకు పంపి మట్టి తవ్వకాలను సోమవారం నిలిపివేసినట్లు విలేకరులకు శర్వాణిలో తాసిల్దార్ మంగళవారం తెలిపారు. మట్టి తవ్వకాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఏ విధమైన అనుమతులు లేకుండా పెద్ద గడ్డ జలాశయం ఆనుకొని ఉన్న మట్టిని అక్రమ రవాణా చేస్తున్న చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ మట్టిని మాతుమూరు మీదగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు ఇరువైపులా ఉన్న అప్రోచ్లుకు వినియోగిస్తున్నట్లు తెలిసింది.

# దుర్గాదేవి ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం



దత్తిరాజేరు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మండలంలోని మర్రి వలస గ్రామంలో శ్రీ దుర్గా దేవి అమ్మవారి ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా చేపట్టారు పురోహితులు రవిస్వామి రాజేష్ స్వామి ఆధ్వర్యంలో భక్తులకు అభిషేకాలు కలశం పూజ హోమాలు రుద్రాభిషేకం మొదలగు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు గ్రామ ప్రజలు భక్తులు పూజలో పాల్గొని అమ్మ వారి ఆశీస్సులు పొందారు రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# చంపావతి నదిలో వ్యర్థాలు వేయకుండా నియంత్రించాలి : కౌన్సిలర్ ప్రసాద్



నెల్లిమర్ల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

పలు రకాల వ్యర్థాలను చంపావతి నదిలో వేయకుండా నగర పంచాయితీ అదికారులు నియంత్రించాలని 7వ వార్డు కౌన్సిలర్. బిజెపి నాయకుడు మైపాడ ప్రసాద్ నగర పంచాయితీ కమిషనర్ తారక్ నాథ్ ను కోరారు. ఈ మేరకు మంగళవారం కమీషనర్ను కౌన్సిలర్ ప్రసాద్ చంపావతి నది వద్దకు తీసుకువెళ్లి సమస్యను చూపించి వివరించారు. నెల్లిమర్లలోని చికెన్ దుకాణాల నుంచి వచ్చే వ్యర్థాలు, మంగలి షాపుల్లో పేరుకుపోతున్న వెంట్రుకల వ్యర్థాలను ఆయా దుకాణాల యజమానులు వంపావతి నదిలో విసిరేస్తున్నారని ప్రసాద్ వివరించారు. ఫలితంగా నీరు కలుషితమై రక్షిత మంచి నీటి పథకాల నుంచి పలు గ్రామాల ప్రజలకు వెళ్లే నీరు కలుషితమవుతున్నదని అన్నారు. ఇదే విదానం కొనసాగితే ప్రజలు కలరా, డయేరియా, మలేరియా తదితర వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ఈ మేరకు చర్యలు చేపట్టాలని కమిషనర్ తారక్ నాథ్ ను కౌన్సిలర్ ప్రసాద్ కోరారు.

# టెన్త్ టాపర్లకు సత్కారం




గజపతినగరం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త

మండలంలోని జిన్నాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది మంగళవారం సత్కరించారు. 560 పైబడి మార్కులు వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రుల లనుఈ సందర్భంగా ఘనముగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బొబ్బిలి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కే.మోహన్ రావు, ఎంఈఓ 2బి.సాయిచక్రధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధాంతం త్రినాధరావు, విశ్రాంత ఎంఈఓ ఇజ్జురోతు రామునాయుడు పాల్గొన్నారు.

# రెండో రోజుకు చేరిన మారిక గిరిజనుల ఆందోళన



వేపాడ, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

మారిక గిరిజన గ్రామాన్ని అదానీకి అప్పగించవద్దంటూ తహసిల్దార్ కార్యాలయం ఎదుట గిరిజనులు చేపడుతున్న ఆందోళన రెండో రోజుకు చేరింది. సిపిఎం నాయకుడు చల్లా జగన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళన కార్యక్రమంలో వంటా-వార్పు చేసుకుంటూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నారు. జిల్లా అధికారులు వచ్చి తమ సమస్య పరిష్కరించే వరకు ఆందోళన విరమించే ప్రసక్తే లేదంటూ నినాదాలు చేశారు.

# ముమ్మరంగా వాహనాల తనిఖీ

లక్కవరపుకోట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని హాస్టల్ జంక్షన్ వద్ద ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ ఆధ్వర్యములో మంగళవారం వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు హెల్మెట్ లేని వారిని వాహన పత్రాలు లేని వారిని అపి పలు సూచనలు చేసారు పాత చలానాలు వున్నా వాహన దారుల నుంచి చలానాలు కట్టించారు అలాగే బ్రీత్ ఎనలైజర్ ద్వారా వాహనాలు నడిపే వారిని పరీక్షించారు ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా అడ్డుకునేందుకు వాహన దారులు సక్రమంగా వాహనాలు నడిపేలా చేసేందుకు ఈ వాహనాల తనిఖీ చేపట్టి నట్టు తెలిపారు తాగి వాహనాలు నడిపీ ప్రమాదాల పలు కావద్దని సురక్షిత ప్రయాణం అందరికి మంచిది అని అన్నారు. ఈ తనిఖీలలో సిబ్బంది పాల్గొన్నారు.



## పాడి రైతుకు ఆర్థిక సహాయం



కంచిలి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

కంచిలి మండలం పెద్ద శ్రీరాంపురం పంచాయితీకి చెందిన విశాఖ డెయిరీ పాడి రైతు తాండ్లి దుర్యోధనకు చెందిన ఆవు మృతి చెందడంతో విశాఖ డైరీ ఇన్సూరెన్స్ 28 వేల రూపాయలు చెక్కును ఎంపీటీసీ మాదిన విమల రామారావు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఈశ్వరరావు, నాగభూషణ్, మోహన్‌రావు, ప్రదీప్, భూపతి, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షలో తప్పిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

సీతంపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



ఇటీవల జరిగిన టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఐటీడీఏ పీవో యశ్వంత్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రెండు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిడి అన్న దొర తెలిపారు. మంగళ వారం సీతంపేట బాలుర ఆశ్రమ హైస్కూల్లో శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిడి మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలోని టెన్త్ తప్పిన 49 మంది బాలికల విద్యార్థులకు సీతంపేట బాలికల ఆశ్రమ పాఠశాలలోనూ అదేవిధంగా సీతంపేట బాలుర ఆశ్రమ పాఠశాలలో 88 మంది బాలుర విద్యార్థులకు సీతంపేటలో ఈ నెల30 తేదీ నుండి నిపుణులైన ఉపాధ్యాయులచే ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కాలంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి కెఆర్పి కుమార్, ఏఎంఓ కోటి బాబు, జిసిడిఓ రాములమ్మ, ప్రధానోపాధ్యాయులు టి.చంద్రరావు, వసంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### -ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి



సీతంపేట ఏప్రిల్ 29 ప్రభాతవార్త

మలేరియా సోకకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్‌కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం ఐటీడీఏ ఎస్సార్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన మలేరియా నివారణకు అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. పీవో మాట్లాడుతూ ఐటిడిఎ పరిధిలోని ఏజెన్సీ గ్రామాల్లో మలేరియా ఎక్కువగా ఉంటుందని, దానిని నివారించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. మలేరియా వ్యాధి వ్యాప్తిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యంపై పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో తరచుగా వైద్య పరీక్షలు నిర్వహించాలని వైద్యాధికారులకు సూచించారు. మలే రియా పరీక్షలకు సంబంధించిన కిట్లను ఏఎన్ఎంలకు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మలేరియా పాజిటివ్ వచ్చినవారికి వెంటనే చికిత్స ప్రారంభించాలని వైద్య అధికారులకు సూచించారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తిని ఏరియా హాస్పిటల్‌కి గానీ సీహెచ్‌సీకి గాని వెంటనే రిఫర్ చేయకుండా పీహెచ్‌సీ స్థాయిలో చికిత్స జరిగేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. పీహెచ్‌సీల్లో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. అన్ని గ్రామాల్లో మలాతీయన్ స్ప్రేయింగ్ చేయించాలని మలేరియా సిబ్బందికి సూచించారు. స్ప్రేయింగ్‌ను మలేరియా సూపర్వైజర్లు పర్యవేక్షించాలని అన్నారు. మలేరియా పాజిటివ్ వచ్చిన వ్యక్తితోపాటు ఇరువైపులా 10 కుటుంబాలకు చెందిన వ్యక్తులకు మలేరియా టెస్టులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ డిప్యూటీ డిఎంహెచ్‌వో కె.విజయ పార్వతి, ఎంపీడీవో టి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న వ్యతిరేక ధోరణికి నిరసన

నందిగాం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



ఏపీపీటీడీలో దీర్ఘకాలికంగా నెలకొని ఉన్న సమస్యలపై యాజమాన్యం ఉద్యోగుల పట్ల వ్యవరిస్తున్న వ్యతిరేక ధోరణికి నిరసనగా రాష్ట్రంలోని 129 డిపోలలో మరియు నానాపరేషన్ యూనిట్లలో డిమాండ్స్‌తో కూడిన ప్లే కార్డుల ప్రదర్శనతో నిరసన తెలియజేయడం జరిగింది. అయినప్పటికీ గత నాలుగు నెలలుగా సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్న మేనేజ్మెంట్ వైఖరికి నిరసనగా అంచెలంచెలుగా ఎన్ఎంయుఎ నిర్వహిస్తున్న నాలుగో విడత ఉద్యమ కార్యచరణలో భాగంగా సోమ, మంగళవారాలు అన్ని డిపోలు/యూనిట్లలో రెండు రోజులు నిరాహార దీక్షలు చేయుటకు రాష్ట్ర కమిటీ నిర్ణయించడమైనది. కావున ఈ నిరాహార దీక్ష శిబిరంలో ఎక్కువ మంది పాల్గొని విజయవంతం చేయటానికి జోన్‌లో ఉన్న అన్ని రకాల కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విజయవంతం చేయగలరు.

## నాయీబ్రాహ్మణుల సంక్షేమ సారధి చంద్రబాబే

### -నాయీబ్రాహ్మణుల జిల్లా ఉపాధ్యాక్షుడు నాగరాజు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

నాయీబ్రాహ్మణుల సంక్షేమం కోసం నిత్యం పాటు పడిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని నాయీబ్రాహ్మణుల జిల్లా ఉపాధ్యాక్షుడు నౌగాపు నాగరాజు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయీబ్రాహ్మణులకు ఇచ్చిన హామీలు ఒకొక్కటిగా నేరవేర్చి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నారని, అందులో భాగంగానే దేవాలాయాల్లో పని చేస్తున్న నాయీబ్రాహ్మణులకు కనీస వేతనం రూ.20వేలు నుంచి రూ.25వేలుకు పెంచుతూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారని ఆయన తెలిపారు. నాయీ బ్రాహ్మణులంతా టీడీపీతో ఉన్నందుకు వారిని ముఖ్యమంత్రి గుర్తించి న్యాయం చేశారన్నారు. నిత్యం నాయీబ్రాహ్మణుల సంక్షేమం కోరే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడులకు తామంతా ఎప్పుడు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## హెచ్చుమీరుతున్న క్రాప్ వ్యాపారులు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



మండలం జాతీయ రహదారిలో నిమ్మాడ జంక్షన్ నుంచి వాండ్రాడకు మధ్యలో ఉన్న క్రాప్ వ్యాపారులు రానురాను హెచ్చుమీరుతున్నారు. పిట్టకుంచం... కూత ఘనం అన్న చందాన చిన్నపాటి ఆటోలపై పరిమితికి మించి లారీలోడుకు తలదన్నే విధంగా సుమారు 10 అడుగుల ఎత్తుతో ఈ క్రాప్‌ను ఎక్కించుకొని జాతీయ రహదారిలో వెళ్తుంటే వెనుక నుంచి వెళ్ళే వాహనదారులు ఎవ్వరిమీద ఈ లోడు పడి ఏ ప్రమాదం జరుగుతుందోనని భయబ్రాంతులకు గురవుతున్నారు. ఇటువంటి వాహనదారులు వద్ద రోడ్డు భద్రత అధికారులు చిల్లర తీసుకొని చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇటువంటి వాహనాలుపై దృష్టి సారించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

## కష్టపడే వారికి టిడిపి పార్టీ గుర్తింపు

ఆమదలవలస, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



టిడిపి పార్టీలో కష్టపడే వారికి తప్పనిసరిగా న్యాయం జరుగుతుందని డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ అన్నారు. మంగళ వారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ 1982వ సంవత్సరము నుండి నేటి వరకు టిడిపిలోనే ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తున్నట్లు వెల్లడించారు. పార్టీ నమ్ముకున్న వారికి ఎప్పుడైనా మంచి స్థానం దొరుకుతుందని అనడానికి ఇది ఒక నిదర్శనం అన్నారు. ఎంతమంది రాజకీయ నాయకులు పార్టీలు మారినప్పటికీ టిడిపి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేశానని వివరించారు. నా యొక్క పనితనాన్ని గుర్తించి నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ సిఫార్సుతో కేంద్ర రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడు కృషి ఫలితంతో నేడు నాకు ఈ పదవి దక్కిందన్నారు. రాజకీయ కక్షలతో తన తండ్రిని కోల్పోవల్సి వచ్చిందని వివరించారు. సరుబుజ్జిలి మండలం శాలాంత్రి గ్రామ సర్పంచ్ నుంచి ఎంపీటీసీగా, జడ్పిటిసిగా ఎన్నో పదవులు చేపట్టడం జరిగిందని వివరించారు. పార్టీ కోసం నిరంతరం పనిచేసిన తనకు అధిష్టానం గుర్తించి నాకు ఈ పదవి కట్టబెట్టారని వివరించారు. నాకు ఈ పదవి ఇచ్చి గౌరవించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కు, మంత్రి లోకేష్‌కు ధన్యవాదములు తెలిపారు. అలాగే జిల్లాలో కూటమి నాయకులందరి సహకారముతోనే తనకు డిసిసిబి చైర్మన్ పదవి దక్కిందన్నారు. జిల్లాలో సహకార బ్యాంకులను పతిష్టపరిచి రైతులకు సకాలంలో రుణాలు అందేలా చర్యలు చేపడతామన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తానని సూర్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనేపు రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, సంపదరావు మురళీధర్, అంబళ్ళ రాంబాబు, పల్లి సురేష్, నందివాడ గోవిందరావు, మీసాల రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## మీడియం వారీగా పోస్టులు కేటాయించాలి



ఆమదాలవలస, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేయడానికి మోడల్ ప్రాథమిక పాఠశాలలు తెచ్చామని, మోడల్ పాఠశాలల విధానం వలన ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కానున్నాయని తద్వారా నాణ్యమైన విద్య అందుతుందని చెబుతున్నటువంటి కూటమి ప్రభుత్వం పాఠశాలల్లో మీడియం వారీగా పోస్టులు కేటాయించకుండా ఒకే మీడియం మాదిరిగా పోస్టులు కేటాయించడం సరికాదని దీనివల్ల ఆయా మీడియం పిల్లలు బోధన కుంటుపడుతుందని మోడల్ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేసిన తర్వాత కూడా మీడియం వారిగా పోస్టులు కేటాయించకపోతే ఆ పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలు ఎలా మెరుగవుతాయని ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు ఎస్వీ రమణమూర్తి, జి.రమణ అధికారుల తీరును తప్పుపట్టారు. పోస్టులు రద్దు ఆలోచనలు మాని ఇప్పటికైనా మీడియం వారిగా పోస్టులు కేటాయించాలని మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పెన్సిల్ ముల్లుపై సింహాచలం వరాహలక్ష్మీనరసింహస్వామి

నరసన్నపేట, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



సింహాచలం శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవం సందర్భంగా పెన్సిల్ ముల్లుపై స్వామివారి నిజరూప దర్శనాన్ని మలిచారు. మంగళ వారం నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక సంతపేట వద్ద ఉన్న వివిఎస్ఎన్ ఆచారి మూడు గంటల పాటు శ్రమించి ఈ చిత్రాన్ని మలిచారు. ఆయన మాట్లాడుతూ స్వామివారి నిజరూపాన్ని పెన్సిల్ ముల్లుపై చిత్రీకరించడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. పలువురు ఆయనను అభినందించారు.

## దివ్యాంగ పిల్లలకు ఉపకరణాలు పంపిణీ



కంచిలి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

భవిత కేంద్రం కంచిలి జెడ్పీహెచ్‌లో దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో దివ్యాంగ పిల్లలకు ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ హాజరయ్యారు. అర్హత కలిగిన దివ్యాంగ పిల్లలకు ట్రైసైకిళ్లు 6, సిపి చైర్స్ 4, వీల్‌చైర్ 1, రోల్‌టర్స్ 4, వినికిడి పరికరాలు 6 ఎమ్మెల్యే అశోక్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంచిలి ఎంఈఓలు శివరాంప్రసాద్, చిట్టిబాబు, భవిత సిబ్బంది టి.చంద్రశేఖర్, పి.నిర్మలతో పాటు జగదీష్ పట్నాయక్, మురళీ, తెలుగుదేశం కార్యకర్తలు, జనసేన అధ్యక్షులు దాసరి రాజు పాల్గొన్నారు.

## 15 లీటర్ల నాటుసారా సీజ్



కంచిలి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

నవోదయం 2 కార్యక్రమంలో భాగంగా మంగళశారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ కె.బేబీ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో సోంపేట మండలం బాతుపురం గ్రామంలో జరిపిన దాడుల్లో 5 లీటర్ల నాటుసారా సీజ్ చేసి సాహుకారి బోగేశ్వరి అరెస్ట్ చేశారు. మొబైల్ పెట్రోలింగ్ పార్టీ జీవీ రమణ మరియు సిబ్బందితో కలిసి కంచిలి మండలం ఎస్ఆర్‌సిపురం గ్రామంలో 10 లీటర్ల నాసారాను సీజ్ చేసి పిట్ట పార్వతిని అరెస్ట్ చేశారు.

## అంగరంగ వైభవంగా శ్రీచింతమణి సంబరం



కవిటి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వెలిసి ఉన్న శ్రీచింతామణి అమ్మవారి సంబరం మహోత్సవం అంగరంగ వైభవంగా మంగళవారం జరిగింది. శ్రీచింతామణి కాలనీకి చెందిన ప్రజలు, యువత ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో ప్రత్యేక అతిథులుగా ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, జడ్పీ చైర్మన్ పిరియా విజయ సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్, కార్పొరేషన్ డైరెక్టర్లు లోళ్ల రాజేష్, దాసరి రాజు, స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావుతో పాటు వేలాది మంది భక్తులు పాల్గొని చింతామణి అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా తారకనామ యజ్ఞం

కవిటి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



మండలం చిన్న కర్రివానిపాలెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీకాశి విశ్వనాథస్వామి సింహ ద్వార ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా మంగళవారం శ్రీ తారకరామ యజ్ఞం ఎంతో ఘనంగా భక్తిశ్రద్ధలతో వేదపండితుల సమక్షంలో జరిగింది. ఇందులో భాగంగా గంగా ఆవాహన, జలయాత్ర, అంకురార్పణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయులకు నివాళులు

రాజాం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:



జమ్మూ కాశ్మీర్‌లో వారం రోజుల క్రితం ఉగ్రవాద దాడిలో మరణించిన 22 మంది భారతీయులు ఆత్మకు శాంతి చేకూరాలని రాజాం జిఎంఆర్ వరలక్ష్మి డిఏవి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించి అనంతరం పాఠశాల ఆవరణలో కొవ్వొత్తులు వెలిగించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ హృదయ విచారకర సంఘటన జరగడంతో మనలను ఎంతగానో దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలిపారు. కావున ఈ తీవ్రవాదాన్ని అంతం చేయుటకు ప్రతి భారతీయుడుతో పాటు, ప్రపంచ దేశాలు కూడా ఏకమై ఇటువంటి ఘోర దుర్ఘటనలు భవిష్యత్తులో ఎప్పుడు తలెత్తకుండా చూడాలని ఆయన తెలిపారు.

## గుండెపోటుతో ప్రధానోపాధ్యాయుడు మృతి

రేగిడి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త




రేగిడి ఆముదాలవలస మండలంలోని కొర్లవలస మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఇసర్ల రామారావు మంగళవారం ఉదయం 9 గంటలకు గుండెపోటుతో మృతి చెందారు. ఆయన ఈ మండలంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల బూరాడ పాఠశాలలో కూడా పనిచేశారు. చాలా మంచి ఉపాధ్యాయునిగా, అంకితభావంతో పనిచేసే వ్యక్తి అని మండలంలో అందరితో కలిసిమెలిసి ఉండేవారని మండల విద్యాశాఖ అధికారులు ఎం.వి.ప్రసాదరావు మరియు బి.ఎరకయ్యలు ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. రేగిడి మండల విద్యాశాఖ తరపున ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది, సిఆర్‌ఎంటిలు రామారావు కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

శ్రీకాకుళం వార్త



## కౌన్సిల్ తీర్మానంతో సభ్యత్వం రద్దయితే ప్రతిపక్షమే ఉండదు



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

కేవలం ఒక్క కౌన్సిల్ తీర్మానంతో సభ్యత్వం రద్దయితే ప్రతిపక్షమే ఉండదని సస్పెన్షన్ వేటుకు గురైన మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. అలా భావిస్తే కౌన్సిల్‌లో మెజార్టీ ఉన్న పార్టీ ప్రతిపక్ష సభ్యులను తీర్మానం ద్వారా సభ్యత్వం రద్దు చేయవచ్చని అటువంటి పరిస్థితి ఉంటే ఎన్నికలు పెట్టడమే దండగ అని అన్నారు. తనను పదవి నుంచి దింపడంలో పెట్టిన శ్రద్ధ మున్సిపాలిటీలో మంచినీటి సమస్యపై పెట్టి ఉంటే ఈ రెండు నెలలు మున్సిపాలిటీ ప్రజలకు నీటి సమస్య ఉండేది కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

వీరఘట్టం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:



ఒకే చోట కలిసి చదువుకున్న వారంతా అంతా ఒక్కటై మంగళవారం వారంతా చదువుకున్న పాఠశాలలోనే పూర్వ విద్యార్థులందరూ (1986 బ్యాచ్) అపూర్వకంగా కలసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. పదో తరగతి వరకు వీరఘట్టం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే చదువుకొని తరువాత ఉన్నత చదువులు కోసం వివిధ ప్రదేశాల్లో విద్యాభ్యాసం చేసి వివిధ హోదాల్లో నేడు ఇక్కడకు విచ్చేసి అందరితో సందడి చేశారు. తమ తమ హోదాల్ని మరిచిపోయి చిన్నపిల్లలుగా మారిపోయి చక్కగా నృత్యాలు చేస్తూ మురిసిపోయారు. అందరూ ఒకే వయసు వారు కావడంతో హోదాల్ని పక్కనపెట్టి ఏకవచనంతో పేరు పెట్టి పిలుచుకొని చదువుకున్న రోజుల్లో చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మానించి మెమొంటోల్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో దిబ్బ జయశంకర్ దేవ్ (కన్న మాస్టారు), బలివాడు సాయి, బొమ్మాళి బాబురావు, దౌలూరు శ్రీనివాసరావు, కిల్లారి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## చల్లవానిపేట చంద్రశేఖర్ చెరువు ఆక్రమణ

జలుమూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



మండలంలోని లింగాలవలస రెవెన్యూ చల్లవానిపేట గ్రామానికి చెందిన సర్వే నెంబరు 6, విస్తీర్ణం ఏ 4.10 సెంట్లు చంద్రశేఖర్ చెరువును ఆక్రమణలకు గురికాబడినది. వాటిని స్థానిక ఎమ్మార్వో జె.రామారావు, మండల సర్వేయర్ చంద్రశేఖర్ చెరువు హద్దులు నిర్ణయించి ఆక్రమణలు ఉన్నాయని గుర్తించి, ఆక్రమణదారులు తమం తట తామే తొలగిపోవాలని వారికి నోటీసులు జారీ చేయడం జరిగిందని ఎమ్మార్వో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పంచరెడ్డి రామచంద్రరావు, ఆర్ఐ కిరణ్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ కొవ్వొత్తులతో నిరసన

సంతబొమ్మాళి, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో అమాయకులైన హిందువులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ మండలంలోని కొత్తూరు కాలనీలో మంగళవారం కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉగ్రదాడి తీవ్రంగా బాధించిందని పహల్గామ్ మృతులకు అమర్‌రహే జై భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో యువత హోరెత్తించారు.



## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



స్థానిక కంద్రవీధికి చెందిన పూర్ణచంద్ర బెహరా (37) మద్యానికి బానిసై ఆత్మ హత్య చేసుకున్నట్లు టౌన్ ఎస్సై ఎం.ముకుందరావు చెప్పారు. రాడ్ బెండింగ్ పనులు చేసే పూర్ణచంద్ర బెహరా నిత్యం భార్యతో గొడవలు పడుతూ ఇబ్బందులకు గురి చేసేవాడని మద్యం మానేయమని కోరడంతో చనిపోతానని బెదిరించారని సోమవారం రాత్రి భోజనం చేయకుండా ఇంటి మధ్య గదిలో నైలాన్ తాడును మెడకు చుట్టుకుని ఆత్మహత్య చేసుకొనగా కొన ఊపిరితో ఉన్న అతన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. భార్య రేవతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచారు.

## బగలట్టి డ్యాం నుంచి నీరు అందించండి

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త



ఒడిశాలో బాహుదానదిపై నిర్మించిన బగలట్టి డ్యాం నుంచి దిగువ ప్రాంతానికి నీరు విడుదల చేయాలని కమిషనర్ ఎన్.రమేష్ కోరారు. ఈ మేరకు చీకటి ఎమ్మెల్యే మనోరం జన్ ధ్యాన్ సాంత్రాయ్‌కు విజ్ఞప్తి చేశారు. గత కొద్ది రోజులుగా బాహుదానదిలో నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నీరు విడుదల చేయాలని కోరారు. అయితే డ్యాంలో కూడా గత ఏడాది కన్నా నీటి సామర్థ్యం తక్కువగా ఉందని, డ్యాంలో నీరు చేరినప్పుడు తప్పకుండా విడుదల చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు కమిషనర్ చెప్పారు.


**పబ్లిక్ నోటీస్**

నా క్లయింట్లు అయిన శ్రీ బెవర సూర్య ప్రకాశరావు మరియు బెవర జ్యోతి ప్రసాద్, తండ్రి శ్రీరాములు, నివాసం పాలకొండ రోడ్, శ్రీకాకుళం టౌన్ వారు నాకు ఇచ్చిన భోగట్టాపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు అయిన శ్రీ బెవర సూర్యప్రకాశరావు మరియు బెవర జ్యోతి ప్రసాద్ జన ఇరువురు కలిసి తే 29-01-2021 క్రయ దస్తావేజు నెం.162/2001 షెడ్యూలు దాఖలా ఆస్తి కొనుగోలు చేసి పూర్తి హక్కు మరియు అనుభవము దారులు అయి యున్నారు. నా క్లయింటు బెవర జ్యోతి ప్రసాద్ షెడ్యులు దాఖల ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింకు దస్తావేజులు 1) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 3481/2000 మరియు 2)1516/1994 తన విక్రయదారు వద్దనుంచి పొందియున్నారు. తే 20-04-2025 న నా క్లయింటు ఒరిజినల్ లింకు దస్తావేజులు తీసుకొని ఆర్.టి.సి.కాంప్లెక్స్ నుండి 7-రోడ్ జంక్షన్‌కు వెళుతుండగా మార్గమధ్యలో ఒరిజినల్ లింకు దస్తావేజులు 1) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 3481/2000 మరియు 2) 1516/1994 పోగొట్టుకున్నారు. నా క్లయింట్లు వెదికినప్పటికీ దొరకనందున నా క్లయింట్లు అభ్యర్థన మేరకు శ్రీకాకుళం 2వ పట్టణ పోలీసు వారు విచారణ జరిపిన పిదప Not Traced Certificate ను తే 25-04-2025 దిన జారీ చేసియున్నారు. సదరు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికినట్లయితే నాకు గాని, నా క్లయింట్లకు గాని అందజేయవలసిందిగా నా క్లయింట్లు కోరుచున్నారు. నా క్లయింట్లు షెడ్యూలు దాఖలా ఆస్తిని జాతీయ బ్యాంకులలో Mortgage చేసి లోనూ తీసుకొనుటకు, నిర్ణయించుకొని యున్నారు. కనుక నా క్లయింట్లు షెడ్యూలు దాఖలా ఆస్తిని జాతీయ బ్యాంకులలో Mortgage చేసి లోనూ తీసుకొనుటకు షెడ్యూలు దాఖలా ఆస్తిని బ్యాంకులో తాకట్టు పెట్టుకొనుటకు ఎవరికైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన ప్రచురించిన నాటి నుండి 7 రోజులు లోగా నాకు గానీ, నా క్లయింట్లకు గాని సంప్రదించగలరు.

**షెడ్యూలు దాఖలా ఆస్తి:**

శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం మండలం, పాత శ్రీకాకుళం రూరల్ (కిల్లిపాలెం పంచాయతీ) లో ట్రక్ రోడ్ కు దక్షిణ శ్రేణి లో ఉన్న ప్లాట్ నెం.13 in an approved layout P.R.No.4, సర్వే నెంబర్: 4/8 పార్ట్ గల మొత్తం విస్తీర్ణం 340 చ. గజాలు (284.376 చ. మీటర్లు) సదరు ఆస్తికి సరిహద్దులు: తూర్పు : ప్లాట్ నెంబర్: 14, దక్షిణం: దూసి ఆదినారాయణ గారికి చెందిన పల్లం భూమి, పడమర: దూసి ఆదినారాయణ గారికి చెందిన పల్లం భూమి, ఉత్తరం: లే అవుట్ రోడ్.

నా క్లయింట్ సెంబరు: 9848111828

**కోత తిరుమలరావు, న్యాయవాది**

ఇచ్ఛిపురం, శ్రీకాకుళం,

సెల్: 9440550455

# అభద్రతా భావంతో మానసిక వేదన!



కొంతమంది తమలో సమర్థత ఉన్నా తమను తాము తక్కువగా అంచనా వేసుకుని అభద్రకు లోనవుతుంటారు. ఇలా వివిధ కారణాలతో అభద్రతా భావానికి లోనై మానసిక వేదన పడేవారి సంఖ్య ఇటీవల పెరిగి పోతోందని నిపుణులు చెబుతున్నారు. దీనిని ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ఈ మనలోని అభద్రతా భావాన్ని ఎలా గుర్తించాలి? దీన్నుంచి ఎలా బయటపడాలి? తెలుసుకుందాం..

తక్కువ చేసి చూసుకొని..

ప్రతి ఒక్కరికీ ఏదో ఒక ప్రత్యేక నైపుణ్యం ఉం టుంది. కానీ కొంతమంది మాత్రమే దానిని సరైన పద్ధతిలో వినియోగించు కుంటారు. అయితే అభద్రతా భావం ఉన్న వారిలో కూడా మంచి నైపుణ్యాలున్నా.. తమను తాము తక్కువగా అంచనా వేసుకుంటారని నిపుణులు అంటున్నారు. సరిగా పని చేసినా తరచుగా ఇతరుల అభిప్రాయం కోరుతుంటారు. అవతలి వారి నుంచి సానుకూల స్పందన వస్తేనే సంతృప్తి పడడం.. లేదంటే బాధపడడం జరుగుతుంది. అయితే వారు ఇలాంటి స్వీయ నమ్మకం పెంపొందించు కోవడం ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

ఇతరులతో పోల్చుకుంటూ...

అభద్రతకు లోనయ్యే వారు ఇతరులతో ఎక్కువగా పోల్చు కుంటారు. వారు సాధించిన విజయా లను సాధించాలని ఆరాట పడడం, వారిపై అసూయ పడడం, ఒకవేళ వాటిని చేరుకోలేక పోతే కుంగి పోవడం అభద్రతకు లోనయ్యే వారిలో కనిపించే ముఖ్య లక్షణాలను నిపుణులు చెబుతున్నారు.

నిందించడమే పనిగా..!

అభద్రతా భావం ఉన్న వారు తమ సమస్యను పరిష్కరించు కోవడానికి బదులుగా కప్పిపుచ్చు కోవడానికి ఎక్కువగా ప్రయత్నిస్తారు ఈ ఆశిస్తున్న వారి లోపాలకు ఇతరులను బాధ్యులను చేస్తూ వారిని నిందిస్తుంటారు. అయితే వీరు అప్పటికప్పుడు సంతృప్తి పొందినా భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయని అంటున్నారు. కాబట్టి ఇలాంటి స్వభావం ఉన్న వారు తమ సమస్యను పరిష్కరించేందుకు నిపుణుల సహాయం తీసుకోవడం మంచిది.

భవిష్యత్తు గురించి ఆందోళన.. అభద్రతాభావం ఉన్నవారిలో భవిష్యత్తు గురించిన ఆందోళనలు ఎక్కువగా ఉంటాయి. ప్రతి చిన్న విషయం గురించి ఎక్కువగా ఆలోచిస్తారు. ఇది క్రమంగా ఒత్తిడికి దారి తీస్తుంది. ఆ ఒత్తిడిని ఇతరులపై చూపించడం వల్ల రిలేషన్‌లోనూ సమస్యలు ఎదురవుతుంటాయి. అలాగే వీరు ఇతరులను, చివరికి సన్నిహితులను కూడా నమ్మడానికి వెనకాడుతారు. ఇది క్రమంగా మానసిక సమస్యలకు దారి తీసే అవకాశం ఉంటుంది.కాబట్టి ఇలా అభద్రతా భావంతో బాధపడే వారు.. దీన్నుంచి బయటపడాలంటే ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం, స్వీయ ప్రేమను పెంచుకోవడం ముఖ్యం. వీటికి తోడు నిపుణుల సలహాలు పాటిస్తే ఈ సమస్య నుంచి త్వరగా బయటపడచ్చు. *

# స్క్రీన్‌కు దూరంగా..

ఇళ్లల్లో పిల్లలు చేతిలో స్మార్ట్‌ఫోన్లు లేకుండా ఉండటం లేదు. అమ్మదో, నాన్నదో, అన్నదో, అక్కదో ఎవరిది కనిపిస్తే వారిది తీసుకుని గేమ్స్ ఆడుతుంటారు. ఇంకేవో చూస్తూ ఉంటారు. వారి నుండి ఫోన్ లాక్కోవాలన్నా, వారి కంట పడకుండా జాగ్రత్త చేసుకోవాలన్నా ఇంట్లో వాళ్లకి పెద్ద సమస్యగా తయారయింది. ఇదివరకు టివిలో కార్టూన్లు, పిల్లల ప్రోగ్రామ్‌లు చూసేవారు. అస్తమానం టివి ముందు కూర్చోవద్దన్నా వినేవారు కాదు. టివి కట్టేస్తే పెద్ద గోల చేసి ఆన్‌చేసే వరకు విసిగించేవారు. ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్లు వాళ్లకి మంచి ఎంటర్‌టైన్‌మెంట్‌గా తయారయ్యాయి. అందుకే చిన్న వయసు నుండే పిల్లలకు కళ్లద్దాలు వస్తున్నాయి. వయసు పెరిగేకొద్దీ వాడకం సహజమే అయినా చిన్నతనంలోనే మందపాటి అద్దాలు వాడాల్సి రావడం ఆలోచించాల్సిన విషయం. ఈ పరిస్థితికి ఎన్నో కారణాలున్నాయి. పిల్లలు మొబైల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, టీవిలకు తమ కళ్లు అప్పగించేస్తున్నారు.



వీటి తెరల నుంచి వచ్చే నీలపు కాంతి కళ్లను దెబ్బతీస్తుంది. కంటిచూపును తగ్గిస్తుంది. ఆరుబయట ఆడుకోవడం వల్ల సహజ కాంతి అందేది. అది కళ్లను ఆరోగ్యంగా ఉంచేది. ఈ తరం పిల్లలేమో ఇంటికే పరిమితమైపోతున్నారు. దీంతో కళ్ల కండరాలు బలహీనపడిపోతున్నాయి. కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే ఎ,సి,ఇ విటమిన్లు తప్పనిసరి. ఆకుకూరలు, క్యారెట్, టమాటా, నారింజతోపాటు రకరకాల గింజలు కళ్లకు మంచి చేస్తాయి. ఇప్పటి పిల్లలు జంక్‌ఫుడ్‌కు అలవాటుపడుతున్నారు. కంటిచూపు తగ్గటానికి పోషకాహారం తీసుకోకపోవడం ఒక కారణమే. తక్కువ కాంతిలో, సరిగ్గా కూర్చోకుండా, పుస్తకాలను కళ్లకు బాగా దగ్గరగా పెట్టుకుని చదవడం లాంటి పొరపాట్లు కూడా కళ్ల ఆరోగ్యం మీద దుష్ప్రభావం చూపుతాయి. పిల్లలను స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లకు దూరంగా ఉంచాలి. తప్పనిసరిగా స్క్రీన్ చూడాల్సి వస్తే నియమాన్ని పాటించాలి. ప్రతి 20 నిమిషాలకోసారి 20 అడుగుల దూరాన్ని ఓ 20 సెకండ్లపాటు చూడాలి. పిల్లలు ఆరుబయట ఆడుకునేలా చూడాలి. సహజ కాంతిలో గడిపితే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటికి సంబంధించిన వ్యాయామాలు చేయించాలి. కళ్లను వృత్తాకారంగా తిప్పుతూ ఉండమనాలి. చేతులతో కళ్లను సున్నితంగా మసాజ్ చేయాలి. రోజు 8 నుండి 10 గంటలపాటు నిద్రపోయేలా చూడాలి. మంచి నిద్రతో అలసట తగ్గుతుంది. చూపు చక్కగా ఉంటుంది. *

## ఆధ్యాత్మికం

# భాగవతం

గంగాతీరాన పరీక్షి న్మహారాజు, కొందరు మహర్షులు ఉండగా పదహారు సంవత్సరాల వయసుగల శుకమహర్షి వచ్చాడు. అందరూ లేచి నిలబడ్డారు. రాజు ఆయన వద్దకు వెళ్లి ఫాలము నేలమోపి భయభక్తులతోడ నమస్కరించాడు. చేతులు జోడించి 'నా భాగ్యమెట్టిదో పావనమూర్తివి, పుణ్యకీర్తివీ వేళకు నీవు వచ్చితివి వివేక విభూషణ! దివ్యభూషణా!' అని అన్నాడు. (ప్రథమ స్కంధము - శ్రీమదాంధ్రభాగవతము). దీన్ని బట్టి మనవారు ఆనాడు దేన్ని గౌరవించారో తెలుస్తుంది. వారు గౌరవించింది వయస్సునా? కాదు. శుకమహర్షి 16 ఏండ్లవాడు, మహర్షులు ఎంతో పెద్దవారు. వారు గౌరవించింది సంపదనా? అధి కారాన్నా? కాదు. నంవదలోను, అధికారంలోను, వయసులోనూ, అన్నిటిలోనూ శుకుని కంటే వరీక్షిన్మహారాజు ఎంతో ఎక్కువ. అయినా ఆయనే శుకునికి సాష్టాంగ నమస్కారం చేశాడు. చేతులు జోడించి వినయ, విధేయతతో మాట్లాడినాడు. మరి ఆనాడు శుకునిలో ఏమి చూసి అందరూ ఆయన్ను గౌరవించారు? శుకునిలో జ్ఞానం, వైరాగ్యం పుష్కలంగా ఉన్నాయి. దిగంబరంగా ఉన్న శుకుడు మూర్తీ భవించిన జ్ఞానం, రూపుదాల్చిన వైరాగ్యం. అన్నిటికంటే విలువైనవి అవే ఒక వ్యక్తికి గౌరవాన్ని తెచ్చిపెట్టేవి ఆ రెండే. అందుకే ఆదిశంకరులవారు'జ్ఞాన, వైరాగ్య సిద్ధ్యర్థం భిక్షాందేహి' అంటారు. శ్రీకృష్ణుడు, గౌతమబుద్ధుడు, ఆదిశంకరుడు, వివేకానందుడు వీరందరిలో ప్రకాశించేది జ్ఞానం, రెండూ ఒకటే. ఆ రెండూ ఉంటే వైర్యాగం ఉండి తీరుతుంది. భాగవతసారాన్ని గ్రహించి, ఆచరించి ధన్యుల మవ్వాలి.

- రాచమడుగు శ్రీనివాసులు

## టొమాటో పాలక్ పాస్తా

**కావలసినవి :** 2 కప్పుల పాస్తా, 2 చెంచాలు ఆలివ్ నూనె, చెంచా చొప్పున మిరియాల పొడి, వెల్లుల్లి తరుగు, కాస్త ఉప్పు, ఒక ఉల్లిపాయ, 2 టొమాటోలు,

50 గ్రాములు మష్రూమ్స్, ఒక పెద్ద కట్ట పాలకూర,

5 చెంచాలు వెజ్ మెయొనేజ్, 2 టేబుల్ స్పూన్లు చీజ్ తురుము తీసుకోవాలి.



**తయారీ :** పాస్తాలో ఉప్పు వేసి ఏడెనిమిది నిమిషాలు ఉడికించంచాలి. అడుగంట కుండా అప్పుడప్పుడు కలియ తిప్పు తుండాలి. దించేసి, నీళ్ల తీసేయాలి. కడాయిలో నూనె వేసి.. సన్న సెగమీద వెల్లుల్లి, ఉల్లి తరుగు వేయించాలి. అర నిమిషం తర్వాత టొమాటో ముక్కలు రెండు నిమిషాల తర్వాత మష్రూమ్ ముక్కలు, పాలకూర తరుగు వేసి.. ఇంకో మూడు నిమిషాలు ఉడికించాలి. చిటికెడు ఉప్పు, పావు చెంచా మిరియాల పొడి వేసి కలపాలి. ఒకసారి కడాయి పక్కకు తీసి. మెయొనేజ్ వేసి కలిపి.. మళ్లీ స్టవ్ మీద పెట్టాలి. నీరు ఇంకిన తర్వాత.. ఉడికించిన పాస్తావేసి కలియతిప్పి దించేయాలి. ఇది రుచిగా ఉండటమే కాదు, మంచి పోషకాహారం కూడా. *

# ఫర్నిచర్ శుభ్రతకు..

పండ్లు ఆరోగ్య పరిరక్షణకే కాదు, ఇంటి పరిశుభ్రతకు పనిచేస్తాయని తెలుసా! అయితే ఈ మాయ చేసేది మాత్రం వాటి తొక్కలు, సాధారణంగా ఇంటి క్రిమింగ్‌లో రసాయనాల ద్రావణాలను వినియోగించి రకరకాల అలర్జీలకు గురి అవుతుంటాం. ఇవి వాటి నుంచి మనల్ని కాపాడటమే కాదు పర్యావరణానికి హాని కలిగించవు. అదెలాగంటే... నిమ్మ, నారింజ పండ్లలో సిట్రిక్ యాసిడ్ పుష్కలం. దీంతో వీటి తొక్కలు క్లీనింగ్ ఏజెంట్‌గా మురికిని ఇట్టే పోగొడతాయి. ఈ పండ్ల తొక్కలను గుప్పెడు తీసుకుని ఓ ప్లాస్టిక్ పాత్రలో వేయాలి. ఇందులో అయిదారు చెంచాల వైట్ వెనిగర్ వేసి బాగా కలిపి మూతపెట్టాలి. ఈ మిశ్రమాన్ని రెండు లేదా మూడువారాలు నాననివ్వాలి. ఆ తర్వాత దీన్ని వడకట్టి సమపాళ్లలో నీటిని కలిపితే ఆల్పర్పస్ క్లీనర్ సిద్ధమవుతుంది. దీన్ని స్ప్రేబాటిల్లో నింపి తలుపులు, కిటికీలు, టీపాయి అద్దాలు, పొయ్యి చుట్టుపక్కల దిమ్మ వంటింట్లోని సింక్ వంటివాటిపై స్ప్రేచేసి పదినిమిషాల తర్వాత తుడిస్తే చాలు. మురికి దూరమవుతుంది.

అద్దాలకు ప్రత్యేకం...అరటిపండు తొక్క అద్దాలకు ప్రత్యేక క్లీనర్‌గా పనిచేస్తుంది. మురికి ఉన్న చోట ఈ పండు తొక్క లోపలివైపుతో మృదువుగా రుద్దాలి. ఆ తర్వాత మెత్తని వస్త్రంతో తుడిస్తే చాలు. ఈ తొక్కలోని స్టార్చ్ మురికిని, మచ్చలను తొలగి స్తుంది. మైక్రోవేవ్ అవెన్ ను.. ఇందులో ఆహారపదార్థాల అవశేషాలు ఉండిపోయి వేడికి ఎండిపోతాయి. వాటిని సాధారణంగా క్లీన్ చేయడం కష్టమవుతుంది.



గుప్పెడు నిమ్మతొక్కల ముక్కలను నీటిని నింపిన బౌల్లో వేసి అయిదు నిమిషాలపాటు మైక్రోవేవ్లో ఉంచి వేడి చేయాలి. నిమ్మరసం ఆవిరి లోపలంతా వ్యాప్తి చెందుతుంది. అపై మెత్తని వస్త్రంతో తుడిస్తే చాలు ఎండిపోయి అవెన్కి పట్టేసిన పదార్థాలన్నింటినీ తేలికగా తుడిచేయొచ్చు. సోఫా, టీపాయ్, డైనింగ్ టేబుల్‌వంటి చెక్క ఫర్నిచర్‌పై దుమ్ము ఎక్కువగా పేరుకుంటుంది. క్రమేణా ఇది మరకలుగా మారుతుంది. కొన్నిసార్లు జిడ్డు అంటుకుని శుభ్రం చేసినా పోదు. ఇటువంటి మరకలకు పండ్ల తొక్కలు చాలు. నారింజ, నిమ్మ లేదా అరటి పండు తొక్క లోపలివైపుతో మరకలున్న చోట మృదువుగా రుద్ది, ఆపై మెత్తని వస్త్రంతో తుడిస్తే చాలు. ఆ ప్రాంత మంతా క్షణాల్లో శుభ్రపడుతుంది. *

---

### మంత్రి కందుల దుర్గేష్ కు అరుదైన అవకాశం

# వియత్నాంలో జరగబోయే బుద్ధుడి అవశేషాల ప్రదర్శన నిర్వహణ బాధ్యత



**విజయవాడ,ఏప్రిల్29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కు కేంద్రం నుండి అరుదైన గౌరవం దక్కింది. వియత్నాంలోని హోచిమిన్హ్ నగరంలో మే 1 నుండి 6వ తేదీ వరకు జరగబోయే బౌద్ధ ధార్మిక కార్యక్రమానికి భారత దేశం నుండి బుద్ధ భగవానుని పవిత్ర అవశేషాలను (కపిల్వాస్తు అవశేషాలు)ప్రదర్శించే నిర్వహణ బాధ్యతలను కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు అప్పగిస్తూ పీఎంవో ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో వియత్నాం ప్రభుత్వ అభ్యర్థన మేరకు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో భారత ప్రభుత్వం దేశంలోని వివిధ ప్రాంతాల్లో భద్రపరిచిన బుద్ధుడి పవిత్ర అస్థికలు, అవశేషాలను పటిష్ట భద్రత నడుమ న్యూఢిల్లీ నుండి భారత వైమానిక దళానికి (ఐఏఎఫ్(ఇండియన్ ఎయిర్ ఫోర్స్) ఎయిర్ క్రాఫ్ట్) చెందిన ప్రత్యేక హెర్క్యులస్ ఎయిర్ క్రాఫ్ట్ లో తీసుకెళ్లనుంది. బౌద్ధ మత అనుచరులు ఎంతో పవిత్రంగా భావించే బుద్ధ భగవానుడి అవశేషాలను బౌద్ధమత అనుచరుల సందర్శనార్థం వియత్నాంలోని హోచిమిన్హ్ నగరంలో ప్రదర్శించనుంది. తద్వారా వియత్నాం, భారతదేశ బౌద్ధ సమాజాలు, ప్రజల మధ్య దీర్ఘకాలిక, స్నేహపూర్వక సంబంధాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. బౌద్ధ మతం పరిఢవిల్లిన భారత నేల నుండి తీసుకెళ్లిన బుద్ధుడి పవిత్ర అవశేషాలను ప్రదర్శన తర్వాత మంత్రుల బృందం భారత్ తరలించనుంది. పీఎంవో ఆదేశాల మేరకు మంత్రి కందుల దుర్గేష్ బుధవారం సాయంత్రం న్యూఢిల్లీ వెళ్లనున్నారు. సమాచారం తెలిసిన వెంటనే మంత్రి కందుల దుర్గేష్ తనకు లభించిన అవకాశం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## మే 11నుండి రిషికేశ్ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**తిరుమల,ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని ఉత్తరాఖండ్ డెహ్రాడూన్‌జిల్లా రిషికేష్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మేనెల 11వతేదీ నుండి 19వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. అక్కడి ఆంధ్ర ఆశ్రమంలోని స్వామివారి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా మేనెల 6వతేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. మేనెల 10వతేదీ శనివారం సాయంత్రం అంకురార్పణతో ఉత్సవాలు ఆరంభమవుతాయి. ప్రతిరోజూ ఉదయం 7.30గంటలనుండి 9గంటల వరకు ,తిరిగి సాయంత్రం 7గంటల నుండి 8.30గంటల వరకు వాహనసేవలు జరుగుతాయి. మే11న ఉదయం 10.50గంటలకు ధ్వజారోహణం, సాయంత్రం పెద్దశేషవాహనం, 12న ఉదయం చిన్నశేషవాహనం,సాయంత్రం హంసవాహనం, 13న ఉదయం సింహవాహనం, రాత్రి ముత్యపుపందిరివాహనం, 14న కల్పవృక్ష, సర్వభూపాలవాహనం, 15న ఉదయం పల్లకీ ఉత్సవం,రాత్రి గరుడవాహనం, 16న హనుమంతవాహనం, గజవాహనం, 17న సూర్యప్రభ,చంద్రప్రభవాహనం, 18న రథోత్సవం, సాయంత్రం స్వామివారి కల్యాణం,రాత్రి అశ్వవాహనం, 19న ఉదయం చక్రస్నానంతో ఉత్సవాలు ముగుస్తాయి. రాత్రి ధ్వజావరోహణం జరుగుతుంది. బ్రహ్మోత్సవాల సమయంలో టిటిడి హిందూ ధర్మప్రచారపరిషత్, అన్నమాచార్యప్రాజెక్టు, దాససాహిత్యప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక,భక్తి సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు ఉంటాయి,

## బంగారం స్వచ్ఛతపై హాల్‌మార్క్ : బిఐఎస్ మార్గనిర్దేశం

**విజయవాడ, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** సంప్రదాయం, నమ్మకానికి చిహ్నమైన బంగారం మన ప్రజలు సంపదగా కూడా పరిగణిస్తారని ఈ అక్షయ తృతయ రోజున స్వచ్ఛమైన బంగారం కొనుగోలు చేయాలని విజయవాడ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ బ్రాంచ్ హెడ్ సైంటిస్ట్‌ఎఫ్/ సీనియర్ డైరెక్టర్ అండ్ హెడ్ ఎంఎజె వినోద్ ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. బిఐఎస్ హాల్‌మార్కింగ్ బంగారం స్వచ్ఛతపై హామీ ఇస్తుందన్నారు. బిఐఎస్ హాల్‌మార్కింగ్ పథకం వినియోగదారులను అశుద్ధ లేదా కల్తీ బంగారాన్ని కొనుగోలు చేయకుండా రక్షిస్తుందన్నారు. తయారీదారులు, ఆభరణాల వ్యాపారులు భారతీయ చక్కదనం యొక్క ప్రమాణాలకు కట్టుబడి వుండాలని, మార్కెట్ అంతటా నాణ్యతను నిర్ధారించాలని ఇది నిర్దేశిస్తుందన్నారు. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎంఎఎన్ఎకెఆన్‌లైన్.ఇన్ ద్వారా ఉచితంగా నమోదు చేసుకోవాలన్నారు. బిఐఎస్ కేర్ యాప్ ద్వారా సులభంగా స్వచ్ఛమైన బంగారాన్ని గుర్తించవచ్చన్నారు. బంగారం స్వచ్ఛత, ధృవీకరణ గురించి అన్ని వివరాలను బిఐఎస్ కేర్ యాప్ ద్వారా తెలుసుకోవాలని, ఫిర్యాదులు చేయవచ్చన్నారు.




### విజయవాడ వాసి సొంతమైన

## బురుండీ కరెన్సీ నోటు!

**విజయవాడ,ఏప్రిల్ 29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆఫ్రికా ఖండం లోని బురుండీ దేశం 40 సెంటీమీటర్ల పొడవు,29 సెంటీమీటర్ల వెడల్పుతో ప్రపంచలోనే అతి పెద్ద నోట్లను ముద్రించింది. 10,000 ఫ్రాంక్‌ల ముఖ విలువ కల్గిన ఈ నోట్లను కేవలం వెయ్యి మాత్రమే విడుదల చేసింది. వాటిలో ఒక నోటును విజయవాడ నగరానికి చెందిన సీసీఈ శ్రీధర్స్ నంస్థ అధినేత కొమ్మూరి శ్రీధర్ స్వంతం చేసుకున్నారు. ఆ వివరాలను ఆయన సోమవారం తెలిపారు. బురుండీ దేశ ముఖ్య అదాయ వనరుగా ఉన్న వన్యప్రాణులు...వాటి సంరక్షణ కేంద్రాలు,పర్యాటక ప్రాంతాలు,అక్కడి పార్కులను పునరుద్ధరించడానికి ఈ నోట్ల బుకింగ్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని వినియోగించనున్నారు.

## సిబిటి విధానంలో రైల్వే గ్రూప్-బి పదోన్నతి పరీక్షలు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 29,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో వివిధ విభాగాలలో రానున్న రెండున్నర యేళ్లకు ఏర్పడే 6,584ఖాళీలను అర్హులైన అభ్యర్థులను గ్రూప్-బి గెజిటెడ్ హోదాలో 70శాతం కోటాలో భర్తీ చేసేందుకు తొలిసారిగా వ్రాత పరీక్షలను సిబిటి విధానంలో నిర్వహించనున్నట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. అకౌంట్స్ విభాగంలో 175ఏఎఫ్ఏ,ఆపరేటింగ్‌లో 1,438ఏఓఎం,కమర్షియల్‌లో 298ఏసిఎం, ఎలక్ట్రికల్‌లో 1,244ఏఇఇ, మెటీరియల్ మేనేజ్‌మెంట్‌లో 128ఏఎంఎం,పర్సనల్‌లో 377ఏపిఓ,మెకానికల్‌లో 1,329ఏఎంఇ, ఎస్అండ్‌టిలో 388ఏఎస్‌టీఇ,ఇంజనీరింగ్‌లో 1,197ఏఇఎన్ మొత్తం 6,584గ్రూప్-బి పోస్టులను భర్తీ చేసేందుకు ఎలాంటి అక్రమాలకు తావులేకుండా నిర్దిష్టమైన పద్ధతిలో పక్కా పకడ్బందీగా నిర్వహించేందుకు బరోడాలోని భారతీయ రైల్వే జాతీయ అకాడమీ డైరెక్టర్ జనరల్ నియమావళి ప్రకారం ఆర్ఆర్‌బి తరహాలో, సిబిటి పద్ధతిలో ఈ పరీక్షలకు మే 4,18వ తేదీల్లో రెండు విడతలు-రెండు షిఫ్ట్‌లలో నిర్వహించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

# ఏడేళ్ల విరామం తరువాత స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల పునఃప్రారంభానికి సన్నాహాలు

### ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ - ఈ విద్యాసంవత్సరం నుంచే అడ్మిషన్లకు సన్నాహాలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 29 ప్రభాతవార్త** ఏడేళ్ల సుదీర్ఘ విరామం తరువాత ఈ విద్యాసంవత్సరం నుంచి పునఃప్రారంభానికి సిద్ధం చేసినట్లు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి తెలిపారు.మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మానస పుత్రికగా ప్రసిద్ధి చెందిన స్కీట్ ఇంజనీరింగ్ కళాశాల 2009 వరకు ఎంతో సమర్థవంతంగా సాగింది. రాష్ట్రంలో కార్పొరేట్ ఇంజనీరింగ్ కళాశాల హవా రాక ముందు నెంబర్‌వన్‌గా మెలిగిన కళాశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారు. ఈ కళాశాలకు ఉన్నని సదుపాయాలు మరే ప్రైవేటు కళాశాలలో లేదు. అద్భుతమైన ల్యాబ్‌లు, గ్రంధాలయం భవనాలు ఏర్పరచుకున్నారు. కానీ 2009 తరువాత కళాశాలలో పని చేసే ఉద్యోగుల మధ్య సమన్వయం లోపంతో జవాబుదారి తనం లేకపోవటంతో పరిపాలన అధ్వాన్నంగా మారింది. 2019కి మూత పడింది.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గెలిచిన ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి పట్టుబట్టి,విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ నుపలుమార్లు జోరిగలా వెంటపడి పునఃప్రారంభానికి అనుమతి సాధించారు.

**పరిపాలన గాడిలో: విద్యాసంస్థలకు చేయూత:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పాలనను గాడిలో పెడుతూ మూత పడ్డ విద్యాసంస్థలను తెరవటం అలాగే ఖాయిలా పడ్డ ప్రభుత్వాసుపత్రికి సదుపాయాల చికిత్స జరపటానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.పంచాయతీరాజ్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో 1999లో తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి నియోజకవర్గంలోని నిరుపేదలకు అందుబాటులో సాంకేతిక విద్యను అందించుటకు దేవాదాయశాఖ పరిధిలో స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసారన్నారు.అయితే 2019 నుంచి ఈ కళాశాల పర్యవేక్షణ కొరవడి మూతపడిందన్నారు. తాను ఎన్నికల సమయంలో పునః ప్రారంభానికి భరోసా ఇచ్చానన్నారు.ఈ మేరకు పలు మార్లు విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌తోనూ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తెచ్చామని ఈ కళాశాలను అనంతపురంజెయన్‌టియుకు అప్పగించుటకు నిర్ణయించామన్నారు.

**ంరెండేళ్ళ పాటు దేవస్థానం ఆర్థిక సహాయం:** శ్రీకాళహస్తి దేవస్థానంకు అనుబంధంగా నిర్వహించే స్కిట్ఇ ంజనీరింగ్ కళాశాల పునఃప్రారంభానికి రెండేళ్లపాటు దేవస్థానం ఆర్థిక సహాయం చేయటానికి ప్రత్యేక కమిటి మే 4వ తేదీ సమావేశం అయి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. వచ్చే నెల 15 నుంచి కార్యక్రమాలను ప్రారంభించి అడ్మిషన్లను చేపట్టుటకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను అనంతపురం




స్కిట్‌ఇంజనీరింగ్ కళాశాల దృశ్యం

జెయన్‌టియుకు లీజుకు ఇవ్వటానికి ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు ఎంఎల్‌ఏ వివరించారు.పలుమార్లు జెయన్‌టియు,ప్రభుత్వ స్థాయిలో సమావేశాలను నిర్వహించామన్నారు.అడ్మిషన్లు బాగా జరిగి ఆర్థిక పరిపుష్టి కల్గిన తరువాత దేవాదాయశాఖ ఎంత చెల్లించిందో ఆ మొత్తాలను దశల వారికి తిరిగి చెల్లించే ఒప్పందంతో ఆర్థిక సహాయం చేస్తున్నట్లు వివరించారు. అన్ని అంశాలు నరేంద్రమోదీ పర్యటన తరువాత ఖరారు అవుతాయని వివరించారు. స్కిట్ పునఃప్రారంభానికి మంత్రి నారాలోకేష్ సహకారం మరువరానిదన్నారు. ఈ కళాశాలకు కోట్ల విలువ చేసే 50ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పగించామన్నారు. అంతేకాక ఈ కళాశాల భవనాలకు కోట్లు వెచ్చించామన్నారు.కానీ ఇక్కడ కొందరు ఉన్నత స్థాయి ఉద్యోగులు రాజకీయం చేయటంతో కళాశాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. అయితే ప్రస్తుతం మంత్రి లోకేష్ దేవాదాయశాఖ చొరవతో జెయన్‌టియుకు బాధ్యతలు అప్పగించనున్నట్లు వివరించారు. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థులకు ఇదో శుభ వార్త అని ఇక్కడ చదువుకునే విద్యార్థులకు ఉద్యోగవకాశాలకు శ్రీకాళహస్తిలో ఎన్నో పరిశ్రమలు ఉన్నాయని ఇంకా వస్తాయనిసుధీర్‌రెడ్డి వివరించారు.ఈ సమావేశంలో చెంచయ్యనాయుడు, విజయకుమార్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయండి

## మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేసిన భారత్ బచావో ప్రతినిధులు

**హైదరాబాద్, ఏప్రిల్ 29 ,ప్రభాతవార్త :** తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దు కర్రెగుటల్లో నెలకొన్న ఉద్రిక్త వాతావరణాన్ని నిలువరించేలా చొరవ చూపాలని మంత్రి సీతక్కకు భారత్ బచావో సంస్థ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.మంగళవారం ఈ మేరకు వారు ప్రజాభవన్‌లో సీతక్కను కలిసి విజ్ఞప్తి చేశారు.వేల సంఖ్యలో కేంద్ర బలగాలు కర్రెగుట్ట ప్రాంతాల్లో సంచరిస్తున్నటంతో ఆదివాసీలు భయాందోళనకు గురవుతున్నారని మంత్రికి తెలిపారు. ఆపరేషన్ కగారును తక్షణం నిలిపివేయకపోతే పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగే అవకాశంఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన సీతక్క ఆదివాసీలప్రయోజనాల దృష్టిలో ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలని,శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగాఉండాలన్నారు.తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దుల్లో శాంతియుతవాతావరణం నెలకొనాలి మధ్యభారతంలోని ఆదివాసిప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్5 పరిధిలోకి వస్తాయని,అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులు ఉంటాయన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని,అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలన్నారు.ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని,బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలనీ ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నా అన్నారు.ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దు ఆ జాతి బిడ్డగా ఆది వాసులకు అండగా నిలుస్తానన్నారు. ఆపరేషన్ కగార్ తో ఆదివాసీలు తీవ్రభయాందోళనతో ఉన్నారని,

మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలన్నారు.రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయిని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# యుఎస్ నుంచి 'కన్నప్ప' భారీ ప్రమోషన్స్ మొదలుపెట్టనున్న విష్ణు

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీం ప్రాజెక్టుగా కన్నప్ప సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కన్నప్పపై అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి. కన్నప్ప నుంచి వచ్చిన పోస్టర్లు, టీజర్లు సినిమాపై అంచనాలు పెంచాయి. ఈ చిత్రం నుంచి రిలీజయిన పాటలు అయితే కన్నప్పపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేశాయి. కన్నప్ప చిత్రాన్ని జూన్ 27న విడుదల చేయబోతున్నట్టు ఇటీవల ప్రకటించారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు కన్నప్ప సినిమా నిర్మించారు. ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్, కాజల్, మధుబాల.. వంటి భారీ తారాగణం కీలక పాత్రల్లో నటించారు. జూన్ 27న కన్నప్ప సినిమా రిలీజ్ అవుతున్న నేపథ్యంలో విష్ణు మంచు కన్నప్ప మూవ్‌మెంట్‌ని మే 8 నుంచి అమెరికాలో మొదలుపెట్టనున్నారు.



గ్రాండ్‌గా ఈ సినిమా గ్లోబల్ ప్రమోషన్స్‌ని చేయనున్నారు. ఎంతగానో ఎదురుచూస్తున్న భారీ చిత్రం కన్నప్ప రిలీజ్‌కి ముందే ప్రపంచవ్యాప్తంగా సరికొత్త చరిత్ర సృష్టించనుంది. అమెరికాలోని న్యూ జెర్సీలో కన్నప్ప రోడ్ షోతో మొదలుపెట్టి ఆ తర్వాత డల్లాస్, లాస్ ఏంజిల్స్‌లో భారీ ఈవెంట్స్ నిర్వహించ నున్నారు. ఈ క్రమంలో సినిమాలోని ఎక్స్‌క్లూజివ్ ఫుటేజ్, మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ వర్కింగ్‌విజువల్స్ కొంతమంది సెలెక్టెడ్‌ఆడియన్స్‌కి చూపించనున్నారు. కన్నప్ప సినిమాని ఇండియాతో పాటు అమెరికాలో కూడా భారీగా రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు విష్ణు మంచు. ఇప్పటికే కన్నప్ప సినిమా విజువల్స్, సినిమాలోని భక్తిభావాన్ని ప్రేక్షకులు గొప్పగా ఊహించుకుంటున్నారు. ఈ కన్నప్ప మూవ్ మెంట్‌తో విష్ణు మంచు కేవలం సినిమా ప్రమోషన్స్ మాత్రమే చేయడం కాకుండా గ్లోబల్ ఆడియన్స్‌కి గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని అందించడానికి సిద్ధమవు తున్నారు. కన్నప్ప ప్రయాణం మే 8 నుంచి ప్రారంభం కానుంది. ఒక కొత్త భక్తి భావం, కథ, సినిమాటిక్ అనుభవాన్ని ప్రేక్షకులకు చూపించనుంది.

# జూన్‌లో 'ఎన్టీఆర్-నీల్'

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన ప్రస్తుతం కెజియఫ్, సలార్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన సెన్సేషనల్ ఫిల్మ్ మేకర్ ప్రశాంత్ నీల్‌తో సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. ఎన్టీఆర్‌నీల్ అనే వర్కింగ్ టైటిల్‌తో కొన్నిరోజుల ముందు సినిమాను ప్రారంభించారు. అనౌన్స్‌మెంట్ నుంచి సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా మేకర్స్ భారీ బడ్జెట్‌తో అన్‌కాం ప్రమైజ్డ్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రోజు రోజుకీ క్రేజీ కాంబోలో తెరకెక్కుతోన్న ఎన్టీఆర్‌నీల్ మూవీపై అంచనాలు పెరుగుతూ వస్తున్నాయి. అభిమానులు, ప్రేక్షకులు ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో మేకర్స్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతోన్న భారీ పాన్ ఇండియా యాక్షన్ చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా జూన్ 25, 2026లో విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా సినిమా అందరినీ అలరించనుం ది. ఎన్టీఆర్‌నీల్ చిత్రంలో తారక్‌ను పవర్ ఫుల్ పాత్రలో ప్రశాంత్‌నీల్ ఎలా ప్రెజంట్ చేస్తాడో చూడాలని అందరూ ఎంతో ఎగ్జయిట్‌మెంట్‌తో వెయిట్ చేస్తున్నారు. గూజ్‌బంప్స్ తెప్పించే యాక్షన్ సన్నివేశాలు, గ్రిప్పింగ్ స్టోరీతో రానున్న ఈ సినిమా కోసం ఫ్యాన్స్, ఆడియెన్స్ ఎంతో ఆసక్తితో వెయిట్ చేస్తున్నారు. ఈ ఎగ్జయిట్‌మెంట్‌ను పెంచేలా మేకర్స్ ఓ సరైన విడుదల తేదిని ఎంచుకోవటం విశేషం. బ్లాక్ బస్టర్ చిత్రాలను తెరకెక్కించటంలో ప్రశాంత్ నీల్‌కు ఓ ప్రత్యేకమైన శైలి ఉంది. తనదైన స్టైల్లో ఎన్టీఆర్‌ను ఇప్పటి వరకు ఎవరూ వెండితెరపై చూపించని విధంగా సరికొత్త మాస్ అవతార్‌లో నీల్ ఆవిష్కరించనున్నారు. సినీ ఇండస్ట్రీలోనే ఎన్టీఆర్, నీల్ కాంబోలో వస్తోన్న ఈ చిత్రం సరికొత్త బెంచ్ మార్క్‌ను క్రియేట్ చేస్తుందనటంలో సందేహం లేదు.





సమంత నయా లుక్

# 'సింగిల్' ట్రైలర్ లాంచ్


కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. మేకర్స్



ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్ ఒక హ్యూమరస్ నోట్‌తో ప్రారంభమవుతుంది. శ్రీ విష్ణు ఒక అమ్మాయి మనసుని గెలుచుకోవడానికి మూడు గోల్డెన్ టిప్స్ ఇస్తాడు. అమ్మాయిలు గుడ్ బాయ్స్‌ని ఇష్టపడతారని చెబుతాడు. తరువాత బ్యాడ్ బాయ్ యాటిట్యూడ్ వస్తుంది. చివరగా, టిప్ నంబర్ త్రీ మాస్ వాయిస్ కస్సింగ్ వర్డ్స్, ఆల్ఫా మేల్ డామినెన్స్. శ్రీవిష్ణు పూర్వ (కేతిక శర్మ) అనే అమ్మాయిని ఇష్టపడినప్పుడు, మరొక అమ్మాయి హరిణి (ఇవానా) అతనిపై ప్రేమ చూపిస్తుంది, ఇది ట్రై యాంగిల్ లవ్ స్టోరీకి స్టేజ్‌ని సెట్ చేస్తోంది. ట్రైలర్ హిలేరియస్ ఎంటర్ టైన్మెంట్‌ని ప్రామిస్ చేస్తోంది. కామెడీ, రొమాన్స్, లైటర్ డ్రామా బ్లెండ్‌ని అందిస్తోంది. ఈ మూవీ యూత్‌కు, ముఖ్యంగా సింగిల్స్, కుటుంబ ప్రేక్షకులకు సమానంగా నచ్చేలా చూసుకున్నాడు డైరెక్టర్ కార్తీక్ రాజు. శ్రీ విష్ణు తనను కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ అని ఎందుకు పరిగణిస్తారో మరోసారి నిరూపించాడు. అతని కామిక్ టైమింగ్ అదిరిపోయింది. కేతిక శర్మ, ఇవానా పాత్రలు ఆకట్టుకున్నాయి. వెన్నెల కిషోర్ తన అద్భుతమైన డైలాగ్ డెలివరీతో హ్యూమర్‌ని ఎలివేట్ చేశాడు. ఆర్. వేల్‌రాజ్ సినిమాటోగ్రఫీ చిత్రానికి రిచ్ విజువల్స్‌ని అందించగా, విశాల్ చంద్రశేఖర్ సంగీతం హ్యూమర్ టోన్ పెంచుతుంది. ప్రవీణ్ కెఎల్ ఎడిటింగ్ ఎడిటర్ కాగా, చంద్రిక గొర్రెపాటి ఆర్ట్ డైరెక్టర్. గీతా ఆర్ట్స్, కళ్యా ఫిల్మ్స్ నిర్మాణ విలువలు అత్యున్నత స్థాయిలో ఉన్నాయి. అన్ లిమిటెడ్ ఎంటర్ టైన్మెంట్‌తో వేసవి విందును అందించేలా ట్రైలర్ హామీ ఇవ్వడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. సింగిల్ మే 9న థియేటర్లలోకి రానుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సీరియస్, ఎమోషనల్ లవ్ స్టోరీగా తీసిన తండేల్ చాలా అద్భుతమైన విజయం సాధించింది. ఆ సినిమాకి విజయాన్ని అందించిన అందరికీ ధన్యవాదాలు. ఆ సినిమా జరుగుతున్నప్పుడే సరదాగా నవ్వుకునే ఒక కథ చేయాలని విద్యాకి చెప్పాను. అప్పుడు భాను రియాజ్ సింగిల్ కథని తీసుకొచ్చారు.

# పహల్గాం ఉగ్రదాడి ఎంతో బాధించింది: నభా నటేష్

పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి తన మనసుకు ఎంతో బాధ కలిగించిందని చెప్పింది హీరోయిన్ నభా నటేష్. ఉగ్రదాడులు హేయమైన చర్య అని దేశమంతా బాధితులకు సంఘీభావంగా ఉంటామని నభా పేర్కొంది. అందమైన పహల్గాంలో తాను షూటింగ్ చేశానని, అందమైన అహ్లాదకరమైన ప్రదేశమని నభా నటేష్ తెలిపింది. పహల్గాంలో షూటింగ్ చేసిన జ్ఞాపకాలను ఆమె షేర్ చేసుకుంది. నభా నటేష్ స్పందిస్తూ పహల్గాం బ్యూటిఫుల్ ప్లేస్. అక్కడ నేను నటించిన డార్లింగ్ మూవీ షూటింగ్ చేశాం. చుట్టూ 5 కిలోమీటర్ల మేర అందమైన



లొకేషన్స్‌లో చిత్రీకరణ జరిపాం. భూతల స్వర్గమైన పహల్గాంలో ఉగ్రదాడి జరపడం హేయమైన చర్య. బాధితుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఇలాంటి దాడులు జరిగాక ఫిలింమేకర్స్ పహల్గాం వెళ్లాలంటే ఆలోచిస్తారు. స్థానిక ప్రజలు చాలా మంచివారు, మా టీమ్‌కు స్నేహితులుగా మారిపోయారు. పహల్గాం దాడి ఘటన గురించి వినగానే నాకు అక్కడ షూటింగ్‌చేసిన రోజులన్నీ కళ్లముందు తిరిగాయని చెప్పింది.

# 'స్వాతిముత్యం' సాదర సత్కార వేడుక!!

తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ సౌజన్యంతో ఫిల్మ్ జర్నలిస్ట్ అండ్ అనలిస్ట్ ధీరజ అప్పాజీ సారథ్యంలో, స్వాతిముత్యం సినీ సాంస్కృతిక సాహిత్య సామాజిక సేవాసంస్థ సారథ్యంలో సీనియర్ ఫిల్మ్ జర్నలిస్టులు ఫోటో జర్నలిస్టులు పి.ఆర్.ఒ.ల సత్కార కార్యక్రమం సందడిగా జరిగింది. హైదరాబాద్‌లోని తెలుగు నిర్మాతల మండలి సమావేశ మందిరంలో జరిగిన ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా మురళీమోహన్, శ్రీమతి సురభి వాణి దేవి, ప్రముఖ నిర్మాత, ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ (ఎఫ్.ఎన్. సి.సి) అధ్యక్షులు కె.ఎస్. రామారావు, తెలుగు నిర్మాతల మండలి అధ్యక్షులు కె.ఎల్. దామోదర్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రసన్నకుమార్, భాస్కరభట్ల, మోహన్ గోటేటి, పసుమర్తి నాగేంద్రకుమార్, రామ నారా యణ రాజు.కె., ఈతరం సూర్య ప్రకాష్ రెడ్డి, వి.ఎస్.కేశవరావు, వల్లూరు రాఘవరావు, మామిడిపల్లి గిరిధర్, రెంటాల జయదేవ, బత్తుల ప్రసాద్, నాగభైరు సుబ్బారావు, వడ్డి ఓం ప్రకాశ్ నారాయణ, ప్రసన్న ప్రదీప్, రమణ జె.పి.వి., లంక రాంబాబువర్మ, ఫోటో జర్నలిస్టులు రామసాయి రమేష్, ఇటికాల జనార్దన్ రెడ్డి, గోపిశెట్టి శ్రీనివాస్, వర్కింగ్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు.. కార్యదర్శి ఎమ్.ఎన్. భూషణ్, వాసు సజ్జా, ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సురేష్ కొండేటి, ఫిల్మ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.జె.రాంబాబు చిరు సత్కారం స్వీకరించారు. ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ప్రముఖ ఫిల్మ్ జర్నలిస్టులు హేమసుందర్, యజ్ఞమూర్తి, ఆర్.డి.ఎస్.ప్రకాష్, రాఘవేంద్రరెడ్డి, పులగం చిన్నారాయణ, ఫిల్మ్ జర్నలిస్ట్ టర్న్డ్ డైరెక్టర్ నాగు, ఎమ్.డి.అబ్దుల్, శివ మల్లాల, కేశవ, రమణ బాబు, శ్రీపాల్, లక్ష్మీ పెండ్యాల, కార్టూనిస్ట్ రైటర్ డైరెక్టర్ గాంధి మనోహర్, చిత్రాంజలి అధినేత జె.పి., దర్శకులు సత్తిబాబు, బిజినెస్ కో ఆర్డినేటర్ నారాయణ, కోడైరెక్టర్ రేణుక తదితరులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో మిమిక్రి లెజండ్ రమేష్ తనదైన శైలిలో చేసిన ధ్వన్యనుకరణ, విసిరిన ఛలోక్తులు ఆహుతుల పొట్టలు చెక్కలు



చేశాయి. తాను ఫిల్మ్ ఇండస్ట్రీ పట్ల ఆకర్షితుడ్ని కావడానికి పరోక్ష కారకులైన సీనియర్ ఫిల్మ్ జర్నలిస్టులకు ఉడతా భక్తిగా చిరు సత్కారం చేసే అవకాశం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన కార్యక్రమ నిర్వాహకుడు ధీరజ అప్పాజీ... కార్యక్రమ నిర్వహణకు వెన్నుదన్నుగా నిలిచిన శ్రీమతి గిడుగు కాంతికృష్ణ తదితరులు.


# 'దీక్ష' షూటింగ్ పూర్తి

ఆర్ కె ఫిలిమ్స్, సిద్ధ క్రియేషన్స్ బ్యానర్లో డా.ప్రతాని రామకృష్ణ గౌడ్, పి.అశోకుమార్ నిర్మాతలుగా, ఆర్ కె గౌడ్ దర్శకత్వంలో కిరణ్, ఆలేఖ్యారెడ్డి హీరో హీరోయిన్స్‌గా ఆక్స ఖాన్, తులసి, అనూష, కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ ప్రధాన పాత్రలలో నటించిన చిత్రం దీక్ష. లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం షూటింగ్ నేటితో హైదరాబాద్‌లో పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా దర్శక నిర్మాత డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఒక వ్యక్తి దీక్ష, పట్టుదలతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అనే పాయింట్‌ను ఇతివృత్తంగా తీసుకుని లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాము. చాలా అందమైన లొకేషన్స్‌లో, చిత్రీకరణ పూర్తి చేసుకుంది. పాటలు అద్భుతంగా వచ్చాయి. మా బ్యానర్‌కు మంచి పేరు తెచ్చే చిత్రం అవుతుంది. లవ్ యాక్షన్ తో పాటు మైథలాజికల్ ను జోడించి నిర్మిస్తున్న ఈ చిత్రంలో హీరో కిరణ్ భీముడు పాత్రలో అద్భుతమైన నటన కనపరచాడు. మా చిత్రం ద్వారా హీరో కిరణ్‌కి మంచి పేరు, గుర్తింపు వస్తాయి. ఆక్స ఖాన్ స్పెషల్ సాంగ్‌లో, తనదైన శైలిలో డాన్స్ ఆదరగొట్టింది. మా చిత్రానికి పనిచేసిన సాంకేతిక నిపుణులు అందరూ ఎంతో దీక్షతో పనిచేసారు. సంగీత దర్శకుడు రాజ్ కిరణ్ అద్భుతమైన 5 పాటలు అందించారు. మధుప్రియ తదితర ముఖ్య గాయనీ గాయకులు తమ స్వరాన్ని అందించారు. ఆర్ ఆర్ ఈ చిత్రానికి హైలైట్‌గా నిలుస్తుంది. ఈ చిత్రంలో 5ఫైట్స్ ఉన్నాయి. రోహిత్ శర్మను విలన్ క్యారెక్టర్‌తో ఇంట్రడ్యూస్ చేస్తున్నాము. దీక్ష చిత్రం మా బ్యానర్‌కు సూపర్ హిట్ అందించే చిత్రం అవుతుంది. త్వరలోనే ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో మే నెలలో రిలీజ్ చెయ్యడానికి ప్లాన్ చేస్తున్నాము అన్నారు. నటి ఆక్స ఖాన్ మాట్లాడుతూ, దీక్ష సినిమా నా కెరీర్‌ను మలుపు తిప్పే చిత్రం అవుతుంది. అంత బాగావచ్చింది మూవీ. నా తోటి నటీనటులందరూ బాగా నటించారు. ఆర్కే ఫిలిమ్స్ బ్యానర్‌లో నటించడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. మా చిత్రాన్ని ప్రేక్షకులందరు చూసి విజయవంతం చెయ్యాలని కోరుతున్నాను అన్నారు. నటి తులసి మాట్లా డుతూ, దీక్ష సినిమాలో మంచి క్యారెక్టర్ చేశాను. అవకాశం ఇచ్చిన దర్శకులు ఆర్కే గౌడ్‌కి కృతజ్ఞతలు అన్నారు.



# 'నిలవే' టీజర్ విడుదల

సినీ ఇండస్ట్రీలో ఎవరి పరిచయం లేదు.. వారెవరో ఎవరికీ తెలియదు. అయితే సినిమా అంటే చెప్పలేనంత ప్రేమ, అభిరుచి, ఉత్సాహం అదే వారిని ముందడుగు వేసేలా చేసింది. తెలుగు సినిమాలో అతి పెద్ద మ్యూజికల్ డ్రామా రూపొందించేలా చేసింది. ఆ చిత్రమే నిలవే. సౌమిత్ రావు, శ్రేయాసి సేన్ జంటగా నటించిన ఈ చిత్రానికి సౌమిత్ రావు మరియు సాయి వెన్నం దర్శకత్వం వహించారు. శివీజు ఆర్ట్స్ వ్యూ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తాహెర్ సినీ టెక్‌తో సౌజన్యంతో సాయి వెన్నం, గిరిధర్ రావు పోలాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా




టీజర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఇందులో అర్జున్ (సౌమిత్ రావు) అనే వ్యక్తి, తన ఒంటరి జీవితాన్ని కష్టంగా గడుపుతూ ప్రేమ కోసం తాపత్రయ పడుతూ ఉంటాడు. అలాంటి అతని జీవితంలోకి.. శ్రేయాసి సేన్.. ప్రవేశించి అతని జీవితంలో కొత్త కాంతిని తీసుకొస్తుంది. ఇక టీజర్ మొత్తం.. ఆ అమ్మాయి కోసం అతను ఎంత దూరమైనా వెళ్తారు అనేదాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. నిలవే టీజర్ నిడివి కేవలం 155 సెకండ్లు మాత్రమే.. అయినప్పటికీ.. ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకుంది అనడంలో సందేహం లేదు. అద్భుతమైన విజువల్స్.. మనసును తాకే సంగీతంతో, ప్రతి ఫ్రేమ్ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా.. ఈ చిత్రంపై అంచనాలను కూడా పెంచేసింది. సౌమిత్ రావు, శ్రేయాసి సేన్ కెమిస్ట్రీ ఈ సినిమాకి హైలైట్‌గా నిలబడింది అని టీషర్ట్ చూస్తేనే అర్థమవుతుంది. వీరితో పాటు హర్ష చెముడు, సుప్రియా ఐసోలా, రూపేష్ మారాపు, జీవన్ కుమార్, గురురాజ్, సిద్ధార్థ్ గోల్లపూడి, అనాల సుశ్మిత మరియు ఇతరులు సహాయక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకి కళ్లాన్ నాయక్ అందించిన సంగీతం మరింత హైలైట్‌గా నిలవనుంది. వెంకట్ కొణకండ్ల, సంజనా కృష్ణ ఈ చిత్రానికి సహ నిర్మాతలు. నటీనటులు: సౌమిత్ రావు, శ్రేయాసి సేన్, హర్ష చేముడు, సుప్రియా ఐసోలా, రూపేష్ మారాపు, జీవన్ కుమార్, గురురాజ్, సిద్ధార్థ్ గోల్లపూడి, అనాల సుశ్మిత మరియు ఇతరులు.

# 'రౌడీ వేర్'లో స్టార్ హీరో సూర్య

హీరో విజయ్ దేవరకొండ ఫ్యాషన్ బ్రాండ్ రౌడీ వేర్ సామాన్యుల నుంచి స్టార్ హీరోల దాకా అందరికీ ఫేవరేట్ క్లాత్ బ్రాండ్‌గా మారుతోంది. స్టార్ హీరో సూర్య రౌడీవేర్ పోలో టీ షర్ట్స్‌లు ధరించి స్టైలిష్ లుక్స్‌తో ఆకట్టుకుంటున్నారు. రౌడీ వేర్ టీ షర్ట్స్‌తో సూర్య తన కొత్త సినిమా రెట్రో ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు. ఈ ఫొటోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సూర్య, విజయ్ దేవరకొండ మధ్య మంచి అనుబంధం ఉంది. ఇటీవల రెట్రో ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ముఖ్య అతిథిగా విజయ్ దేవరకొండ పాల్గొని మూవీ సూపర్ హిట్ కావాలని విష్ చేశారు. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించిన రెట్రో మూవీ మే 1న థియేటర్స్‌లోకి రాబోతోంది. సితార డిస్ట్రిబ్యూషన్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తోంది.



# వన్డేలో ఒక్క సెంచరీ చేయని హీరోలు


మిస్బా ఉల్ హక్


మైఖేల్ వాఘన్


దినేష్ కార్తీక్


ఇయాన్ బోథమ్

## కెరీర్‌లో కలగా 100 పరుగులు
### ఈ జాబితాలో దిగ్గజ ప్లేయర్లు

**న్యూఢిల్లీ:** ప్రపంచంలోని ఏ క్రికెటర్ అయినా వన్డే ఇంటర్నేషనల్ కెరీర్‌లో సెంచరీ సాధించాలని కోరుకుంటారు. వరల్డ్ క్రికెట్‌లో సెంచరీలు సాధించడం కూడా ఒక అరుదైన విజయం. ముఖ్యంగా వన్డే ఫార్మాట్‌లో సెంచరీ చేయాలని ప్రతీ క్రికెటర్ కోరుకుంటుంటాడు. క్రికెట్‌లోని మూడు ఫార్మాట్‌లలోనూ తన సెంచరీతోపాటు జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాలనేది ప్రతి బ్యాట్స్‌మన్ కల. ముఖ్యంగా వన్డే ఫార్మాట్ చాలా మంది క్రికెటర్లకు ఇష్టమైనదిగా మారుతుంది. కానీ, కొందరు దిగ్గజ క్రికెటర్లు వారి వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా చేయకుండానే రిటైర్మెంట్ చేశారు. ఈ లిస్ట్‌లో ఓ టీమిండియా ప్లేయర్ కూడా ఉన్నాడు. ఇలా క్రికెట్ చరిత్రలో తమ మొత్తం వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా చేయని నలుగురు దిగ్గజ క్రికెటర్లు ఉన్నారు. ఈ జాబితాలో ఉన్న క్రికెటర్ల దిగ్గజాలు కావడం విశేషం. పాకిస్తాన్ మాజీ కెప్టెన్ మిస్బాఉల్‌హక్ తన మొత్తం వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా సాధించలేదు. పాకిస్తాన్ తరపున 162 వన్డేలు ఆడిన మిస్బాఉల్‌హక్ 43.40 సగటుతో 5122 పరుగులు చేశాడు. మిస్బా ఉల్ హక్ వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో 42 అర్ధ సెంచరీలు సాధించాడు. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో సెంచరీ చేయకుండానే అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. అలాగే ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాఘన్ 86 వన్డేలు ఆడాడు. అందులో అతను 27.15 సగటుతో 1982 పరుగులు చేశాడు. వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో మైఖేల్ వాఘన్ అత్యుత్తమ స్కోరు 90 పరుగులు. మైఖేల్ వాఘన్ తన మొత్తం వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా లేకుండానే రిటైర్మెంట్ చేశాడు.

ఇక భారత మాజీ వికెట్ కీపర్‌బ్యాట్స్‌మన్ దినేష్ కార్తీక్ 94 వన్డే మ్యాచ్‌లు ఆడి 30.21 సగటుతో 1752 పరుగులు చేశాడు. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో దినేష్ కార్తీక్ అత్యుత్తమ స్కోరు 79 పరుగులు. దినేష్ కార్తీక్ తన మొత్తం వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా చేయలేదని తెలిస్తే అభిమానులు ఆశ్చర్యపోతారు. కాగా ఇంగ్లీష్ క్రికెటర్ ఇయాన్ బోథమ్ పేరు ప్రపంచంలోని గొప్ప ఆల్ రౌండర్లలో ఒకటిగా పేరుగాంచింది. ఇయాన్ బోథమ్ 116 వన్డే మ్యాచ్‌లు ఆడి 23.22 సగటుతో 2113 పరుగులు చేశాడు. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో ఇయాన్ బోథమ్ అత్యుత్తమ స్కోరు 79 పరుగులు. ఇయాన్ బోథమ్ తన మొత్తం వన్డే కెరీర్‌లో ఒక్క సెంచరీ కూడా చేయలేదు.



### దక్షిణాసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో..
# పసిడితో మెరిసిన భారత్
## ఖాతాలో 13 స్వర్ణాలు, 3 రజతాలు

**న్యూఢిల్లీ:** దక్షిణాసియా యూత్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం అద్భుతమైన పతకాల సేకరణలో 13 స్వర్ణాలు మరియు మూడు రజతాలను గెలుచుకుంది. ఈ సంవత్సరం యూత్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లకు అర్హత పోటీలో వివిధ విభాగాలలో భారత బృందం పోటీలో ఆధిపత్యం చెలాయించింది. ఖాట్మాండ్‌లో జరిగిన పోటీల్లో భారత జట్లు అండర్19 బాలికలు, అండర్15 బాలురు మరియు అండర్15 బాలికల విభాగాలలో మూడు స్వర్ణ పతకాలను సాధించాయి. అలాగే అండర్ 19, అండర్ 15 డబుల్స్‌లో మిక్స్‌డ్ డబుల్స్ ఈవెంట్‌లతో సహా మొత్తం ఆరు స్వర్ణాలను క్లీన్ స్వీప్ చేశాయి. అదనంగా, అండర్ 19 బాలురు, బాలికల సింగిల్స్ ఈవెంట్‌లలో భారత్ నాలుగు స్వర్ణ ఎ సాధించింది. అయితే, ఆతిథ్య నేపాల్ అండర్19 బాలుర విభాగంలో నాల్గవ స్వర్ణాన్ని గెలుచుకుంది. ఐదు జట్లు పాల్గొన్న లీగ్ దశలో పాకిస్తాన్ చేతిలో ఒకే ఒక్క ఓటమి పాలైనప్పటికీ, నేపాల్ ఏడు పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది, మూడు విజయాలు సాధించి, శ్రీలంక మరియు బంగ్లాదేశ్‌లను వెనక్కి నెట్టి వరుసగా రెండవ మరియు మూడవ స్థానాల్లో నిలిచింది. గత సంవత్సరం యూత్ ఏషియన్ యూత్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించిన భారతదేశం, పోటీలో తన జట్టును నిలబెట్టాల్సిన అవసరం లేదు. ఇక టీమ్ ఈవెంట్లలో, ప్రీత వర్తికర్, అనన్య చందే, హార్దీ పటేల్ మరియు దియాబ్రహ్మాచారి నేపాల్‌ను 31 తేడాతోఓడించి అండర్-19 బాలికల స్వర్ణాన్ని గెలుచు కున్నారు. అండర్15 బాలికల విభాగంలో ప్రతీ పాల్, ఆరుషి నంది, అద్వికా అరవాల్, తన్మయి సాహా శ్రీలంకను 30 తేడాతో ఓడించి విజయం సాధించారు. అండర్19 బాలుర సింగిల్స్ ఫైనల్‌లో, కుశాల్ చోప్డా తన సహచర భారత ఆటగాడు ఆర్ బాలమురుగన్‌ను 31 తేడాతో ఓడించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు, భారతీయులు మొదటి రెండు స్థానాలను కైవసం చేసుకున్నారు. అండర్19 బాలికల సింగిల్స్‌లో అనన్యచందే 31 తేడాతో ప్రీత వర్తికర్‌ను ఓడించి స్వర్ణం సాధించింది, ప్రీత రజతాన్ని మిగిల్చింది.

# థాయిలాండ్‌పై విజయం
## ఆసియా కప్‌కు భారత్ మహిళల బేస్‌బాల్ జట్టు అర్హత



**న్యూఢిల్లీ:** ఆసియా కప్‌కు భారత్ మహిళల బేస్‌బాల్ టీమ్ అర్హత సాధించింది. బ్యాంకాక్‌లో జరిగిన క్వాలిఫయర్స్ సూపర్ రౌండ్ దశలో థాయిలాండ్‌ను 65 తేడాతో ఓడించి భారత మహిళల బేస్ బాల్ జట్టు ఆసియా కప్ 2025కి అర్హత సాధించినట్లు నిర్ధారించింది. ఆసియా నిర్వహించిన మహిళల ఆసియా బేస్ బాల్ కప్ అనేది ఆసియా బేస్ బాల్ ఛాంపియన్‌షిప్ కంటే తక్కువ స్థాయిలో జరిగే రెండవ స్థాయి పోటీగా గుర్తింపు పొందింది. ఇది రెండు జట్లు ఆసియా బేస్ బాల్ ఛాంపియన్‌షిప్‌లోకి నేరుగా ప్రవేశించగల క్వాలిఫైయర్‌గా కూడా పనిచేస్తుండటంతో దీనికి ప్రాధాన్యత ఏర్పడింది. ఆసియా బేస్ బాల్ కప్ 2025 క్వాలిఫయర్స్‌లో వెస్టన్ డివిజన్‌లో భాగంగా, భారతదేశం ప్రారంభ రౌండ్‌లోని గ్రూప్ బిలో పాకిస్తాన్, శ్రీలంక మరియు ఇరాన్‌లతో జతకట్టింది. భారత మహిళల బేస్ బాల్ జట్టు పాకిస్తాన్‌పై 21 తేడాతో విజయం సాధించడంతో సహా తన మూడు పూల్ మ్యాచ్‌లను గెలుచుకుని సూపర్ రౌండ్‌కు చేరుకుంది. ప్రారంభ రౌండ్‌లోని రెండు పూల్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు సూపర్ రౌండ్‌కు చేరుకున్నాయి. ఇండోనేషియా మొదటి స్థానంలో నిలిచింది మరియు ఆసియా కప్‌లో భారతదేశంతో చేరనుంది. ఈరోజు బంగారు పతకం కోసం జరిగే మ్యాచ్‌లో భారతదేశం ఇండోనేషియాతో తలపడనుంది, కాంస్య పతకం కోసం థాయిలాండ్ పాకిస్తాన్‌తో తలపడనుంది. ఆసియా బేస్ బాల్ కప్‌లో భారత్ వరుసగా నాలుగోసారి పాల్గొంటుంది, 2017 ఎడిషన్ టోర్నమెంట్‌లో ఐదవ స్థానంలో నిలిచి వారి అత్యుత్తమ ప్రదర్శన ఇది.

### మహిళల ముక్కోణపు వన్డేలో..
# టీమిండియా విక్టరీ
## 15 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఓటమి

**న్యూఢిల్లీ:** శ్రీలంక వేదికగా జరుగుతున్న మహిళల ముక్కోణపు వన్డే సిరీస్-2025లో భారత్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. ఈ ట్రై సిరీస్‌లో భాగంగా మంగళవారం భారత్ దక్షిణాఫ్రికాతో తలపడింది. ఈ పోరులో 15 పరుగుల తేడాతో టీమిండియా విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 277 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా అమ్మాయిలు 49.2 ఓవర్లలో 261 పరుగులకు ఆలౌట్ అయ్యారు. ఒదశలో సునాయాసంగా గెలిచే కన్పించిన దక్షిణాఫ్రికాను భారత్ స్పిన్నర్ స్నేహ్ రాణా దెబ్బతీసింది. 48వ ఓవర్‌లో 3 కీలక



వికెట్లు పడగొట్టి మ్యాచ్ స్వరూపాన్నే స్నేహ్ మార్చేసింది. ఓవరాల్‌గా తన 10 ఓవర్ల కోటాలో 43 పరుగులిచ్చి 5 వికెట్లు సాధించింది. దక్షిణాఫ్రికా 11 పరుగుల వ్యవధిలో 5 వికెట్లు కోల్పోయింది. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో టాజ్మిన్ బ్రిట్స్ 109 పరుగులతో వీరోచిత శతకం చేసి చెలరేగింది. ఆమెతో లారా వోల్వార్డ్ 43 పరుగులు, అన్నేరీ డెర్క్సెన్ 30 పరుగులతో రాణించినప్పటికీ వరుస క్రమంలో వికెట్లు కోల్పోవడంతో ప్రొటీస్ ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఇక ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా భారీ స్కోర్ నమోదు చేసింది. భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 276 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రతిక రావల్ 78 పరుగులు చేసి అర్ధ సెంచరీతో రాణించింది. ఇక కెప్టెన్ హార్మన్ ప్రీత్ కౌర్ 41 పరుగులు, జెమీమా రోడ్రిగెజ్ 41 పరుగులు, స్మృతి మంధన 36 పరుగులు, హార్లీన్ డియోల్ 29 పరుగులు, రిచా ఘోష్ 24 పరుగులతో ఓ మోస్తరు స్కోర్లు చేసి రాణించడంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 276 పరుగులు చేసింది. భారత్ ఇన్నింగ్స్‌లో దీప్తి శర్మ 9 పరుగులకే సింగిల్ డిజిట్ స్కోర్‌కు ఔట్ కాగా, కశ్వీ గౌతమ్ 5 పరుగులతో అజేయంగా నిలిచింది.

### ఏషియన్ బాక్సింగ్ టోర్నీలో.. భారత్ ఖాతాలో
# దేవాంశ్ పసిడి పతకం

**న్యూఢిల్లీ:** జోర్డాన్ వేదికగా జరుగుతున్న ఏషియన్ జూనియర్ బాక్సింగ్ టోర్నీలో భారత బాక్సర్ల జోరు దిగ్విజయంగా కొనసాగుతున్నది. భారతదేశం ఇప్పటివరకు 43 పతకాలు సాధించింది, అండర్ 15 మరియు అండర్ 17 విభాగాలలో 21 మంది బాక్సర్లు స్వర్ణం కోసం పోరాడనున్నారు. అండర్ 17లో ఆరుగురు మహిళలు, ఏడుగురు పురుషులు ఫైనల్స్‌కు దూసుకెళ్లి కనీసం రజత పతకం ఖాయం చేశారు. దీంతో అండర్ 15, 17 కేటగిరీల్లో భారత్‌కు ఇప్పటి వరకు 21 పతకాలు ఖరారయ్యాయి. మహిళల అండర్17 సెమీస్‌లో ఖుషి చాంద్, అహనశర్మ, జన్నత్, సిమ్రన్‌జీత్‌కౌర్, హార్సిక, అన్సిక ప్రత్యర్థులపై విజయాలతో తుదిపోరులో నిలిచారు. మరోవైపు పురుషుల విభాగంలో దేవాంశ్ వియత్నాం బాక్సర్‌పై గెలిచి పసిడి పోరుకు అర్హత సాధించాడు. జూనియర్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో భారత్ తన బలమైన ప్రదర్శనను కొనసాగించింది, ఆరుగురు మహిళలు సహా మరో ఏడుగురు బాక్సర్లు ఇక్కడ జరిగే అండర్ 17 ఫైనల్స్‌కు తమ స్థానాన్ని పదిలపరచుకున్నారు. కాగా జోర్డాన్‌లో జరిగిన తొలి రౌండ్‌లో కిర్గిజ్‌స్థాన్‌కు చెందిన అక్మరల్ అమంతైవాపై నాకౌట్ విజయంతో ఫైనల్‌లోకి దూసుకెళ్లిన అహానా శర్మ (50 కిలోలు) నేతృత్వంలోని అండర్17 మహిళా బాక్సర్లు మొత్తం మీద ఆధిపత్య ప్రదర్శన ఇచ్చారు. ఖుషీ చంద్ (44-46 కిలోలు) ఉక్రెయిన్‌కు చెందిన ఒలెక్సాండ్రా చెరెవాటాను 32 తేడాతో ఓడించగా, జన్నత్ (54 కిలోలు) సిమ్రంజీత్ కౌర్ (60 కిలోలు), హార్సిక (63 కిలోలు), అన్షిక (80+ కిలోలు) కూడా కమాండింగ్ విజయాలు నమోదు చేసి ఫైనల్ బౌట్‌లకు చేరారు.

# పసిడి నిల్వల్లో యుఎస్ టాప్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:** ముఖ్యంగా అమెరికా, జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్, చైనా వంటి దేశాలు భారీగా బంగారం నిల్వలను సమకూర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. మన దేశంలోని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) కూడా ఇదే ఉద్దేశంతో ముందుకు సాగుతోంది. వీలైనంత ఎక్కువ బంగారం కొనుగోలు చేసేందుకు పావులు కదుపుతోంది. ఈ నేపథ్యంలో మన దేశంలో అసలు బంగారం నిల్వలు ఎన్ని ఉన్నాయి? ఇంకా ఎంత బంగారాన్ని కొనుగోలు చేయాలనుకుంటోంది? అందుకు గల ప్రధాన కారణాలు ఏమిటి? తెలుసుకుందాం.. ప్రపంచ దేశాలన్నీ వీలైనంత ఎక్కువ బంగారం నిల్వలు ఉండేలా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. ప్రస్తుతం మన దేశంలో 879 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి. ఈ జాబితాలో అమెరికా నంబర్ వన్ స్థానంలో ఉంది. దాని వద్ద 8,133.46 టన్నులు ఉంది. ఆ తర్వాత స్థానంలో జర్మనీ 3,351.53 టన్నులు, ఇటలీ వద్ద 2,452.84 టన్నులు, ఫ్రాన్స్ 2,436.94 టన్నులు, చైనా 2,264.32 టన్నులు, స్విట్జర్లాండ్ 1,039.94 టన్నులు ఉన్నాయి. ఈ జాబితాలో భారత్ స్థానం ఏడు కాగా.. ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన జపాన్ 845.97 టన్నులతో ఎనిమిదో స్థానంలో ఉంది. మన ఆర్బీఐ వద్ద ఉన్న బంగారం కిలోలలో చూస్తే 8,79,000గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్ ధరల ప్రకారం దీని విలువ వేల కోట్ల డాలర్లు ఉంటుంది. మన కరెన్సీలో చూస్తే గ్రాముకు రూ.10వేల చొప్పున లెక్కిస్తే సుమారు రూ. 8.79 లక్షల కోట్లు అవుతుంది. మన దేశ విదేశీ మారక నిల్వల్లో బంగారం వాటా 11.7శాతంగా ఉంది. ప్రపంచ మార్కెట్‌పై ద్రవ్యోల్బణ భయాలు, వాణిజ్య యుద్ధాల ఆందోళనలు, ఆర్థిక మాంద్యం ముప్పు వంటి ప్రభావం అధికంగా కనిపిస్తోంది. అంతేకాక అత్యంత విశ్వసనీయ రిజర్వ్ కరెన్సీగా ఉన్న అమెరికన్ డాలర్ తన ప్రాధాన్యతను కోల్పోతోంది. ఈ క్రమంలో బంగారం అనేది ఒక సురక్షితమైన పెట్టబడి సాధనంగా పరిగణిస్తున్నారు. ఆర్థిక సంక్షోభం సమయంలో ఇది విలువను కాపాడుతుంది. అందుకే అన్ని దేశాల కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లపై దృష్టి పెట్టాయి. ఆర్బీఐ కూడా ఈ విషయంలో చురుకుగానే వ్యవహరిస్తోంది. 2024లో 72.6 టన్నులు, 2025 జనవరి, ఫిబ్రవరి నెలల్లో మరో 2.8 టన్నుల బంగారాన్ని కొనుగోలు



# ఆటో విడిభాగాలకు టారిఫ్‌ల సెగ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:** టారిఫ్‌ల వల్ల ఎగుమతులు మందగించే అవకాశం ఉన్ననేపథ్యంలో ఈ ఆర్థిక సంవత్సరం ఆటోవిడిభాగాల తయారీ సంస్థల ఆదాయాలు సుమారు రూ.4,500 కోట్ల మేర క్షీణించవచ్చని ఇక్రా వెల్లడించింది. 2024 ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.3 లక్షల కోట్లుగా పరిశ్రమ ఆదాయం నమోదైందని, ఒకవేళ టారిఫ్‌ల వివాదం వల్ల అమెరికాకు ఎగుమతులు మధ్యస్త-గరిష్ఠ సింగిల్ డిజిట్



స్థాయిలో క్షీణించిన పక్షంలో 2025-25లో ఆదాయ వృద్ధి 6-8శాతానికి పరిమితం కావచ్చని పేర్కొంది. గతంలో ఇది 8-10 శాతంగా ఉండొచ్చని ఇక్రా అంచనా వేసింది. భారీ టారిఫ్‌ల వల్ల సరఫరా వ్యవస్థపై అదనంగా రూ.9వేల కోట్ల భారం పడుతుందని, దీన్ని అమెరికా వినియోగదారులు, అక్కడి దిగుమతి దారులు, భారతీయ ఎగుమతిదారులు భరించాల్సి వస్తుందని వివరించింది. సరఫరాదారు ప్రాధాన్యత, పోటీ, సాంకేతిక ప్రాధాన్యత అంశాలను బట్టి వారు ఎంత మేర భారాన్ని బదలాయించగలరనేది ఆధారపడి ఉంటుందని ఇక్రా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ షంషేర్ దివాన్ తెలిపారు. ఒకవేళ అదనపు టారిఫ్ వ్యయాల్లో 30-50 శాతానికి భారతీయ ఆటో విడిభాగాల ఎగుమతిదారులు భరించే పక్షంలో సుమారు రూ.2,700 -4,500 కోట్ల భారం మోయాల్సి వస్తుందని వివరించారు. ఇది పరిశ్రమ నిర్వహణ లాభాల్లో 3-5శాతమని, ఆటో విడిభాగాల ఎగుమతిదార్ల నిర్వహణ లాభాల్లో 10-15 శాతం అని పేర్కొన్నారు. 2024 ఆర్థిక సంవత్సరంలో పరిశ్రమ మొత్తం ఆదాయాల్లో అమెరికా వాటా సుమారు 8శాతంగా నమోదైంది. 2020-24 మధ్య ఆలంలో అమెరికాకు ఆటో విడిభాగాల ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 15శాతం స్థాయిలో పెరిగాయి. ఇంజిన్లు, ఎలక్ట్రికల్ కాంపొనెంట్లు లాంటి కీలకమైన ఆటోమొబైల్ విడిభాగాలపై మే 3 నుంచి అమ ల్లోకి వచ్చేలా అమెరికా 25శాతం టారిఫ్‌లు ప్రకటించిన విషయం విదితమే. భారత్ ఎగుమతి చేసే విడిభాగాల్లో దాదాపు 65శాతం కాంపొనెంట్లు 25శాతం టారిఫ్‌ల కేటగిరీలోకి వస్తాయి.


# స్వల్ప లాభాలకే సూచీలు పరిమితం

**ముంబై, ఏప్రిల్ 29:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. రోజంతా స్వల్ప శ్రేణిలోనే కదలాడాయి. ఎంపిక చేసిన షేర్లలో మినహా పెద్దగా మార్కెట్‌లో కొనుగోళ్ల కళ కనిపించలేదు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, సన్‌ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంకు షేర్లలో అమ్మకాలు నమోదు కాగా.. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఆసియా మార్కెట్లూ మిశ్రమంగానే కదలాడాయి. సెన్సెక్స్ ఉదయం 80,396.92 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,218.37) ఓ మోస్తరు లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,122.02 80,661.31 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 70.01 పాయింట్ల లాభంతో 80,288.38 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 7.45 పాయింట్లు లాభపడి 24,335.95 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.25గా ఉంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ (2.20) షేరు వరుసగా రెండో రోజూ లాభాల్లో ముగిసింది. దీంతో పాటు టెక్ మహీంద్రా, ఎటర్నల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్టీపీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64 డాలర్ల స్థాయి వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు ధర 3,322 డాలర్ల వద్ద ట్రేడయింది.



# ఇన్ఫోసిస్‌లో ట్రైనీల తొలగింపు!

**ముంబై, ఏప్రిల్ 29:** ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్‌లో ట్రైనీలతొలగింపుల పర్వం కొనసాగుతోంది. తుది ఇంటర్నల్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్‌లో విఫలమైన కారణంగా మరో 195 మందిని ఆ సంస్థ పక్కన పెట్టింది. ఈ ఏడాది ట్రైనీలను తొలగింపు చేపట్టడం వరుసగా ఇది నాలుగోసారి. పరీక్షలో ఫెయిల్ అయిన ట్రైనీలకు ఇమెయిల్ ద్వారా ఇన్ఫోసిస్ సమాచారం ఇచ్చినట్లు కథనాలు పేర్కొంటున్నాయి. తొలగించిన ట్రైనీలకు ఇన్ఫోసిస్ ఉచితంగా శిక్షణఅందిస్తోంది. ఎన్ఐఐటీ, అప్‌గ్రాడ్ ద్వారా వివిధ కోర్సుల్లో శిక్షణ ఇప్పిస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు 800 మందిని ట్రైనీలను ఇన్ఫోసిస్ తొలగిం చింది. అందులో 250 మంది ఈ సదుపా యాన్ని వినియోగించుకున్నట్లు తెలుస్తోంది. మరో 150 మంది ఇన్ఫోసిస్ అందిస్తున్న ఔట్ ప్లేస్‌మెంట్ సేవల కోసం రిజిస్టర్ చేసుకున్నట్లు తెలిసింది.



ఇన్ఫోసిస్ తొలుత ఫిబ్రవరి నెలలో 300 మంది ట్రైనీలను తొలగించింది. మార్చిలో 30 35 మందిని, ఏప్రిల్‌లో 240 మందిని తొలగించింది. తాజాగా ఇది నాలుగోసారి. తొలగించిన ట్రైనీలకు ఒక నెల ఎక్స్‌గ్రేషియాతో పాటు రిలీవింగ్ లెటర్‌ను కూడా ఇస్తోంది. ప్రస్తుతం తొలగించిన ట్రైనీలు 2022లో ఇన్ఫోసిస్ నియమించుకుంది. వీరిని 2024 అక్టోబర్‌లో ఆన్‌బోర్డ్ చేసుకున్నట్లు పేర్కొంది.

# వాణిజ్యం

# రికార్డు స్థాయిలో పెరిగిన జాబ్ అప్లికేషన్లు

**ముంబై, ఏప్రిల్ 29:** ఈ యేడాది తొలి త్రైమాసి కంలో రికార్డు స్థాయిలో జాబ్ అప్లికేషన్లు వచ్చాయని ప్రముఖ ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫామ్ తన నివేదికలో తెలిపింది. వాటిలో అత్యధికం మహిళల నుంచి రావడం విశేషం. అంతేకాకుండా అనువైన పని, అవకాశాల ఆధారంగా టైర్2, టైర్3 నగరాల నుంచి ఎక్కువ దరఖాస్తులు వచ్చినట్లు ఇండియా ఎట్‌వర్క్-క్యూ1 2025 పేరుతో విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. దీని ప్రకారం ఈ యేడాది జనవరి-మార్చి రికార్డు స్థాయిలో 1.81 కోట్ల జాబ్ అప్లికేషన్లు వచ్చాయి. ఇది గతేడాది కంటే 30శాతం అధికం. దేశంలో పెరుగుతున్న ఆర్థిక వృద్ధి, వివిధ రంగాల్లో డిజిటల్ హైరింగ్ బూమ్‌ను ఈ గణాంకాలు ప్రతిబింబిస్తున్నాయి. మొత్తం దరఖాస్తుల్లో అత్యధికంగా 62 లక్షలు మహిళలమే. గతేడాది కంటే 23 శాతం ఎక్కువ మంది మహిళలు ఉద్యోగాల కోసం దరఖాసునత చేసుకున్నారు. జమ్షెడ్‌పూర్, ఇండోర్ లాంటి టైర్2, టైర్3 పట్టణాల నుంచి ఎక్కువ అప్లికేషన్లు వచ్చాయి. బిపిఒ, ఫైనాన్స్, హెచ్‌ఆర్ వంటి రంగాల్లో ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కనిపిస్తున్నాయి. మహిళల తర్వాత అత్యధికంగా 66 లక్షల అప్లికేషన్లు ఫ్రెషర్ల నుంచి వచ్చాయని, గతేడాది కంటే 46శాతం పెరిగాయని నివేదిక వివరించింది. ఎల్ఐసి, పేటిఎం, ఢిలివరి, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రధాన కంపెనీలు లక్షకుపైగా ఓపెనింగ్స్ ప్రకటించడం, మెట్రోలను దాటి చిన్న పట్టణాల్లోనూ రిక్రూట్‌మెంట్‌లు నిర్వహించడం వంటి అంశాలు నియామకాలు పెరిగేందుకు దోహదపడ్డాయని కూడా తెలిపింది.




# బజాజ్ చేతక్ నుంచి మరో ఎలక్ట్రిక్ స్కూటర్

**ముంబై, ఏప్రిల్ 29:** ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ బజాజ్ ఆటో తన చేతక్ ఎలక్ట్రిక్ స్కూటర్ల శ్రేణిని మరింత విస్తరించింది. 35 సిరీస్‌లో 3503 పేరిట కొత్త చేతక్‌ను తాజాగా లాంచ్ చేసింది. దీని ధరను రూ.1.10 లక్షలు (ఎక్స్ షోరూమ్)గా నిర్ణయించింది. చేతక్ 35 సిరీస్‌లో అందుబాటు ధరలో తీసుకొచ్చిన మోడల్ ఇదే కావడం గమనార్హం.బజాజ్ సంస్థ చేతక్ 35 సిరీస్‌లో కొన్ని నెలల క్రితం 3501 (టాప్ మోడల్) ధరను రూ.1.30 లక్షలుగా నిర్ణయించింది. చేతక్ 3502 మోడల్ ధరను రూ.1.22 లక్షలుగా పేర్కొంది. అప్పట్లో 3501ను కూడా తీసుకొస్తామని ప్రకటించింది. తాజాగా అందుబాటు ధరలో దీన్ని తీసుకొచ్చింది. ఇది టీవీఎస్ ఐక్యూబ్ 3.4, ఓలా ఎస్1ఎక్స్, ఏథర్ రిజ్టా ఎస్ వంటి మోడళ్లకు పోటీగా నిలనుంది. ఫోన్2 ప్రో వచ్చేసింది.. ఈసారి బాక్స్‌లో ఏదీ మిస్ చేయలేదు! 35 సిరీస్‌లో ఉన్న ఇతర మోడళ్లలానే చేతక్ 3503లోనూ అదే డిజైన్‌ను కొనసాగించారు. ఇందులో 3.5కెడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఉంది. సింగిల్ ఛార్జ్‌తో 151 కిలో మీటర్లు ప్రయాణించొచ్చు. 35 లీటర్ సీట్ స్టోరేజీ కెపాసిటీఇచ్చారు. దీని టాప్‌స్పీడ్ గంటకు 63 కిలోమీటర్లు. హిల్‌హోల్డ్ అసిస్ట్, కలర్ ఎల్‌సీడీ క్లస్టర్, బ్లూటూత్ కనెక్టివిటీ, మ్యూజిక్ కంట్రోల్, కాల్ మేనేజ్‌మెంట్, రైడ్ మోడ్స్ (ఎకో, స్పోర్ట్స్), ఎల్ఈడీ హెడ్‌లైట్స్ వంటివి ఉన్నాయి. మెటల్ బాడీతో వస్తోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.